సూర్య 18వ వసంతంలోకి...

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 11 అక్టోబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 349
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వయుజ మాసం బహుళ పక్షం పంచమి రా.10.04 వరకు, రోహిణి రా.9.16 వరకు, వర్జ్యం మ.1.49 నుంచి 3.18 వరకు రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.55 నుంచి 7.28 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

- 329 పాయింట్ల లాభంతో 82,501 వద్ద ముగిసిన సెన్సెక్స్
- 104 పాయింట్లు పెరిగి 25,285 వద్ద స్థిరపడ్డ నిఫ్టీ
- మెరిసిన బ్యాంకింగ్, ఫార్మా, ఆటో రంగాల షేర్లు
- క్యూ2 ఫలితాల తర్వాత టీసీఎస్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి

## నవంబర్ 25 నాటికి అయోధ్య రామ మందిరం


6 లో

### జెండాను ఎగురవేయనున్న ప్రధాని నరేంద్ర మోడీ

అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం నవంబర్ 25తో ముగియనుంది. ఈ సందర్భంగా అయోధ్య ప్రధాన ఆలయంపై జెండాను ఎగురవేయడానికి శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాని నరేంద్రమోడీని అధికారికంగా ఆహ్వానించింది. ఈ వేడుకలు రామాలయం నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు చెబుతాయి.

## దీపావళికి బాణసంచా
# నిషేధం

- వాయు కాలుష్యం ఏటా తీవ్రంగా ఉంటోందన్న సుప్రీం
- పర్యావరణహితమైన బాణసంచాతో జరుపుకునేందుకు అనుమతివ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వాలు




6 లో

శీతాకాలం ప్రారంభంలో ఢిల్లీ-ఎన్ ఇఆర్ పరిధిలో వాయు కాలుష్యం ఏటా తీవ్రంగా ఉంటోంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు బాణసంచా విక్రయాలను నిషేధిస్తూ తీర్పు వెలువరించింది. దీంతో పలు రాష్ట్రాలు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. దీపావళి పండుగ ను పర్యావరణహితమైన బాణసంచాతో జరుపుకునేందుకు పర్మిషన్ ఇవ్వాలని కోరాయి. దీపావళి నాడు రాత్రి 8 నుంచి 10 గంటల వరకు తమకు అనుమతి ఇవ్వాలని ఎన్ సిఆర్ రాష్ట్రాల తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్ అభివృద్ధికి
# కట్టుబడి ఉన్నాం

- రియల్ ఎస్టేట్ వేగంగా దూసుకెళ్తుంది
- ఎకరం 177 కోట్లు పలికింది
- బిల్డర్లు మధ్య తరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకోవాలి
- భవిష్యత్తులో హైదరాబాదులో అన్ని ఎలక్ట్రికల్ బస్సులే
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- నారెడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన భట్టి, జూపల్లి



2 లో

హైదరాబాద్ మహానగరం సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం హైటెక్స్లో జరిగిన నారెడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్) 15వ సమావేశం హైదరాబాద్ మాదాపూర్‌లోని హెచ్ఐసీసీ లో జరిగింది. డిప్యూటీ సీఎం ముఖ్యఅతిథిగాను, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విశిష్ట అతిథిగాను హాజరైనారు.


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## బీసీ రిజర్వేషన్లపై నేడు
# అఖిలపక్ష సమావేశం


7 లో

- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ 13న జాతీయ రహదారుల దిగ్బంధం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

## మరియా కొరీనాకు నోబెల్
# శాంతి బహుమతి

### ట్రంప్ ప్రయత్నాలకు గండి


6 లో

ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి మరియా కొరీనా మచాడోను వరించింది. ఈ విషయాన్ని నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. వెనెజువెలాకు చెందిన మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకు గానూ ఈ పురస్కారం లభించింది. అయితే, ఈ అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా.. అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మచాడోకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది.

## జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై
# సుప్రీం విచారణ



7 లో

- రాష్ట్ర హోదా పునరుద్ధరించాలంటూ దాఖలైన పిటిషన్లు
- నాలుగు వారాల్లోగా స్పందన తెలపాలని కేంద్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశం

జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలంటూ దాఖలైన పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందన తెలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

## అంతా ఇంతే!




ఇలా కోపం ఉంటే శాంతి బహుమతి ఎలా ఇస్తారు సార్ !

## బిహార్ రాజకీయాల్లో 'లాలూ'
# చెరగని ముద్ర


6 లో

- కుమారుడు తేజస్వీని సీఎం చేసేందుకు వ్యూహాలు
- 3 దశాబ్దాల పాటు బిహార్ రాజకీయాలను శాసించిన ఆర్జేడీ అధినేత

'బిహార్ అంటే లాలూ, లాలూ అంటే బిహార్' అనే విధంగా మూడు దశాబ్దాలు అక్కడి రాజకీయాలను శాసించారు ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్. ముస్లిం-యాదవ్ ఓటు బ్యాంకుతో బిహార్ రాజకీయాలను ఒంటిచేతితో నడిపారు. అందుకు మందిర్, మండల్ అంశాలు ఆయనకు ఎంతోగానో ఉపయోగపడ్డాయి.

# 14న రాష్ట్ర బంద్

- తెగించి పోరాటం చేయాలి
- గుజ్జర్లు, ఝాట్లు, మరాటాల స్ఫూర్తితో మరింత ముందుకు బీసీ, కుల సంఘాలు ఏకం కావాలి
- ప్రభుత్వం సుప్రీంకు పోతుందో.. రాజ్యాంగాన్ని సవరింపజేస్తారో వేచి చూస్తాం
- పోరాటాలతోనే రాజ్యాంగాన్ని మార్చిన చరిత్ర మనది
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ స్పీకర్ మధుసూధనాచారి

తెలంగాణలో బీసీల ఉద్యమం ప్రజా ఉద్యమంగా మారిందని, గుజ్జర్లు, ఝాట్లు, మరాటాల స్ఫూర్తితో తెగించి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు.



3 లో

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్
# గెలుపు ఖాయం



2 లో

- ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారు
- అంజన్ కుమార్ సారథ్యంలో ముందుకు పోతున్నాం
- హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



"వందల సంవత్సరాల నక్క కంటే సింహం యొక్క ఒక రోజు జీవితం మంచిది."
- టిప్పు సుల్తాన్



"ఒక రాజు గొప్పతనాన్ని అతని ప్రజల సంక్షేమం ద్వారా కొలుస్తారు."
- హర్షవర్ధనుడు



"లక్ష్యాన్ని సాధించేందుకు పట్టుదల ఉంటే దిగుబడి మరీ పోకపోతుంది."
-శివాజీ మహారాజ్

# హైదరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

● రియల్ ఎస్టేట్ వేగంగా దూసుకెళ్తుంది.. ● ఎకరం 177 కోట్లు పలికింది ● బిల్డర్లు మధ్య తరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకోవాలి ● భవిష్యత్తులో హైదరాబాదులో అన్ని ఎలక్ట్రికల్ బస్సులే : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
● రాష్ట్ర అభివృద్ధిలో రియలేస్టేట్‌ది ప్రధాన పాత్ర : పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
● నారెడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన భట్టి, జూపల్లి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ మహానగరం సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం హైటెక్స్‌లో జరిగిన నారెడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్) 15వ సమావేశం హైదరాబాద్ మాదాపూర్‌లోని హెచ్ఐసీసీ లో జరిగింది. డిప్యూటీ సీఎం ముఖ్యఅతిథిగాను, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విశిష్ట అతిథిగాను హాజరైనారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఆతిథ్యానికి ఇచ్చినంత ప్రాధాన్యత దేశంలోని ఏ రాష్ట్రంలో కనబడదు, స్నేహితులు, బంధువులు ఇంటికి వస్తే ఆ రోజు పండుగ జరుపుకునే మనస్తత్వం తెలంగాణ ప్రజలది అన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధిలో బిల్డర్లు, రియల్టర్లు భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. దట్టమైన అడవులు, వాటి లోపల ఉన్న జలపాతాలు, టైగర్ ఫారెస్ట్ లు ఉన్నాయన్నారు. హైదరాబాదులో అంతర్జాతీయ విమానాశ్రయం, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి రియల్టర్లు వివిధ వర్గాలను ఆ ప్రాంతాలకు విరివిగా తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రతి సంవత్సరం పట్టణ అభివృద్ధికి ప్రణాళిక వ్యయం లో భాగంగా బడ్జెట్లో పదివేల కోట్లు కేటాయిస్తున్నాం అన్నారు. రెండు సంవత్సరాల్లో 20 వేల కోట్లు కేటాయించి చేపట్టిన పనుల ఫలితాలు ఇప్పుడు ఇప్పుడే కనిపిస్తున్నాయి, ఈ పనులు హైదరాబాద్ రూపురేఖలను మారుస్తాయి అన్నారు. ఇటీవల 39 %రజూ% ట్రీట్మెంట్ ప్లాంట్స్ పనులకు ఆమోదం తెలిపారు. సీనరేజి ప్లాంట్లు, తాగునీటి అవసరాల కోసం సుమారు 11,927 కోట్లు ఖర్చు చేస్తున్నాం అన్నారు. 13,704 కోట్ల వ్యయంతో మరికొన్ని తాగునీటి, సీవరేజీ ప్లాంట్ పనులు ప్రతిపాదనలో ఉన్నాయని వివరించారు. మొత్తంగా సీవరేజీ, తాగునీటి సరఫరా కోసం 25,631 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ వేలంలో ఎకరం 177 కోట్లు పలికిందంటేనే హైదరాబాదులో రియల్ ఎస్టేట్ ఎంత వేగంగా దూసుకు వెళ్తుందో అర్థమవుతుంది అన్నారు. ఈ వేలము లో పాల్గొన్న 25 మంది బిల్డర్లు ఎకరాకు 150 కోట్ల వరకు ధరను కోట్ చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి నేషనల్ హైవేను కలుపుతూ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు 1,487 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఢిల్లీలో మకాం వేసి కేంద్ర డిఫెన్స్ మంత్రిని ఒప్పించి రక్షణ శాఖ భూములను వినియోగించుకునేందుకు అనుమతి సాధించారని డిప్యూటీ సీఎం తెలిపారు. షామీర్పేటలో 3,619 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నామని వివరించారు. దేశంలోని ఇతర ఏ నగరాల్లో లేనివిధంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు, మంచినీటి సరఫరా హైదరాబాద్ నగరంలోనే జరుగుతుంది అన్నారు. గతంలో ఉన్న మంజీరా, గండిపేటకు తోడు గోదావరి నీళ్లు తరలిస్తున్నాము ఇవి నగర ప్రజలకు పరిశ్రమలకు పెద్ద ఆస్తి అన్నారు. హైదరాబాద్ నగరం లోని సరస్సులు, అందమైన రాతిగుట్టలు, పార్కులను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించాలి అన్నారు. ప్రజా ప్రభుత్వం బిజినెస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు. బిల్డ్ నౌ డిజిటల్ ప్లాట్ ఫామ్ ఏర్పాటుచేసి నిర్మాణ అనుమతులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేసేలా పసుపు ఏర్పాట్లు చేసింది అన్నారు. హైదరాబాదులో క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చే క్రలో డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలు తీసుకు వస్తున్న అన్నారు. భవిష్యత్తులో హైదరాబాద్ నగరంలో అన్ని ఎలక్ట్రికల్ బస్సులే ఉంటాయి అని తెలిపారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపులు ఇచ్చాం అన్నారు. విద్య, వైద్యం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలు అన్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో ఉచితంగా విద్యను అందించేందుకు ఒక్కో పాఠశాల 25 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నాం, ఇందుకుగాను 11,500 కోట్ల బడ్జెట్ కేటాయించి పాఠశాలల నిర్మాణానికి టెండర్లు పిలిచాము అన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నేరెడ్కో ప్రతినిధులు సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్యరంగంపై పెద్ద మొత్తంలో ఖర్చు చేయండి, ఖర్చు చేసిన నిధులకు సంబంధించి జిల్లా కలెక్టర్ల ద్వారా సర్టిఫికెట్లు పొందండి అని సూచించారు. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కావొద్దు మధ్యతరగతి దిగువ మధ్యతరగతి వర్గాల ను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయండి అన్నారు. రియల్టర్లు, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టికర్తలుగా గౌరవిస్తుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాదులో జరుగుతున్న అభివృద్ధిని ప్రాపర్టీ షో ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తూ అభివృద్ధికి దోహదపడుతున్న నేరెడ్కో బృందానికి ముఖ్యమంత్రి లేబర్ రెడ్డి యావత్ క్యాబినెట్ పక్షాన అభినందనలు అని డిప్యూటీ సీఎం తెలిపారు.

**రియల్ ఎస్టేట్ రంగం లో తెలంగాణ కీలక భూమిక :** రియల్ ఎస్టేట్ రంగం తెలంగాణ ఆర్థికాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైటెక్స్ నిర్వంహించిన నరెడ్కో తెలంగాణ 15వ ప్రాపర్టీ షోను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. దేశంలోనే అత్యధిక వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ అని, హైదరాబాద్ అభివృద్ధిలో రియలేస్టేట్ రంగం కీలక భూమిక పోషిస్తుందని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తీసుకొస్తున్న పురోగమక విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు హైదరాబాద్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాయని తెలిపారు. ఐటీ, ఫార్మా, ఏరోస్పేస్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల విస్తరణకు రియల్ ఎస్టేట్ కీలక మౌలిక సదుపాయాలను అందిస్తోందని వివరించారు. రియలేస్టేట్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని, ఇటీవల ఎకరం స్థలం రూ.177 కోట్లకు అమ్ముడు పోవడమే అందుకు నిదర్శనమని చెప్పారు.

పర్యాటక రంగంలో రూ. 15 వేల కోట్ల పెట్టుబడులు లభించడం పెట్టుబడిదారులు, రియల్టర్ల విశ్వాసాన్ని మరింత పెంచిందని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్, పర్యాటక రంగాలు పరస్పరం మద్దతుగా ఉండి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్, నారెడ్కో ప్రెసిడెంట్ విజయ్ సాయి మేక, జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, కిరణ్, నారెడ్కో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పీఎస్ రెడ్డి, ఎం. వెంకయ్య చౌదరి, పి.రవిరెడ్డి, స్వామినాథన్, కాళీప్రసాద్, వెంకటేష్, హరిబాబు, దశరథ్ రెడ్డి, కిరణ్ ఇతర బిల్డర్లు, ప్రమోటర్లు తదితరులు పాల్గొన్నారు.

**నరెడ్కో ప్రాపర్టీ షోలో తేకట్టుకున్న పర్యాటక శాఖ స్టాల్ :** హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన 15వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షోలో తెలంగాణ టూరిజం శాఖ ఏర్పాటు చేసిన టూరిజం స్టాల్ సందర్శకులను కట్టిపడేసింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సంయుక్తంగా ఈ స్టాల్‌ను ఆవిష్కరించారు. యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప ఆలయం, పులుల అభయారణ్యాలు, సోమశిల, లక్నవరం, నాగర్జున సాగర్ బుద్ధవనం, భువనగిరి కోట, పాండవుల గుట్ట వంటి ప్రఖ్యాత పర్యాటక ప్రదేశాల ఛాయాచిత్రాల ప్రదర్శనను నరెడ్కో ప్రాపర్టీ షో వేదికగా ప్రదర్శించారు. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక సంపద, సహజ సౌందర్యాన్ని సమన్వయంగా ప్రదర్శించిన ఈ స్టాల్ ప్రాపర్టీ షోలో ఆకర్షణీయ కేంద్రబిందుగా నిలిచింది. భట్టి విక్రమార్క, కృష్ణారావు స్టాల్‌లోని ఛాయచిత్రాలను తిలకించారు. పర్యాటకాన్ని ఆర్థిక వృద్ధి యొక్క కీలక శక్తిగా మార్చాలనే ప్రభుత్వ దృష్టిని ప్రతిబింబించింది.. ఈ స్టాల్ సందర్శకుల దృష్టిని ఆకర్షించి, తెలంగాణ టూరిజం ఔన్నత్యాన్ని చాటిచెప్పింది.

## రాహుల్‌గాంధీ ప్రధాని కావడమే నాకు ముఖ్యం



హైదరాబాద్: జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో అలకబూనిన మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్‌ను ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ బుజ్జగించారు. అంజన్‌కుమార్ ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. ఏ పరిస్థితుల్లో టికెట్‌ను వేరే వాళ్లకు కేటాయించాల్సి వచ్చిందనే విషయాన్ని ఆయనకు వివరించారు. అనంతరం అంజన్‌తో పాటు పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ చర్యలతో మనస్తాపానికి గురైనట్లు అంజన్‌కుమార్ యాదవ్ తెలిపారు. కష్టకాలంలో పార్టీ వెంట ఉన్న తనను ఇప్పుడు పక్కనపెడతారా? అని ఆవేదన వ్యక్తం చేశారు. "పార్టీలో నేను చాలా సీనియర్. నేనెప్పుడూ ఓడిపోలేదు.. అందరూ కలిసి ఓడగొట్టారు. నాకు టికెట్ ఇస్తే గెలిచేవాడిని. కరోనాతో వెంటిలేటర్‌పై వైద్యం చేయించుకున్నా. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేశాను. కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టాను. రెండు సార్లు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశాను. రాహుల్‌గాంధీ ప్రధాని కావడమే నా ముఖ్య ఉద్దేశం" అని అంజన్‌కుమార్ అన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అందరూ జూబ్లీహిల్స్‌లో అంజన్‌కుమార్ యాదవ్ పోటీచేయాలని భావించారని.. అధిష్ఠానం వేరేవాళ్లకు టికెట్ కేటాయించిందన్నారు. కరోనా సమయంలో అంజన్‌కుమార్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని.. ఆయన కూడా కరోనా బారిన పడ్డారని చెప్పారు. నగరంలో కాంగ్రెస్‌కు పెద్దదిక్కుగా ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుస్తుందని, అంజన్ సారథ్యంలోనే ఎన్నికల్లో పార్టీ ముందుకు వెళ్తుందని తెలిపారు. ఉప ఎన్నికలో అందరం కలిసి పనిచేస్తామని పొన్నం పేర్కొన్నారు.

## వేములవాడ ఘటనపై మంత్రి కొండా ఆరా

సమగ్ర విషయాలు అందచేయాలని ఆదేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వేములవాడ లడ్డూ ఘటనపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆరా తీశారు. ఘటనకు సంబంధించిన సమగ్ర విషయాలు అందజేయాలని టెంపుల్ అధికారులకు అదేచించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలిపిన టెంపుల్ ఈఓ రమాదేవి... లడ్డూపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులకు లేఖ రాసినట్టు స్పష్టీకరణ ఎక్కడా ఎటువంటి లోపం జరగలేదని వెల్లడి... అయినా, భక్తుల మనోభావాలను గౌరవించే ప్రక్రియలో భాగంగా కీలక చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడి ఎటువంటి తప్పిదాలు జరగొద్దని... జాగ్రత్తగా ఉండాలని మంత్రి కొండా సురేఖ కీలక సూచనలు. ఆలయ ప్రతిష్టకు సంబంధించిన వ్యవహారాల్లో తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోవాలని ఆదేచించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

● ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారు
● అంజన్ కుమార్ సారథ్యంలో ముందుకు పోతున్నాం ● హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారని ఆశాభావం వక్యం చేశారు. శుక్రవారం మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తో సమావేశం అనంతరం మీడియా తో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కి సంబంధించి ఎన్నికల్లో అందరినీ సంప్రదించిన తర్వాతనే అభ్యర్థి ఎంపిక ఉంటుంది. జూబ్లీహిల్స్ లో అంజన్ కుమార్ యాదవ్ పోటీ చేయాలని భావించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ అధిష్టానం టికెట్ వేరే వాళ్ళకి కేటాయించింది. ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, వివేక్,నేను వారి ఇంటికి వచ్చాం..వారి భవిష్యత్ పై మాట్లాడటం జరిగింది.

అంజన్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. రెండు సార్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ,రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడుగా పని చేశారు. కరోనా సమయంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేసి ఆయన కూడా కరోనా బారిన పడ్డారు.. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి అంజన్ కుమార్ యాదవ్ పెద్ద దిక్కుగా ఉంటూ వస్తున్నారు.. వారి హయాంలో నగరంలో పార్టీ మరింత అభివృద్ధి చెందేలా ముందుకు పోతున్నాం. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పార్టీ నిర్ణయం తీసుకుంది. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది.. జూబ్లీహిల్స్ ఎన్నిక అంజన్ కుమార్ సారథ్యంలో జరుగుతుంది.. ఆయన నేతృత్వంలో ముందుకు పోతున్నాం. ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ అంజన్ కుమార్ యాదవ్ తో మాట్లాడారు కంటోన్మెంట్ ఎన్నికల్లో అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టి కాంగ్రెస్ ను గెలిపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా అధికార కాంగ్రెస్ పార్టీ నీ గెలిపిస్తారు. అంజన్ కుమార్ యాదవ్ ముందుండి ఎన్నికల్లో ఈ కార్యక్రమాలు తీసుకుంటారు. మా పార్టీ నియంతృత్వం కాదు.. బయటికి స్వేచ్ఛగా చెప్పుకునే పరిస్థితి ఉంటుంది..అంజన్ కుమార్ యాదవ్ ముషీరాబాద్ లో గెలిచి ఉంటే మంత్రి అయ్యేవారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే మా నాడు లక్ష్యం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అందరం కలిసి పని చేస్తాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## డ్రగ్స్ కొన్నా, అమ్మినా ఇక అంతే.. రాచకొండ సీపీ హెచ్చరిక



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఉదయ్‌పూర్‌లోని గోల్డెన్ పామ్ హెూటల్‌లో మేనేజర్‌గా పనిచేశాడని.. మేనేజ్‌మెంట్ మార్పుల కారణంగా లోకేష్ బరేత్ ఉద్యోగం కోల్పోయినట్లు రాచకొండ సీపీ వెల్లడించారు. ఉద్యోగం లేకపోవడంతో జగదీష్ గుజ్జర్‌ను కలిశాడని.. అప్పటికే జగదీష్ గుజ్జర్ డ్రగ్స్ సరఫరా చేసేవాడన్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 10: రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. కోటి రూపాయల విలువ చేసే డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ గుట్టు రట్టుపై రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. డ్రగ్స్ అమ్ముతున్న లోకేష్ బరేత్‌ను (26) అరెస్ట్ చేశామని.. అతడు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వాడని తెలిపారు. ఈ కేసులో రెండో నిందితుడు జగదీష్ గుజ్జర్ అని.. అతడు కూడా రాజస్థానికి చెందిన వాడని.. ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. లోకేష్ బరేత్ 10వ తరగతి వరకు చదివి, టెక్స్టైల్ షాప్‌లో సేల్స్ బాయ్‌గా తరువాత డొమినోస్ పిజ్జాలో డెలివరీ బాయ్‌గా పనిచేశాడని తెలిపారు.

తరువాత హౌస్ కీపింగ్‌లో హెూటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేశాడన్నారు. ఉదయ్‌పూర్‌లోని గోల్డెన్ పామ్ హెూటల్‌లో మేనేజర్‌గా పనిచేశాడని.. మేనేజ్‌మెంట్ మార్పుల కారణంగా లోకేష్ బరేత్ ఉద్యోగం కోల్పోయినట్లు వెల్లడించారు. ఉద్యోగం లేకపోవడంతో జగదీష్ గుజ్జర్‌ను కలిశాడని.. అప్పటికే జగదీష్ గుజ్జర్ డ్రగ్స్ సరఫరా చేసేవాడన్నారు. జగదీష్ గుజ్జర్‌తో కలిసి అక్రమంగా ఓపియం రవాణా, విక్రయ వ్యాపారం ప్రారంభించాడన్నారు.

ఎవరికి ఎప్పుడు ఇవ్వాలి అనే విషయం లోకేష్ బరేత్‌కు జగదీష్ గుజ్జర్ చెప్పేవాడని సీపీ తెలిపారు. నిందితులు రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు ట్రైన్‌లో 7 కిలోల ఓపియం, 2 కిలోల పాపీ స్ట్రా తెచ్చారన్నారు. అక్టోబర్ 10, 2025న కీసరా పోలీసు పరిధిలో పట్టుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ 1 కోటి ఉంటుందన్నారు. ప్రస్తుతం జగదీష్ గుజ్జర్ పరారీలో ఉన్నాడని.. త్వరలోనే పట్టుకుంటామని స్పష్టం చేశారు. 10 నెలల్లో రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ అమ్మేవాళ్లు.. కొనేవాళ్లు కలిపి 403 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. డ్రగ్స్ కొనేవాళ్లు, సరఫరా చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని రాచకొండ సీపీ సుధీర్ బాబు హెచ్చరించారు.

## విజేతగా నిలిచిన రైల్వే మహిళల కబడ్డీ జట్టు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ మధ్య రైల్వే జట్టు 25-19 తేడాతో సౌత్ ఈస్టర్న్ రైల్వేను ఓడించింది. శుక్రవారం నాడు సికింద్రాబాద్‌లోని రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో, దక్షిణ మధ్య రైల్వే మహిళల జట్టు సౌత్ ఈస్టర్న్ రైల్వే ను ఓడించి 47వ ఆల్ ఇండియా రైల్వే మహిళా కబడ్డీ టోర్నమెంట్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. ఈ పోటీలో చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ 3వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా హాజరై దక్షిణ మధ్య రైల్వే మహిళా జట్టుకు ఛాంపియన్‌షిప్ ట్రోఫీని అందజేశారు మరియు జట్లకు పతకాలు, సర్టిఫికెట్లను అందజేశారు. జనరల్ మేనేజర్ విజేతలను అభినందించారు మరియు అన్ని జట్ల క్రీడా స్ఫూర్తి మరియు నిజాయితీని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ బీ దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఫైనాన్షియల్ అడ్వైజర్ మరియు చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్/స్టోర్స్ వర్క్‌షాప్ శ్రీ పి. కోటేశ్వరరావు హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ సంతోష్ కుమార్ వర్మబీ విభాగాల ప్రధాన అధిపతులు, ఇతర సీనియర్ రైల్వే అధికారులు, క్రీడా సిబ్బంది మరియు సిబ్బంది కూడా పాల్గొన్నారు మరియు ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించారు. ఈ సంవత్సరం, మొత్తం తొమ్మిది జట్లు – సౌత్ ఈస్టర్న్ రైల్వే, ఈస్టర్న్ రైల్వే, వెస్ట్రన్ రైల్వే, సెంట్రల్ రైల్వే, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, నార్త్ ఈస్టర్న్ రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే మరి యు ఆతిథ్య దక్షిణ మధ్య రైల్వే – లీగ్-కమ్-నాకౌట్ ప్రాతిపదికన అక్టోబర్ 07 నుండి 10, 2025వరకు నిర్వహించిన ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాయి.

# నా సర్వీసులో ఎప్పుడూ చూడలేదు

న్యూఢిల్లీ : వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్సీపీ నాయకుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం విధితమే. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వం లోని ధర్మాసనం ఎదుట ఈరోజు విచారణ జరిగింది. కేవలం తన పేరుతో ఉన్న కారులో నగుదు పట్టుబడ్డాయనే కారణంతో కేసు పెట్టి అరెస్ట్ చేయాలని చూస్తు న్నారని మోహిత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టుకు చెప్పారు. ఇదే కేసులో ఆయన తండ్రి జైలులో ఉన్నారని, మోహిత్ రెడ్డిని కూడా అరెస్ట్ చేయాలని చూస్తున్నారని అన్నారు. మోహిత్ రెడ్డి న్యాయవాది వాదనలను రాష్ట్ర ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ఖండించారు. కారు పట్టుకున్నందుకు కాదని, అందులో నగదు కట్టలను అక్రమంగా తరలిస్తున్నందుకు కేసు నమోదు చేశారని అన్నారు. మద్యం విధానంలో మార్పులు చేశారు : "ఎన్నికల టైంలో మోహిత్ రెడ్డిపై ఈ కేసు పెట్టారు. ఆయన తండ్రి రాజకీయ నాయకుడు. మోహిత్ రెడ్డి కూడా ఎన్నికల్లో పోటీ చేశారు. ఇది మద్యం కుంభకోణానికి సంబంధించిన వ్యవహారం. అక్కడ కిక్ బ్యాగ్స్ రూపంలో తీసుకున్న నగదు ఎన్నికల్లో ఖర్చు చేయడానికి తరలించారు. ఇలాంటి కుంభకోణాన్ని నా సర్వీసులో ఎప్పుడూ చూడలేదు. దాదాపు రూ.3,500 కోట్ల కుంభకోణం కేసు దర్యాప్తులో అనేక విషయాలు వెలుగుచూస్తున్నాయి. మద్యం విధానంలో మార్పులు చేశారు. ప్రముఖ కంపెనీల పేరున్న బ్రాండ్స్ అన్నీ తీసేసి, ఊరూ పేరు లేని బ్రాండ్స్ తీసుకువచ్చారు. మద్యం విధానం ద్వారా సుమారు వంద రెట్లకు పైగా నిధులు సమకూర్చుకున్నారు. వాటినే ఎన్నికల్లో ఖర్చుకు తీసుకు వచ్చారు" అని ముకుల్ రోహత్గీ ఉన్నత ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం తన వాదనలు అన్నీ కౌంటర్‌లో చెప్పాలని కోర్టు ఆదేశించింది. 4 వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని అంటూ నోటీసులు జారీ చేసింది. అప్పటివరకు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఆ తర్వాత తదుపరి విచారణ చేపడతామని తెలిపింది. హైకోర్టులో బెయిల్ పిటిషన్ కొట్టివేత : అయితే మద్యం కుంభకోణం కేసులో నిందితుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి (ఏ39) హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. హైకోర్టు



న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం ఈ మేరకు తీర్పు చెప్పారు. మద్యం ముడుపుల సొమ్మును తరలించడానికి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా)కు చెందిన వాహనాన్ని ఛైర్మన్ హెూదాలో మోహిత్‌రెడ్డి వినియోగించారని సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ఇటీవల జరిగిన విచారణలో వాదనలు వినిపించిన విషయం తెలిసిందే. దీంతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న న్యాయస్థానం పై విధంగా తీర్పును వెల్లడించింది. వైఎస్సార్సీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుమారుడు మోహిత్రెడ్డికి మద్యం కుంభకోణం విషయంలో సిట్ కొద్దిరోజులు క్రితం నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. మద్యం కేసులో మోహిత్రెడ్డి పేరును సిట్ అధికారులు చేర్చారు. ఈ కేసులో ఆయన ఏ39గా ఉన్నారు. ఇదే కేసులో ఇప్పటికే చెవిరెడ్డి భాస్కరరెడ్డి అరెస్టై జైలులో ఉన్నారు.

# నవంబర్‌లో ఏపీ టెట్

అమరావతి : ఏపీ టీచర్ ఉద్యోగార్థు లకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది నవంబర్ చివరివారంలో టెట్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. అంతేకాదు 2026 జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, కళాశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిఏటా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీ చేస్తామని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ ఏడాది నవంబర్ చివరి వారంలో టెట్ నోటిఫికేషన్ ఇవ్వనున్నామన్నారు. అలాగే 2026 జనవరి లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు. మార్చిలో డీఎస్సీ నిర్వహించి, టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా నోటిఫికేషన్లు రానున్న దృష్ట్యా టెట్, డీఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కావాలని మంత్రి లోకేశ్ సూచించారు. కొత్త డిఎస్సీ నిర్వహణ తర్వాత వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరేలా ప్రణాళిక అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

2026 జనవరిలో నోటిఫికేషన్ ఇస్తామని, మార్చిలో డిఎస్సీ, స్పెషల్ డిఎస్సీ నిర్వహిస్తామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలపై లక్ష్యసాధనకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆయన సూచించారు. బేస్ లైన్ టెస్ట్ నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇటీవల డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులు అక్టోబర్ 13వ తేదీ నుంచి బడుల్లో చేరుతారని మంత్రి తెలిపారు.



"బాన్సరికంలో శాశ్వతంగా జీవించడం కన్నా ఒక క్షణమైన గౌరవంతో జీవించటం మంచిది."
-మహారాణా ప్రతాప్



"ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత, వెనక్కి తిరిగి దాన్ని మళ్ళీ ఆలోచించకూడదు. తమ నిర్ణయాలను తిరిగి చూసుకునే వారు చరిత్ర సృష్టించలేరు."
- చంద్రగుప్త మౌర్య



"ఒక పాము విషపూరితం కాకపోయినా, అది విషపూరితమైనదిగా నటించాలి."
- చాణక్య

# బీసీలకు తీవ్ర అన్యాయం

● న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తాం
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో బీసీల ఉద్యమం ప్రజా ఉద్యమంగా మారిందని, గుజ్జర్లు, ఝాట్లు, మరాటాల స్ఫూర్తితో తెగించి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. బీసీల రిజర్వేషన్ల పై హై కోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈ నెల 14న రాష్ట్ర బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్తుందో..లేక రాజ్యాంగాన్ని సవరింపజేస్తుందో.. కేంద్రం పై ఒత్తిడి పెంచి 9వ షెడ్యూల్ చేర్పిస్తుందో..కానీ బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. శుక్రవారం బీసీ భవన్‌లో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేశ్, అనంతయ్య బీసీ సంఘం కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోనే పార్లమెంటులో బీసీ బిల్లుకు మోక్షం లభిస్తుందన్నారు. చట్టసభల్లో బీసీల రిజర్వేషన్లకై ఇప్పటికే ప్రధాని మోడీని కలిసి వివరించానని, అలాగే అమిత్ షాతో మరోసారి భేటీ కానున్నట్లు తెలిపారు. చరిత్రలో ఏ ప్రధాని చేయని విధంగా జనగణనలో కులగణనకు ప్రధాని నరేంద్రమోడీ శ్రీకారం చుట్టిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీసీ వ్యతిరేకుల కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇంకెన్నేళ్లీ బానిస బతుకులు అని రాజ్యాధికారంలో వాటా కై బీసీ సంఘాలు, కుల సంఘాలు బేషజాలకు పోకుండా ఏకం కావాలని, తిరుగుబాటుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు, పోరాటాల వల్లే బీసీలకు రిజర్వేషన్లు దక్కాయన్నారు. పోరాటాల ఫలితంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలో బీసీలకు స్థానిక సంస్థల్లో 20శాతం రిజర్వేషన్లు అమలు అయ్యాయన్నారు. 34శాతం రిజర్వేషన్లకు మరో పోరాటం తప్పలేదన్నారు. గత 50 ఏళ్లుగా చేస్తున్న పోరాటాల ఫలితంగానే దేశంలో ఎక్కడా లేని విధంగా తెలుగు రాష్ట్రాల్లో 6వేల ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు ఏర్పాటు చేశారని, అలాగే ఫీజు రీయింబర్స్ మెంట్ పథకంతో పాటు స్కాలర్ షిప్స్ పెంపు పోరాటాల ఫలితమే అన్నారు. ముఖ్యంగా బీసీలు రాజకీయ రంగంలో అట్టడుగున ఉన్నట్లు తెలిపారు. బీసీలకు రాజ్యాధికారంలో వాటా కై తెగించి పోరాటం చేస్తామని కృష్ణయ్య పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లకోసం బీసీ సంఘాలు హైకోర్టులో ఇంప్లీడ్ అయినా..వారి వాదనలు వినకపోవడం బాధాకరమని తెలిపారు. బీసీలకు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కృష్ణయ్య హెచ్చరించారు.

# 14న రాష్ట్ర బంద్

● తెగించి పోరాటం చేయాలి ● గుజ్జర్లు, ఝాట్లు, మరాటాల స్ఫూర్తితో మరింత ముందుకు బీసీ, కుల సంఘాలు ఏకం కావాలి
● బేషజాలకు పోకుండా రిజర్వేషన్లు కాపాడుకోవాలి
● బీసీల ఉద్యమం ప్రజా ఉద్యమంగా మారింది
● ప్రభుత్వం సుప్రీంకు పోతుందో..రాజ్యాంగాన్ని సవరింపజేస్తారో వేచి చూస్తాం ● పోరాటాలతోనే రాజ్యాంగాన్ని మార్చిన చరిత్ర మనది ● బీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదు
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ స్పీకర్ మధుసూధనాచారి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో బీసీల ఉద్యమం ప్రజా ఉద్యమంగా మారిందని, గుజ్జర్లు, ఝాట్లు, మరాటాల స్ఫూర్తితో తెగించి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. బీసీల రిజర్వేషన్ల పై హై కోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈ నెల 14న రాష్ట్ర బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం అధినేత ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ స్పీకర్ మధుసూధనాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియను రెండు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరం. ఎందుకంటే ఎన్నికల నోటిఫి %ం%షన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉ న్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుంది. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారీ రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టులను వేదికగా చేసుకుని అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని విమర్శించారు హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ కోరాలన్నారు. నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారు. నిన్నటి నుంచి విచారణ జరిపిన కోర్టు.. మరో రెండు రోజులు సమయం తీసుకుని ఇంకా విస్తృతంగా విచారణ చేపట్టాల్సి ఉ %శీ%డే. ఎందుకు ఆదరబాదరగా స్టే విధించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం అని ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. 'మండల్ కమిషన్ ఉద్యమం తరహాలో.. ధర్నాలు, రాస్తా రోకోలు, ఆందోళనలతో తెలంగాణను స్తంభింపజేస్తాం. బీసీలకు 42% రిజర్వేషన్లపై న్యాయస్థానం స్టే ఇవ్వడం సరికాదు. నోటిఫికేషన్ ఉన్న నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేయొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా... స్టే విధించి బీసీల హక్కులకు విఘాతం కలిగించారు. అన్ని పిటిషన్లను రెండు రోజులపాటు సమగ్రంగా విచారిం చాల్సి ఉన్నప్పటికీ హడావిడిగా ఎందుకు తీర్పు ఇచ్చారు?' అని కృష్ణయ్య ప్రశ్నించారు. బీసీల్లో ఏంతో చైతన్యం వచ్చింది.. ఊరురా స్పందన తెలుపుతాం. దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుంది. ఏం తమాషాగా ఉందా.. బీసీలంటే అంత చులకనగా ఉందా.. ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు రావు.. లేక లేక సర్పంచ్ అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. స్టే విధించడం చాలా దురదృష్టకరం. రేపట్నుంచి రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, నేతలు, నీల వెంకటేశ్, అంజి, చెరుకు మణికంత, రాజునేత, పగిల సతీష్, రాందేవ్, నిఖిల్, తదితరులు ఉన్నారు.

ప్రచారం కోసం
# నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవద్దు

కవిత వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ బల్మూర్ కౌంటర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కౌంటర్ ఇచ్చారు. కవిత తన రాజకీయ జీవితం కోసం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటోంది. వంటా వార్పు క్రాస్ రోడ్డులో కాదు, మీ బాపు ఉన్న ఫామ్ హౌజ్ ముందు చేయి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పేపర్లు అమ్ముకుని నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న వాళ్ల ఇంటి ముందు చేయి. ఆనాడు నిరుద్యోగులకు అన్యాయం జరిగినప్పుడు కవిత ఏం చేసింది. ఎక్కడుంది. కనీసం నిరుద్యోగుల కోసం ఒక్క మాట మాట్లాడని కవిత. ఇప్పుడు వారికోసం దీక్షలు చేస్తాననడం విడ్డూరంగా ఉంది. నిరుద్యోగుల కోసం ఆనాడు పోరాడింది మేమే..ఈనాడు వారికి న్యాయం చేస్తున్నది మేమే. నోటిఫికేషన్లు రాకా, వేసిన నోటిఫికేషన్లను కోర్టు కేసుల్లో ఇరికించి, నిరుద్యోగులతో చెలగాటం ఆడినప్పుడు కవిత ఎక్కడుంది. ఇవాళ రాజకీయ పబ్బం కోసం...ప్రచారం కోసం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవద్దు.కోర్టు ఆదేశాల మేరకు పకడ్బందీ గా పరీక్ష నిర్వహించి, నియామకాలు పూర్తి చేసిన ప్రజా ప్రభుత్వంపైన కవిత ఆడిపోసుకోవడం దారుణం. కోచింగ్ సెంటర్ల యజమానులు కొందరు కవితతో కలిసి రెచ్చగొడుతున్నారు.. ఇప్పటికే 60 వేలకుపైగా పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది.ప్రస్తుతం కొన్ని శాఖలు నోటిఫికేషన్లు కూడా ఇచ్చాయి. భవిష్యత్తులో అనేక నోటిఫికేషన్లు రాబోతున్నాయి. నిరుద్యోగులంతా రాజకీయ కుట్రలకు దూరంగా ఉంటూ. పరీక్షల కోసం సన్నద్ధం కావాలని కోరుతున్నా అని బల్మూర్ వెంకట్ పేర్కొన్నారు.

# 12 మంది గల్ఫ్ కార్మికులను వెనక్కి రప్పించాల్సిందే.. హరీష్ డిమాండ్



హైదరాబాద్, : జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకురావాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 22 నెలలు గడిచినా కాంగ్రెస్ గల్ఫ్ పాలసీ, ఎన్ఆర్ఐ పాలసీకి అతి గతి లేదని విమర్శించారు. కనీసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు దిక్కులేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్ అయితే.. కాంగ్రెస్ పాలనలో వలసలు మొదలయ్యాని వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది గల్ఫ్ కార్మికులను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది వలస కార్మికుల ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా గల్ఫ్ బాధితులకు భరోసా ఇవ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తుండటం సిగ్గుచేటన్నారు.నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులు దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని మాజీ మంత్రి అన్నారు. అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు లేక.. కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ఉపాధి, ఉద్యోగాలు కరువై ఎడారి ప్రాంతాలకు వలస పట్టే దుస్థితి వచ్చిందంటూ మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే.. కాంగ్రెస్ పార్టీ వలస కార్మికుల కుటుంబాలను కూడా దారుణంగా వంచించిందని అన్నారు. అభయ హస్తం మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం అంటూ అనేక హామీలు ఇచ్చింది తప్ప, ఇప్పటి వరకు ఒక్కటీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఏడాదిన్నర పాలన తర్వాత గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన అడ్వైజరీ కమిటీ ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమంలో ఉంటే ఆ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, గౌరవ సభ్యులు, సభ్యులు ఏం చేస్తున్నట్లని నిలదీశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతాం

● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ● బీసీ రిజర్వేషన్ల సాధనపై సమాలోచనలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఎల్ బీ నగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ కు చెందిన ప్రముఖ బీసీ నాయకుడు రామ్ కోటి 350 మంది అనుచరులతో కలిసి శుక్రవారం తెలంగాణ జాగృతిలో చేరారు. బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, జాగృతి అంటేనే పోరాటాల జెండా.. జాగృతి అంటేనే విప్లవాల జెండా అన్నారు. అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతామని తేల్చిచెప్పారు. జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుంది.. అదే సమయంలో పిడికిలెత్తి పోరాటం చేయాల్సి కూడా ఉంటుందన్నారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రసవం కోసం ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లిన గర్భిణులకు కేసీఆర్ కిట్ తో పాటు ఆర్థిక సాయం అందించేవారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అది బంద్ అయ్యిందన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదని.. ఏడాదిక 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు వారికి ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని మనం కొట్లాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

**బీసీ రిజర్వేషన్ల సాధనపై సమాలోచనలు**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై శుక్రవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీసీ నాయకులు, యూపీఎఫ్ నాయకులతో సమావేశమయ్యారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, జీవో 9 పై హైకోర్టు స్టే, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ గెజిట్ జారీ చేయడం సహా పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో బీసీ నాయకులు లేవనెత్తిన వివిధ అంశాలపైనా సమావేశంలో చర్చించారు. అందరి అభిప్రాయాల మేరకు ఉద్యమ కార్యాచరణ రూపొందించాలని నిర్ణయానికి వచ్చారు.

**పేదింటి విద్యార్థిని చదువుకు తెలంగాణ జాగృతి అండ**

పేదింటి విశ్వకర్మ కార్మిక కుటుంబానికి తెలంగాణ జాగృతి అండగా నిలిచింది.



హైదరాబాద్ లోని ముషీరాబాద్ కు చెందిన శామీర్ పేట నరేంద్రాచారి, స్వప్న దంపతుల కుమార్తె ఆశ్రిత మల్లారెడ్డి టెక్నికల్ క్యాంపస్ లో ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీటు సాధించారు. రెక్కల కష్టంపై బతికే నరేంద్రాచారి హఠాన్మరణం పాలవడంతో బిడ్డ చదువు అగమ్యగోచరంగా మారింది. విద్యార్థిని తల్లి స్వప్నకు కుమార్తె కాలేజీ ఫీజు చెల్లించడం భారంగా మారింది. ఈ నేపథ్యంలో విశ్వకర్మ టీవీ చానల్ నిర్వాహకుడు నర్సింహా చారిని సంప్రదించగా ఆయన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారికి ఆశ్రిత పరిస్థితిని వివరించారు. ఆమె ముందుకు వచ్చి ఆశ్రిత ఫీజు చెల్లిస్తానని భరోసానిచ్చారు. మొదటి సంవత్సరం ఫీజు మొత్తాన్ని శుక్రవారం ఆశ్రిత, ఆమె తల్లి స్వప్నకు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బీజేపీదే గెలుపు

రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీలను భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ మోసం చేశాయని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాజపాతోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. "నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని భారత రాష్ట్ర సమితి గతంలో చెప్పింది.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్యకర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయాలి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలి" అని రామచందర్‌రావు కోరారు.

# జగిత్యాల ఆర్డీవో కార్యాలయ సామగ్రి జప్తు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తమ ఉత్తర్వులు అమలు చేయకపోవడంతో జగిత్యాల ఆర్డీవో కార్యాలయ సామగ్రిని స్థానిక సబ్‌కోర్టు గురువారం జప్తు చేసింది. రైల్వేలైన్ కోసం సేకరించిన భూమికి సంబంధించి పరిహారం చెల్లింపుపై ఇచ్చిన ఉత్తర్వులు పాటించనందుకు ఆర్డీవో కార్యాలయంలోని ఫర్నిచర్, బీరువాలు, ఫ్యాన్లను కోర్టు సిబ్బంది జప్తుచేసి న్యాయస్థానానికి తరలించారు. పెద్దపల్లి-నిజామాబాద్ రైల్వేలైన్ నిర్మాణానికి జగిత్యాల మండలం లింగంపేటలో 2003లో 253 మంది రైతుల నుంచి సుమారు 100 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు సేకరించారు. దీనికి సంబంధించి 2006లో ఎకరానికి రూ.1.24 లక్షల నుంచి రూ.1.30 లక్షల వరకు చెల్లించారు. కాగా విలువైన భూములకు తక్కువ పరిహారం చెల్లించారంటూ రైతులు జగిత్యాల సబ్‌కోర్టును ఆశ్రయించారు. దీంతో ఎకరానికి రూ.10.64 లక్షలు చొప్పున ఇవ్వాలంటూ 2010 జులై 23న కోర్టు తీర్పునిచ్చింది. దీనిపై రెవెన్యూ అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. 2014లో హైకోర్టు సైతం ఎకరానికి రూ.15.97 లక్షలు ఇవ్వాలని తీర్పునివ్వగా రైల్వేశాఖ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జగిత్యాల సబ్‌కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం పరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు 2018 జులై 28న పేర్కొనగా దీనికి సంబంధించి రైతులకు రూ.4.82 కోట్ల పరిహారాన్ని చెల్లించాల్సి ఉంది. ఆ మొత్తాన్ని తమకు చెల్లించకపోవడంతో రైతులు తిరిగి సబ్‌కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఆర్డీవో కార్యాలయ సామగ్రిని జప్తుచేయాలని కోర్టు ఆదేశాలు జారీచేసింది. కాగా కోర్టు ఉత్తర్వులు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ సంబంధిత రైతులు ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన తెలిపారు.



# బీసీ రిజర్వేషన్ల నేరం బీజేపీదే

● ఆ నేరానికి బీఆర్ఎస్ పార్టీ మద్దతు
● హైకోర్టు విధించిన స్టే బీసీల హక్కులకు విఘాతం అని వ్యాఖ్య ● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వెనుకబడిన తరగతుల (బిసి)రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను ఢిల్లీలోని ప్రధానమంత్రి, రాష్ట్రపతి వద్దకు తీసుకెళ్లాలని రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. రిజర్వేషన్ల అంశంపై ఢిల్లీలోని జంతర్ వద్ద ధర్నా నిర్వహించాలన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో కేంద్రంలోని బిజెపిదే పూర్తి బాధ్యత అని, బిసి రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ ఆమోదించలేదంటే, ఈ రిజర్వేషన్లను బిజెపి కూడా వ్యతిరేకించినట్లనని విమర్శించారు. హైదరాబాద్ మఖ్దూంభవన్ శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నర్సింహ, ఎంఎల్ సి నెల్లికంటి సత్యం పాల్గొన్నారు.

**బిసి రిజర్వేషన్ల నేరం బిజెపిదే.. కూనంనేని సాంబశివరావు**

'బిసిల రిజర్వేషన్ల' నేరం బిజెపిదేనని, దీనికి తగిన మూల్యాన్ని ఆ పార్టీ చెల్లించుకోవాల్సిందేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ నేరానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా బిఆర్ మద్దతునిస్తుందని, ఇందుకు బిజెపి, బిఆర్ ఎస్ పార్టీలే బాధ్యత వహించాలన్నారు. రిజర్వేషన్ల విషయంలో రాజకీయ పార్టీలు చిత్ర విచిత్రంగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం విచారకరమని, కోట్లాది మంది ఆవేదనను, బాధను, ఆకాంక్షలను పరిగణలోకి తీసుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ వద్ద మూడు నెలలుగా బిల్లులు పెండింగ్ ఉంటే, వాటిని నోటిఫై చేసినట్లనని తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని కూనంనేని సాంబశివరావు గుర్తు చేశారు. రిజర్వేషన్ల విషయంలో కోర్టు ఆరు వారాలు స్టే విధించడం 'అటు ఇటు' కాకుండా ఉన్నదని, ఇందులో ఏదో మతలబు ఉన్నదని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థ కూడా పేద ప్రజలను పరిహాసం చేస్తోందన్నారు. రిజర్వేషన్ల అంశాన్ని న్యాయవ్యవస్థ పునర్ పరిశీలించాలని ఆయన కోరారు.

**బిసిలకు అన్యాయం జరిగిందనే బాధ బిఆర్ఎస్ బిజెపి కనిపించడంలేదు**

బిసి రిజర్వేషన్ల బిల్లును ఆమోదించని గవర్నర్ తప్పా?, లేదా బిల్లును ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానిదే తప్పా అని కూనంనేని సాంబశివరావు విమర్శలు చేస్తున్న రాజకీయ పార్టీలను నిలదీశారు. రిజర్వేషన్లపై స్టే ఇస్తే బిజెపి, బిఆర్ఎస్ సంబురాలు జరుపుకుంటున్నాయని, బిసిలకు అన్యాయం జరిగిందనే బాధ వారిలో కనిపించడం లేదని విమర్శించారు. తాము అప్పుడే చెప్పామని చెబుతున్న పార్టీలు అసెంబ్లీలో జరిగిన బిసి బిల్లు ఆమోదంలో ఎందుకు పాల్గొన్నారని ప్రశ్నించారు. బిజెపి నాయకులు తెలంగాణ రాష్ట్రంలో విమర్శలు చేయడం కాకుండా ఢిల్లీకి వెళ్లి బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేలా చూడాలని హితవు పలికారు. బిసి రిజర్వేషన్ల బిల్లలుపై రాహుల్ మాట్లాడలేదని చెబుతున్న బిజెపి నేతలు, రాహుల్ గాంధీ మాట్లాడకపోతే, బాధ్యతకలిగిన ప్రధాని మోదీ మాట్లాడరా?, ఆయన బిసిలు, ఎస్సి ఎస్టి చెందిన సమస్యల పరిష్కారానికి, వారి హక్కులు, జరుగుతున్న నష్టాలపై ఆలోచించరా అని ప్రశ్నించారు. ఈ రెండు పార్టీలు 'శల్య సారథ్యం' తరహా వ్యవహరిస్తున్నాయన్నారు. బిసిలకు రిజర్వేషన్లు అమలు కావాలనే చిత్తశుద్ధి ఉంటే బిఆర్ ఎస్ బిజెపి హైకోర్టు కేసులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదని ప్రశ్నించారు. బిసి జన గణను తప్పు పడుతున్న కేంద్రం అధికారంలో ఉన్న బిజెపి, తప్పులు లేకుండా దేశ వ్యాప్తంగా జనగణను చేపట్టాల్సిందని, పార్లమెంట్ బిల్లును సవరించాల్సిందని, కేంద్రంలో బిజెపికి పూర్తి మెజార్టీ ఉన్నది కదా అని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యం కాదని చాలా మంది చెప్పారని, కానీ అన్ని రకాల ప్రయత్నాలూ సాగాయని, అదే తరహాలో బిసి రిజర్వేషన్ల బిల్లులో ఎందుకు ప్రయత్నించడంలేదని రాజకీయ పార్టీలను ప్రశ్నించారు. ఒక వైపు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు చెబుతోందని, మరోవైపు బిసి రిజర్వేషన్ల బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు. ఇలాంటి తరుణంలో రాజకీయ పార్టీలు డొంక తీరుకుడు పద్ధతిని అనుసరిస్తూ ప్రజలను ఆయోమయానికి గురిచేస్తున్నాయని కూనంనేని సాంబశివ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**హైకోర్టు స్టే బిసిల హక్కులకు తీవ్ర విఘాతం. ... పల్లా వెంకట్ రెడ్డి**

బిసి రిజర్వేషన్ల బిల్లుకు శాసనసభలోని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయంటే ఆ బిల్లులకు రాష్ట్రంలోని ప్రజలందరి మద్దతు ఉన్ననని పల్లా వెంకట రెడ్డి చెప్పారు. ప్రజల అభిప్రాయాన్ని ఆమోదించే బాధ్యత గవర్నర్ ఉన్నదని, కానీ గవర్నర్ ఆ బిల్లులను ఆమోదించకుండానే రాష్ట్రపతి వద్దకు పంపించారని గుర్తు చేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో రాజకీయ పార్టీలు తమ రాజకీయ లబ్ది కోసం కాకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. బిసి రిజర్వేషన్లపై బిజెపికి చిత్తశు ద్ధి ఉం ఆ బిల్లులను గవర్నర్ ఆమోదించేలా చేసేవారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోడంతో కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు రావాల్సిన రూ.3 వేల కోట్ల నిధులు రాలేదన్నారు.

**తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు కీలక నేతలు**

హైదరాబాద్: తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట మావోయిస్టు కీలక నేతలు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీజీపీ మాట్లాడారు. "కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోనీ (ఛత్తీస్‌గఢ్) మావోయిస్టు పార్టీ నుంచి బయటికొచ్చి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. ఈ ముగ్గురూ మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులు. సిద్దిపేట జిల్లాకు చెందిన కుంకటి వెంకటయ్య 1990లో పీడబ్ల్యూడీ ఏర్పాటు చేసిన రైతు కూలీ సభలకు హాజరై.. అదే ఏడాది అజ్ఞాతంలోకి వెళ్లారు. పిడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి 35 ఏళ్లపాటు వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపును అందుకుని.. జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగరం మండలం తాటికాయల గ్రామానికి చెందిన మొగిలిచర్ల వెంకటరాజు(45) .. 11 ఏళ్ల వయసులోనే విప్లవగీతాలకు ఆకర్షితుడై మావోయిస్టు ఉద్యమంలో చేరారు.

# హర్యానా ఐపీఎస్ అధికారి ఆత్మహత్య దారుణం

● అధికారిని వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ● సిపిఐ నేత డాక్టర్ కే నారాయణ డిమాండ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హర్యానా ఐపీఎస్ అధికారి వై.పూరణ్‌కుమార్ ఆత్మహత్య చేసుకోవడం దారుణమని సిపిఐ సెంట్రల్ కంట్రోల్ కమిషన్ అధ్యక్షులు డాక్టర్ కె.నారాయణ అన్నారు. హర్యానాలో ఐపీఎస్ అధికారి వై.పూరణ్‌కుమార్ ఆత్మహత్య సంఘటన దేశవ్యాప్తంగా ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. తిరుపతి జిల్లా సిపిఐ రాజకీయ శిక్షణా తరగతులు వరదయ్య పాలెం మండల కేంద్రంలో ఐదు రోజులపాటు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన నారాయణ హర్యానా ఘటనపై పత్రిక ప్రకటన విడుదల చేశారు. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఆ అధికారి తన పై అధికారుల నిరంతర వేధింపులు, అవమానాలు తట్టుకోలేక ప్రాణాలు తీసుకున్నారని వార్తలు చెబుతున్నాయి అన్నారు. హర్యానా డీజీపీ శత్రుజిత్ కుమార్ సహా బాధ్యులపై "రోహిత్ వేములా చట్టం" ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "అధికార వ్యవస్థలో ఉన్న పీడనాత్మక, వివక్షాత్మక ధోరణులు ఈ ఘటనలో మరోసారి బయటపడ్డాయని చెప్పారు . బాధ్యులపై రోహిత్ వేములా చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవడం ద్వారానే న్యాయం సాధ్యమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, ఈ ఘటనపై కమిటీ ఏర్పాటు చేసి, న్యాయపరమైన విచారణ జరిపించాలని కోరారు. ఐపీఎస్ అధికారి వై.పూరణ్‌కుమార్ కుటుంబానికి తగిన పరిహారం అందజేయాలని డాక్టర్ నారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

కాగా ఇందిరాపార్క్ ధర్నా చౌక్ పునరుద్ధరించాలని చేసిన పోరాటంలో ధర్నా చౌక్ పరిరక్షణ కమిటీ సభ్యులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇందిరా పార్కు వద్ద ధర్నాలు నిర్వహించవద్దని నగర శివారులో ధర్నాలు చేసుకోవాలని ఇచ్చిన ఆదేశాలకు వ్యతిరేకంగా సిపిఐ, సిపిఎం, టీజేఏసీ, ఇతర వామపక్ష,ప్రజాసంఘాలు ఒక వేదిక మీదికి వచ్చి ఇందిరా పార్కు ధర్నా చౌక్ పరిరక్షణ కమిటీ ఏర్పాటుచేసి ఆందోళన నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగానే తమపై కేసులు పెట్టారని చాడా తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి వినిపించడానికి, ప్రజల గొంతుకకు వేదిక అయిన ఇందిరా పార్కు ధర్నా



చౌక్ ను ఎత్తివేయడంతో దానికి వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఆనాడు 30 రోజులపాటు వివిధ పార్టీలు ప్రజా సంఘాలు ధర్నాలు నిర్వహించి, కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. కోర్టు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలంటే పట్టణం నడి బొడ్డున ధర్నా చౌక్ ఉండాలి కానీ, సెల్ టవర్ లేని నగర శివారులో ఎందుకు ధర్నాలు నిర్వహించాలి అని కోర్టు ఆదేశాలతో ధర్నా చౌక్ పునరుద్ధరణ జరిగిందన్నారు. అయితే ఆనాడు తనపై, పరిరక్షణ కమిటీ సభ్యులపై కేసులు పెట్టారని అవి ఇప్పటికి కూడా కొనసాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
మెదక్ మునిసిపాలిటీ వారి కార్యాలయం, మెదక్ జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఇ-నిట్ నెం.లు E1/MCM/Dormitory Building 100 Members/Church/SDF/2024 తేదీ: 13-10-2025
పనుల సంఖ్య: (1). బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 13-10-2025 ఉ॥ 10.30 గం॥లకు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది: 30-10-2025 సా॥ 5.30 గం॥లకు. ప్రైస్ బిడ్ తెరచు తేది: 30-10-2025 సా॥ 5.35 గం॥లకు. గమనిక: టెండర్ గురించిన వివరణాత్మక సమాచారాన్ని Tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందవచ్చు, ఇతర సమాచారం కోసం కమిషనర్ (లేదా) ఫింగర్‌జీన్ మెదక్ మునిసిపాలిటీ ఫోన్ నంబర్ 9154293322, 9154293336, 6303678200 ని సంప్రదించండి.
DIPR.RO.No.8965-PP/CL/Advt/1/2025-26 , Dt: 10-10-2025 సం॥- కమీషనర్, మెదక్ మునిసిపాలిటీ

# సంపాదకీయం

## చారిత్రక తప్పిదం!

భారతదేశం నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక మరియు సాంకేతిక కేంద్రంగా వెలుగొందుతోంది. యూపీఐ వంటి డిజిటల్ చెల్లింపుల విప్లవంతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అయితే, ఈ వేగవంతమైన ప్రగతి మధ్య, ముంబైలో జరిగిన ప్రతిష్ఠాత్మకమైన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ వంటి కీలక వేదికపై, క్రిప్టోకరెన్సీ మరియు దాని అంతర్లీన సాంకేతికత అయిన బ్లాక్‌చెయిన్‌ను పూర్తిగా విస్మరించడం, దేశం తన భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థకు తానే అవరోధాలు సృష్టించుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు మరియు మన్మోహన్ సింగ్ 1991లో తీసుకువచ్చిన సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణల స్ఫూర్తిని, నేటి డిజిటల్ ఆర్థిక విప్లవం విషయంలో ప్రభుత్వం ప్రదర్శించకపోవడం, దేశ యువత మరియు ఆర్థిక వృద్ధికి అపారమైన అవకాశాలను దూరం చేస్తుంది. ముఖ్యంగా క్రిప్టోను కేవలం ప్రమాదకరమైన అంశంగా చూడడం కంటే, అది ప్రపంచ ఆర్థిక వేదికపై పోషించబోయే ప్రత్యామ్నాయ కరెన్సీ పాత్రను మరియు దాని విస్తృత ప్రయోజనాలను విస్మరించడం ఒక వ్యూహాత్మక తప్పిదంగా నిలుస్తోంది. క్రిప్టోకరెన్సీని భారతదేశం పూర్తిగా విస్మరించడానికి లేదా అధిక పన్నులు విధించడానికి ప్రధాన కారణం, దీనిని కేవలం అస్థిరమైన మరియు అనుమానాస్పద పెట్టుబడిగా మాత్రమే చూడటం. కానీ, ప్రపంచవ్యాప్తంగా దీని పాత్ర పూర్తిగా మారిపోయింది. క్రిప్టో ఇప్పుడు కేవలం సాంకేతిక వింత మాత్రమే కాదు, భవిష్యత్తులో డాలర్, యూరో, రూపాయి, ఇవాన్ లేదా దిర్హమ్ వంటి ప్రబలమైన కరెన్సీల యొక్క ప్రత్యామ్నాయ రూపంగా నిలబడే సామర్థ్యం దీనికి ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తరచుగా వస్తున్న యుద్ధాలు, అనిశ్చితులు మరియు ఆకస్మిక ద్రవ్యోల్బణం వంటి సంక్షోభాల మధ్య, ఏ ఒక్క దేశం లేదా కేంద్ర బ్యాంకు నియంత్రణకు లోబడి ఉండని క్రిప్టో ఆస్తులు, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల ద్రవ్య సార్వభౌమత్వానికి కొత్త శక్తిని ఇవ్వగలవు. ప్రపంచంలోని ఇతర ప్రధాన ఆర్థిక శక్తులు క్రిప్టోను ఒక తీవ్రమైన అంశంగా పరిగణిస్తున్నాయి. ఉదాహరణకు, అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ పరిపాలనలో క్రిప్టోకు మద్దతుగా చట్టాలు తీసుకురావడం, ఈ డిజిటల్ ద్రవ్యానికి ప్రధాన స్రవంతి ఆర్థిక గుర్తింపు లభించిందనడానికి తిరుగులేని నిదర్శనం. అమెరికా వంటి దేశాలు దీనిని సాంకేతిక ఆవిష్కరణగా చూస్తుంటే, ఆసియా దేశాలైన హాంగ్ కాంగ్ వంటి ప్రాంతాలు క్రిప్టో లావాదేవీలపై ఏకంగా పన్ను మినహాయింపులు ఇవ్వడం ద్వారా, అంతర్జాతీయ క్రిప్టో పెట్టుబడుల ప్రవాహాన్ని తమవైపుకు మళ్లించుకుంటున్నాయి. ఇంతేకాక, పాకిస్తాన్ వంటి పొరుగు దేశాలు కూడా బ్లాక్‌చెయిన్ మరియు క్రిప్టో సాంకేతికతలపై చురుకుగా పనిచేస్తూ, అమెరికాతో కూడా సహకారాన్ని పెంచుకుంటున్నాయి. ఈ పరిణామాలు, భారత్ ఈ ప్రపంచ భౌగోళిక విస్తరణ కేవలం 'రిస్క్' కోణం నుంచే చూడడం వల్ల, దేశం ఒక గొప్ప అవకాశాన్ని చేజార్చుకుంటుందనడానికి స్పష్టమైన హెచ్చరిక. క్రిప్టోను అస్థిరమైన ఆస్తిగా భావించడం సరైనదే అయినప్పటికీ, దీనిని తెలివిగా ఉపయోగించుకోవడానికి ఆర్థిక మార్గాలు ఉన్నాయి. పెట్టుబడిదారులు క్రిప్టోలో అధిక లాభాలను ఆర్జించిన వెంటనే, ఆ లాభాలను డాలర్, బంగారం వంటి మరింత సురక్షితమైన మరియు స్థిరమైన ఆస్తులలోకి సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ వంటి పద్ధతుల్లో పెట్టుబడి పెట్టవచ్చు. దీని ద్వారా, అధిక రాబడినిచ్చే క్రిప్టోను వాడుకుంటూనే, పెట్టుబడి నష్టభయాన్ని సమర్థవంతంగా తగ్గించుకోవచ్చు. ఈ విధంగా, క్రిప్టోను ఒక ప్రమాదకర పెట్టుబడిగా కాకుండా, ద్రవ్య విస్తృత మరియు అధిక రాబడి సాధనంగా గుర్తించి, తగిన నియంత్రణలతో ప్రోత్సహిస్తే, అది భారత ఆర్థిక వ్యవస్థకు అపారమైన బలాన్ని చేకూర్చగలదు. క్రిప్టోను విస్మరించడం అంటే, భవిష్యత్తులో అంతర్జాతీయ వాణిజ్యంలో అనివార్యంగా మారబోయే ఒక పటిష్టమైన డిజిటల్ ప్రత్యామ్నాయాన్ని స్వయంగా అడ్డుకోవడమే. క్రిప్టోకరెన్సీ రంగంలో సరైన నియంత్రణ విధానాన్ని అందించకపోవడమే కాక, ప్రభుత్వం విధిస్తున్న అధిక పన్నుల విధానం భారతదేశ ఆర్థిక విప్లవానికి మరియు పెట్టుబడుల ప్రవాహానికి ప్రధాన అడ్డంకిగా మారింది. క్రిప్టో ఆదాయంపై విధిస్తున్న 30% ఫ్లాట్ పన్ను మరియు ప్రతి లావాదేవీపై విధిస్తున్న 1% టీడీఎస్, అంతర్జాతీయంగా ఈ రంగంలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి, మరియు దేశీయ ఆవిష్కర్తలకు గట్టి అవరోధాలుగా పరిణమించాయి. ఈ భారీ పన్నులు, క్రిప్టో వ్యాపారంలో లాభాలు ఆర్జించిన, వారిని దేశంలో ఉంచడానికి బదులుగా, అంతర్జాతీయ క్రిప్టో పెట్టుబడిదారులు మరియు వెంచర్ క్యాపిటల్ సంస్థలు భారతదేశానికి బదులుగా, సింగపూర్, దుబాయ్, మరియు హాంగ్ కాంగ్ వంటి ప్రాంతాలకు మళ్లిపోయేలా చేస్తున్నాయి. ఈ దేశాలు క్రిప్టో లాభాలపై తక్కువ పన్నులు లేదా పూర్తి పన్ను మినహాయింపులు ఇవ్వడం ద్వారా, వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. భారతదేశం తన పన్ను విధానాలలో సరళతను కోల్పోవడం వల్ల, అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఈ డిజిటల్ ఆర్థిక రంగంలోకి రావాల్సిన విలువైన పెట్టుబడి ప్రవాహాన్ని నిరోధించుకుంటోంది, తద్వారా ఆర్థికంగా నష్టపోతోంది.క్రిప్టో మరియు బ్లాక్‌చెయిన్ సాంకేతికతపై ఆధారపడిన కొత్త వ్యాపారాలు మరియు స్టార్టప్‌లు భారత్‌లో వ్యాపార సౌలభ్యం కల్పించడంలో వైఫల్యం, దేశీయ ఆవిష్కరణలను తీవ్రంగా అణిచివేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా బ్లాక్‌చెయిన్ సాంకేతికత కేవలం కరెన్సీకే కాక, సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్, ఆరోగ్య సంరక్షణ మరియు ప్రభుత్వ సేవలు వంటి అనేక కీలక రంగాలలో ఉపయోగించబడుతోంది. ఈ రంగంలో పెట్టుబడులు నిలిచిపోవడం వల్ల, దేశ ఆర్థిక వ్యవస్థ అనుభావ్యంగా విస్తరించే మరియు ఆధునీకరించే అవకాశాన్ని కోల్పోతోంది. కేవలం పెట్టుబడులనే కాదు, ఈ అధిక పన్నుల కారణంగా ప్రభుత్వం కోల్పోతున్న సామాజిక అభివృద్ధికి ఉపయోగపడే ఒక అద్భుతమైన అవకాశాన్ని కూడా. క్రిప్టో మరియు బ్లాక్‌చెయిన్ రంగాల ద్వారా వచ్చే పెట్టుబడులు మరియు పన్నుల ఆదాయాన్ని, దేశంలో అత్యంత అవసరమైన ప్రాంతాలలో వ్యూహాత్మకంగా ఉపయోగించుకోవచ్చు. ఉదాహరణకు, ఈ ఆదాయాన్ని ఉత్తర రాష్ట్రాలలో తలసరి ఆదాయం పెంచడానికి మరియు మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య రంగాలపై పెట్టుబడి పెట్టడానికి వినియోగించుకోవచ్చు. తలసరి ఆదాయం చాలా తక్కువగా ఉన్న ఈ ప్రాంతాలలో ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడం ద్వారా, దేశవ్యాప్తంగా సమతుల్య ఆర్థిక వృద్ధి సాధించే గొప్ప సామాజిక లక్ష్యాన్ని చేరుకోవచ్చు.1991 ఆర్థిక సంస్కరణల సమయంలో, అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితుల మధ్య కూడా పీవీ నరసింహారావు మరియు మన్మోహన్ సింగ్ వంటి నాయకులు సాహసోపేతంగా ఆర్థిక సరళీకరణను ప్రవేశపెట్టి, దేశ ఆర్థిక గమనాన్ని మార్చారు. నేడు, యుద్ధాలు మరియు ప్రపంచ అనిశ్చితి వంటి అంశాలు ఉన్నప్పటికీ, క్రిప్టో అందించే అపారమైన ఆర్థిక శక్తిని వాడుకోవడానికి ప్రభుత్వం ఆ సంస్కరణల స్ఫూర్తిని ప్రదర్శించాలి. కేవలం ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని అధిక పన్నులు విధించడం కాకుండా, వ్యవస్థీకృత విధానాలతో వ్యాపార స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టిస్తే, భారతదేశం ఈ డిజిటల్ ఆర్థిక యుగంలో తన పూర్తి సామర్థ్యాన్ని చేరుకోగలదు మరియు అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించగలుగుతుంది.క్రిప్టోకరెన్సీ మరియు బ్లాక్‌చెయిన్ సాంకేతికత అందించే విస్తృత ఆర్థిక అవకాశాలను భారతదేశం వినియోగించుకోవాలంటే, దానికి ముడిపడి ఉన్న ప్రతికూలతలు మరియు నష్టాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి, కానీ వాటిని విస్మరించడం పరిష్కారం కాదు. ప్రస్తుత సరైన నియంత్రణ లేకపోవడం లేదా పూర్తిగా నిషేధం దిశగా వెళ్లడం వల్ల, క్రిప్టో లావాదేవీలు అనధికారిక మార్గాల్లోకి మళ్లి, సామాన్య పెట్టుబడిదారులు మరియు ప్రజలు మోసాలకు మరియు ఆర్థిక నేరాల గురయ్యే ప్రమాదం ఉంది. ఈ నియంత్రణ లేమి, పెట్టుబడిదారుల భద్రత లేకుండా చేస్తుంది. అంతేకాకుండా, ఈ రంగంలో ఉపయోగించే సంక్లిష్టమైన అల్గోరిథమ్స్ మరియు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేకపోవడం వల్ల, సాంకేతిక పరిజ్ఞానం లేని గ్రామీణ మరియు పేద ప్రజలు ఈ ఆర్థిక అవకాశాలను అందుకోలేక, నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ సాంకేతిక అంతరం సామాజిక అసమానతలకు దారితీస్తుంది. ఈ నష్టాలను క్రిప్టోను పూర్తిగా విస్మరించడం లేదా నిషేధించడం పరిష్కారం కాదు. బదులుగా, భారతదేశం ఒక పటిష్టమైన నియంత్రణ (ఫ్రేమ్వర్క్) మరియు పెట్టుబడిదారుల భద్రత కోసం చట్టాలను తీసుకురావాలి. ఈ నిబంధనలు, పెట్టుబడులు మరియు లావాదేవీలకు చట్టబద్ధతను కల్పించడం ద్వారా, అనధికారిక కార్యకలాపాలను అరికట్టడానికి సహాయపడతాయి. 1991 ఆర్థిక సంస్కరణల సమయంలో, ప్రపంచ వాణిజ్యంలో కొత్త సవాళ్లు ఉన్నప్పటికీ, అప్పటి నాయకత్వం సాహసోపేతంగా ముందుకు వచ్చింది. నేటి యుద్ధాలు మరియు ప్రపంచ అనిశ్చితి వంటి అంశాల మధ్య కూడా, క్రిప్టో సాంకేతికత అందించే ఆర్థిక శక్తిని వాడుకోవడానికి స్పష్టమైన విధానాలు మరియు పన్ను సరళీకరణ తీసుకురావాల్సిన అత్యవసరం. కేవలం ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని అధిక పన్నులు విధించడం కాకుండా, వ్యవస్థీకృత విధానాలతో వ్యాపార స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టిస్తే, భారతదేశం ఈ డిజిటల్ ఆర్థిక యుగంలో తన పూర్తి సామర్థ్యాన్ని చేరుకోగలదు, పెట్టుబడిదారుల భద్రత కల్పించగలదు మరియు అంతర్జాతీయ పెట్టుబడులను ప్రోత్సహించగలదు.సమకాలీన ప్రపంచంలో క్రిప్టోకరెన్సీ అనేది కేవలం సాంకేతిక అంశం కాదని, అది ప్రత్యామ్నాయ ద్రవ్య వ్యవస్థ మరియు పెట్టుబడులను సంబంధించిన ఒక శక్తివంతమైన సాధనమని భారత్ గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. ముంబై ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఈ అంశాన్ని విస్మరించడం, 1991 ఆర్థిక సంస్కరణల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందనే చెప్పవచ్చు. అప్పుడు కూడా అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితుల మధ్యే నాయకత్వం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంది. క్రిప్టోలో ఉన్న ప్రమాదాలు మరియు అస్థిరత వంటి ప్రతికూలతలను పూర్తిగా విస్మరించడం ద్వారా కాక, పటిష్టమైన నియంత్రణ (ఫ్రేమ్‌వర్క్) మరియు పెట్టుబడిదారుల భద్రత కోసం చట్టాలు తీసుకురావడం ద్వారా పరిష్కరించుకోవచ్చు. భారతదేశం తన డిజిటల్ శక్తిని ప్రపంచ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలంటే, ఆవిష్కరణ మరియు నియంత్రణ మధ్య సమతుల్యతను సాధించి, క్రిప్టో పట్ల సానుకూలమైన, నిర్మాణాత్మకమైన విధానాన్ని ప్రతిపాదించాల్సిన అవసరం ఉంది. అప్పుడే, ప్రపంచ ఆర్థిక వేదికపై భారత్ తన పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించగలుగుతుంది.

# శుభ పరిణామాలు!

- ప్రపంచ వేదికపై నిర్ణయాత్మక శక్తి గా రాటుదేలిన భారత్
- క్లిష్టమైన యుద్ధ పరిస్థితులలో శాంతికి గొంతుకగా నిలచిన సందర్భం
- సమితి వేదికపై తనకు దక్కాల్సిన స్థానం కోసం బలమైన మద్దతు కూడగట్టే యత్నం
- ప్రపంచ దేశాలలో పెరుగుతున్న మన ఉత్పత్తులకు పోటీ
- ఆస్ట్రేలియా మార్కెట్‌లో సుంకాలు లేకుండా ప్రవేశించే అద్భుత అవకాశం

**తేజస్విని**
**హైదరాబాద్**

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో, ప్రపంచ వేదికపై భారతదేశం ఒక సాధారణ భాగస్వామిగా కాక, నిర్ణయాత్మక శక్తిగా ఆవిర్భవిస్తోంది. గత కొన్ని నెలల్లో చోటుచేసుకున్న వరుస ముఖ్య పరిణామాలు ఈ వాస్తవాన్ని బలంగా నిరూపిస్తున్నాయి. ఆర్థిక బంధాలను పటిష్టం చేసుకోవడం, ఐక్యరాజ్యసమితి వేదికపై తనకు దక్కాల్సిన స్థానం కోసం బలమైన మద్దతు కూడగట్టడం, ప్రధాన దేశాలతో వాణిజ్య సమతుల్యత సాధించడం, మరియు క్లిష్టమైన యుద్ధ పరిస్థితులలో శాంతికి గొంతుకగా నిలబడటం బీ ఈ నాలుగు సంఘటనలు కలిసి, భారతదేశానికే కాక, ప్రపంచం మొత్తానికి ఒక మరింత స్థిరమైన, సహకారపూరితమైన భవిష్యత్తును సూచిస్తున్నాయి. దేశం యొక్క పెరుగుతున్న దౌత్య ప్రాబల్యం మరియు ఆర్థిక పటిమ ఈ పరిణామాల ద్వారా ప్రతిబింబిస్తున్నాయి.

**భారత్-ఆస్ట్రేలియా వాణిజ్య ఒప్పందం :** భారతదేశం మరియు ఆస్ట్రేలియా మధ్య



కుదిరిన ఆర్థిక సహకారం మరియు వాణిజ్య ఒప్పందం రెండు దేశాల ద్వైపాక్షిక సం బంధాలలో ఓ చారిత్రక ఘట్టంగా నిలిచింది. ఈ ఒప్పందం కేవలం వాణిజ్య లావాదేవీలకు మాత్రమే పరిమితం కాకుండా, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో కీలకపాత్ర వహిస్తుంది. ఈ చారిత్రక ఒప్పందం ద్వారా, ఆస్ట్రేలియా మార్కెట్లో భారతీయ ఉత్పత్తుల్లో సుమారు 96.8 శాతం వరకు సుంకాలు లేకుండా (పన్నులు లేకుండా) ప్రవేశించే అవకాశం లభించింది. ఈ నిర్ణయం భారతీయ ఎగుమతిదారులకు అపారమైన అవకాశాలను తెరిచింది, ముఖ్యంగా జౌళి, తోలు ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు, మరియు ఔషధాల రంగాలకు ఈ సౌలభ్యం ఎంతో ఉపయోగపడుతుంది. ప్రపంచ మార్కెట్లో మన ఉత్పత్తుల పోటీతత్వాన్ని పెంచి, ఎగుమతులను గణనీయంగా వృద్ధి చేయడంలో ఇది సహాయపడుతుంది. ఈ వాణిజ్య ఒప్పందం యొక్క ముఖ్య లక్ష్యం రాబోయే ఐదేళ్లలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 45 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయడమే. ఈ భారీ వాణిజ్య విస్తరణ దేశీయంగా 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి కొత్త శక్తినిస్తుంది, ముఖ్యంగా సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు విస్తృత మార్కెట్ను అందిస్తుంది. ఈ పరిశ్రమలు ఆస్ట్రేలియా యొక్క సంపన్న వినియోగదారుల మార్కెట్ను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా, భారతదేశంలో లక్షల సంఖ్యలో కొత్త ఉద్యోగ అవకాశాల కల్పనకు దారితీస్తుందని అంచనా. అంతేకాక, విద్యార్థులు, నిపుణులు మరియు వ్యాపారవేత్తలకు వీసాల విషయంలో మరింత సరళతరం చేయడం ద్వారా ఇరు దేశాల ప్రజల మధ్య బంధాలను ఈ ఒప్పందం మరింత బలోపేతం చేస్తుంది. ఈ మొత్తం పరిణామం ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారతదేశం యొక్క ఆర్థిక మరియు వ్యూహాత్మక స్థానాన్ని పటిష్టం చేసి, ప్రపంచ సరఫరా గొలుసులలో మరింత విశ్వసనీయ భాగస్వామిగా నిలవడానికి దోహదపడుతుంది.

**భారత్-బ్రిటన్ బంధం: ఐరాసలో శాశ్వత స్థానానికి బలమైన మద్దతు :** బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ఇటీవలి భారత పర్యటన, ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు చేర్చింది. ఈ పర్యటనలో అనేక ఆర్థిక మరియు సాంకేతిక సహకారాలపై చర్చలు జరిగినప్పటికీ, అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే, ప్రపంచ వేదికపై భారత్ పాత్రకు లభించిన స్పష్టమైన రాజకీయ గుర్తింపు. స్టార్మర్ చేసిన ప్రకటన, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో (ఐరాస భద్రతా మండలి )భారతదేశానికి శాశ్వత సభ్యత్వం దక్కాలనే వాదనకు బ్రిటన్ తన పూర్తి మద్దతును పునరుద్ఘాటించింది.

స్టార్మర్ ఈ అంశంపై మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా, ఐదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఉన్న భారత్కు, భద్రతా మండలిలో శాశ్వత స్థానం అనేది దాని 'హక్కు' అని వ్యాఖ్యానించారు. ఈ ప్రకటన దౌత్యపరంగా చాలా కీలకమైనది. ఇప్పటికే అమెరికా, ఫ్రాన్స్, రష్యా వంటి అగ్రరాజ్యాల మద్దతు ఉన్న నేపథ్యంలో, ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం (పీ5) ఉన్న మరో దేశం



బ్రిటన్ నుండి ఈ బలమైన మద్దతు లభించడం, భద్రతా మండలి సంస్కరణల దిశగా భారత్ చేస్తున్న కృషికి అపారమైన బలాన్ని చేకూర్చింది. ప్రపంచ భద్రత, శాంతి మరియు విధాన నిర్ణయాలలో భారత్ యొక్క అనివార్య పాత్రను ప్రపంచ దేశాలు తిరుగులేని విధంగా అంగీకరిస్తున్నాయనడానికి ఇది స్పష్టమైన సంకేతం. ఈ దౌత్య విజయం కేవలం రాజకీయ అంశాలకే పరిమితం కాలేదు. స్టార్మర్ తన వెంట అతిపెద్ద వాణిజ్య ప్రతినిధి బృందాన్ని తీసుకురావడం ద్వారా, ఇరు దేశాల మధ్య ఆర్థిక మరియు వాణిజ్య భాగస్వామ్యాన్ని రెట్టింపు చేయాలనే ఉద్దేశాన్ని చాటుకున్నారు. రక్షణ రంగంలో సహ-ఉత్పత్తి, అత్యాధునిక సాంకేతికత పంచుకోవడం, మరియు విద్యా, పరిశోధనా రంగాలలో సహకారం వంటి అంశాలపై ఒప్పందాలు కుదిరాయి. అంతేకాక, బ్రిటన్లో భారతీయ చిత్రాల నిర్మాణానికి సంబంధించిన ఒప్పందాలు కూడా కుదరడంతో, సాంస్కృతిక బంధాలు కూడా బలోపేతం అయ్యాయి. ఈ విధంగా, భారత్ మరియు బ్రిటన్ తమ చారిత్రక సంబంధాలను బహుముఖంగా పటిష్టం చేసుకుంటూ, భవిష్యత్తులో ప్రపంచ అంశాలపై కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాయి.

**అమెరికా -భారత్ సత్సంబంధాలు :** భారతదేశం తన వ్యూహాత్మక మరియు ఆర్థిక



లక్ష్యాలను సాధించడానికి అమెరికా నుండి దీర్ఘకాలికంగా పెద్ద మొత్తంలో ద్రవీకృత పెట్రోలియం వాయువు (ఎల్పీజీ) దిగుమతి చేసుకోవడానికి సిద్ధమవుతోంది. ఇది కేవలం ఇంధన అవసరాలను తీర్చడానికి ఉద్దేశించిన నిర్ణయం మాత్రమే కాదు, ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత పటిష్టం చేయడానికి మరియు వాణిజ్య సమతుల్యతను సాధించడానికి రూపొందించిన ఒక తెలివైన బహుముఖ వ్యూహం. ఈ నిర్ణయం, ఒకవైపు దేశంలో పెరుగుతున్న వంట గ్యాస్ వినియోగం కారణంగా ఏర్పడిన డిమాండ్ను తీరుస్తూ, మరోవైపు ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థతో మెరుగైన సంబంధాలను కొనసాగించడానికి భారత్కు ఒక దౌత్య సాధనంగా ఉపయోగపడుతుంది. చారిత్రకంగా, భారత్ మరియు అమెరికా మధ్య వాణిజ్యం బలంగా ఉన్నప్పటికీ, కొన్ని సమయాల్లో భారతదేశం వాణిజ్య లోటును ఎదుర్కొంటుంది. అంటే, భారత్ అమెరికాకు ఎగుమతి చేసే వస్తువుల విలువ కంటే, అమెరికా నుండి దిగుమతి చేసుకునే వస్తువుల విలువ తక్కువగా ఉంటుంది. ఈ అసమతుల్యత తరచుగా సుంకాలు (టారిఫ్లు) విధించడం వంటి వాణిజ్య విభేదాలకు దారితీస్తుంది. అమెరికా నుండి ఎల్పీజీ వంటి ముఖ్యమైన శక్తి వనరులను భారీగా దిగుమతి చేసుకోవడం ద్వారా, భారతదేశం ఈ వాణిజ్య లోటును తగ్గించుకోవడానికి ఒక నిర్మాణాత్మక పరిష్కారాన్ని సూచిస్తోంది. పెద్ద ఎత్తున అమెరికా ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా, ఇరు దేశాల మధ్య వాణిజ్యానికి ఒక సమతుల్యత తీసుకురావడం లక్ష్యం. ఇది భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వంటి పెద్ద చర్చలకు సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తుంది. అంతేకాక, ఈ నిర్ణయం భారతదేశం



యొక్క శక్తి భద్రత కోణం నుండి చాలా ముఖ్యమైనది. ప్రపంచంలో ఇంధన సరఫరా గొలుసులు అస్థిరంగా ఉన్న నేపథ్యంలో, అమెరికాలాంటి నమ్మకమైన, స్థిరమైన భాగస్వామి నుండి దీర్ఘకాలిక ఒప్పందం ద్వారా ఎల్పీజీని పొందడం, దేశీయ ఇంధన సరఫరా స్థిరత్వానికి హామీ ఇస్తుంది. ఒకే దేశంపై లేదా ఒకే ప్రాంతంపై ఇంధన అవసరాల కోసం అతిగా ఆధారపడటాన్ని ఇది తగ్గిస్తుంది. ఈ విధంగా, అమెరికాతో కుదుర్చుకున్న ఈ ఎల్పీజీ ఒప్పందం కేవలం ఒక కొనుగోలు ప్రక్రియగా కాక, వ్యూహాత్మక ఆర్థిక మైత్రిని బలోపేతం చేసుకోవడానికి, దేశీయ శక్తి అవసరాలను సురక్షితం చేసుకోవడానికి మరియు అంతర్జాతీయ వాణిజ్య విధానంలో తనదైన ప్రభావాన్ని చూపడానికి భారతదేశం తీసుకున్న ఒక పరిణతి చెందిన చర్యగా చెప్పవచ్చు.

**కొత్త ఊపిరి పోసుకుంటున్న గాజా:** భారతదేశం తన ఆర్థిక మరియు దౌత్యపరమైన విజయాలను ప్రపంచానికి చాటుతూనే, గాజాలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న సంఘర్షణ వంటి సంక్లిష్ట మానవతా సంక్షోభాల పట్ల తన నైతిక మరియు ప్రపంచ బాధ్యతను బలంగా ప్రదర్శించింది. ఈ భయంకరమైన యుద్ధంలో అమాయక పౌరులు, ముఖ్యంగా పిల్లలు మరియు మహిళలు అపారమైన ప్రాణనష్టాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో, భారత్ తన తీవ్ర ఆందోళనను అంతర్జాతీయ వేదికలపై వ్యక్తం చేసింది. ఈ సమస్యకు సైనిక చర్యల ద్వారా కాక, కేవలం దౌత్య మార్గాల ద్వారా మాత్రమే శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని భారత్ పదేపదే నొక్కి చెప్పింది. అంతేకాక, అక్కడ చిక్కుకున్న వారికి తక్షణమే మానవతా సహాయం అందించాలని మరియు యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని భారతదేశం చేసిన ఈ పిలుపు, దాని చారిత్రక తటస్థ విదేశాంగ విధానాన్ని మరియు మానవతా విలువల పట్ల దాని తిరుగులేని నిబద్ధతను తెలియజేస్తుంది.

ఈ సంక్షోభంపై భారతదేశం యొక్క వైఖరి, అంతర్జాతీయంగా దాని మధ్యవర్తిత్వ సామర్థ్యంపై ఉన్న విశ్వాసాన్ని మరియు ఆశను పెంచింది. ఉదాహరణకు, యుద్ధం ముగిసిన తర్వాత గాజా యొక్క పునర్నిర్మాణ కార్యక్రమాలలో భారతదేశం యొక్క సహకారాన్ని కోరుతున్నట్లు ఇజ్రాయెల్ వంటి దేశం ప్రకటించడం గమనార్హం. అలాగే, ఈ మారణహోమాన్ని ఆపడానికి భారత్ తన దౌత్య శక్తిని ఉపయోగించాలని ఇరాన్ వంటి ప్రాంతీయ దేశాలు అభ్యర్థించాయి. ఈ రెండు విభిన్న పక్షాల నుండి భారత్కు అభ్యర్థనలు రావడం, ఈ ప్రాంతీయ మరియు సున్నితమైన భౌగోళిక రాజకీయ సంఘర్షణలలో కూడా, భారతదేశం ఒక నిష్పక్షపాత, నిర్మాణాత్మక పాత్రను పోషించగలదని ప్రపంచం ఎంతగా విశ్వసిస్తోందో స్పష్టం చేస్తుంది. ఈ సంఘటన,భారతదేశం తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూనే, ప్రపంచ క్షేమం (విశ్వశ్రేయస్సు) కోసం కృషి చేస్తుందని, మరియు ప్రపంచంలో శాంతి, న్యాయం కోసం గొంతుకగా నిలబడేందుకు సిద్ధంగా ఉందని బలంగా చాటింది.

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న భౌగోళిక రాజకీయ అనిశ్చితి, ఆర్థిక ఒడుదొడుకుల నేపథ్యంలో, భారతదేశం తన వైఖరి మరియు చర్యల ద్వారా ఆశావాదం మరియు సానుకూలత యొక్క ఒక బలమైన సందేశాన్ని అంతర్జాతీయ సమాజానికి అందిస్తోంది. గత కొద్ది నెలల్లో చోటుచేసుకున్న వరుస కీలక పరిణామాలు, భారత్ కేవలం తన జాతీయ ప్రయోజనాలకే కాక, మరింత స్థిరమైన, సహకారపూరితమైన ప్రపంచ క్రమాన్ని నిర్మించడంలో క్రియాశీల పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేస్తున్నాయి. ఈ పరిణామాలు భారత్ యొక్క పరిపక్వత మరియు విశ్వసనీయతను బహుముఖంగా చాటుతున్నాయి.

భారతదేశం తాజాగా కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న సంరక్షణవాదం ధోరణులకు ప్రత్యామ్నాయంగా, ఉదారవాద వాణిజ్యం యొక్క శక్తిని నిరూపించింది. ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఉత్పత్తులకు విదేశీ మార్కెట్లలో అసాధారణమైన పన్ను రహిత ప్రవేశం లభించడం, దేశంలోని చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మరియు ప్రధాన ఎగుమతి రంగాలకు కొత్త ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ చర్య, ఆర్థిక సహకారం మరియు పరస్పర వృద్ధి ద్వారానే అంతర్జాతీయ ఆర్థిక స్థిరత్వం సాధ్యమని నిరూపిస్తోంది. భారతదేశం తీసుకున్న ఈ చారిత్రక ఆర్థిక నిర్ణయం, ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యాలను నిర్దేశించడమే కాక, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో విశ్వసనీయ ఆర్థిక కేంద్రంగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకునే దిశగా ప్రపంచానికి ఆశను కల్పించింది.

పైన పేర్కొన్న ఆర్థిక, దౌత్య విజయాలతో పాటు, గాజా వంటి సంక్లిష్ట సంఘర్షణల్లో భారత్ అనుసరించిన వైఖరి, ప్రపంచానికి దాని నైతిక నాయకత్వాన్ని ప్రదర్శించింది. యుద్ధంలో అమాయక పౌరులు ఎదుర్కొంటున్న కష్టాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, తక్షణమే శాంతి మరియు మానవతా సహాయం అందించాలని భారత్ పదేపదే పిలుపునిచ్చింది. ఈ వైఖరి, సంఘర్షణలో ఉన్న విభిన్న పక్షాల నుండి కూడా భారత్ యొక్క నిష్పక్షపాత మధ్యవర్తిత్వ సామర్థ్యంపై విశ్వాసాన్ని పెంచింది. పునర్నిర్మాణం మరియు శాంతి స్థాపనలో భారత్ యొక్క సహాయాన్ని కోరడం, ప్రపంచం భారత్ను ఒక నిర్మాణాత్మక శక్తిగా చూస్తోందనడానికి నిదర్శనం. ఈ చర్య, ప్రపంచంలో శక్తి రాజకీయాల కంటే మానవతా విలువలు మరియు దౌత్యం అనేది చివరి ఆశగా నిలవాలని సందేశం ఇస్తుంది.

ఈ నాలుగు విభిన్న పరిణామాలు - ఆర్థిక విస్తరణ, దౌత్య గుర్తింపు, వ్యూహాత్మక సమతుల్యత మరియు నైతిక వైఖరి - భారతదేశం కేవలం ఎదుగుతున్న శక్తిగా కాక, ప్రపంచాన్ని సానుకూలత మరియు ఆశ వైపు నడిపించగల ఒక నాయకత్వ శక్తిగా రూపాంతరం చెందుతోందని నిరూపిస్తున్నాయి. ఈ బహుముఖ పాత్ర, రాబోయే తరాలకు మరింత శాంతియుతమైన, సమృద్ధికరమైన మరియు సమతుల్యమైన ప్రపంచాన్ని అందించే దిశగా ఆశావహ దృక్పథాన్ని అందిస్తోంది.

# 'ట్రంప్ సుంకాలు - భారత్‌పై ప్రభావం'

- ప్రపంచ దేశాలకు ఆర్థిక నీతి సూత్రాలు వల్లిస్తున్న అమెరికా
- ఆర్థికంగా తీవ్రమైన గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న అగ్రరాజ్యం
- పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థిక సంక్షోభాలు సహజమే
- అనూహ్య పరిస్థితులలో అమెరికా ఆర్థిక వ్యవస్థ షట్ డౌన్
- అధ్యక్షుడి నిర్ణయాలపై ప్రజల నుండి కూడా తీవ్ర వ్యతిరేకత

**వి.వి.కే.సురేష్**
**9440345850**

'స్వేచ్ఛా వాణిజ్యం' పేరుతో ప్రపంచదేశాలకు ఆర్థిక నీతి సూత్రాలువల్లించిన అమెరికా ఆర్థికంగా తీవ్రమైన గడ్డు పరిస్థితులను ఎదుర్కుంటోంది. అమెరికా అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన తర్వాత డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై భారీ సుంకాలతో ఏకపక్ష వాణిజ్య యుద్ధానికి (ట్రేడ్ వార్) తలపడ్డాడు. 2008లో ప్రారంభమైన అమెరికన్ ఆర్థిక సంక్షోభం నేటికీ కొనసాగుతోంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థిక సంక్షోభాలు సహజ సిద్ధమని ఎన్నోసార్లురుజువైంది. సంక్షోభాల ప్రభావానికి ప్రధానంగా గురయ్యేది సామాన్య ప్రజలే, సంపన్నులు కాదు. ఒక వైపు లాభాపేక్ష, దురాశ మరో వైపు తీవ్ర స్థాయి యాంత్రీకరణ, ఉపాధి కొరత వంటి కోట్లాది మంది ప్రజల జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. తాజాగా అమెరికా ఆర్థిక వ్యవస్థ షట్ డౌన్ కు గురైంది. ప్రభుత్వ నిధుల విడుదల ఆగిపోయింది. ఫలితంగా ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోయి అక్కడి ఆర్థిక వ్యవస్థ చిక్కుల్లో పడింది. గత కొన్ని నెలలుగా ప్రపంచ దేశాలపై సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ అనేక ప్రకటనలు చేశాడు. అమెరికా అగ్రవాదానికి, పెత్తనానికి సవాళ్లు ఎదురయ్యాయి. డాలర్ ఆధిపత్యాన్ని కాపాడుకునేందుకు ట్రంప్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. చైనా, బ్రెజిల్, ఇరాన్ వంటి కొన్ని దేశాలు వెంటనే ధీటుగా స్పందించాయి. ఏకపక్షంగా సుంకాలు విధించడాన్ని అమెరికన్ ఫెడరల్ కోర్టు కూడ తప్పు పట్టింది. ట్రంప్ తీసుకున్న పలు ఏకపక్ష నిర్ణయాల పట్ల అమెరికా ప్రజల నుండి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. భారత్ తమపై అత్యధిక శాతం టారిఫ్ లు విధిస్తోందని, రష్యా నుండి చమురు దిగుమతులను వెంటనే నిలిపివేయాలని, లేకుంటే మరో 25 శాతం అదనపు సుంకాలు విధిస్తామని, అసలు రష్యా - ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధానికి భారత్, చైనాలే కారణమని ఇలా అనేక ఆరోపణలు ట్రంప్ భారత్ పై వరుసగా చేస్తూనే ఉన్నాడు. వివిధ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు సవ్యంగా జరిగేలా చూసేందుకుగాను గాట్ స్థానంలో 1995లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.ఓ) ఏర్పడిన విషయాన్ని మనం గుర్తు చేసుకోవాలి. ప్రపంచ వాణిజ్య సంస్థ ఉనికి కూడా నేడు ప్రశ్నార్థకంగా మారిపోయింది.

మన దేశంపై ట్రంప్ మొత్తం 50 శాతం దిగుమతి సుంకాలు విధించడంతో వాణిజ్యం లో తీవ్ర ప్రతిష్టంభన నెలకొంది. మరోవైపు అమెరికా, భారత్ ల మధ్య వాణిజ్య ఒప్పందం ఇంకా ఖరారు కాలేదు. చర్చలు కొనసాగుతున్నాయి. అయితే భారత్ కు పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ వంటి వ్యవసాయోత్పత్తులు, పాలపొడి వంటి ఇతర ఉత్పత్తులు పెద్ద ఎత్తున ఎగుమతి చేయాలని, 140 కోట్లకు పైగా జనాభా కల్గిన ఇండియాలోని భారీ మార్కెట్ ను చేజిక్కించుకోవాలని అమెరికా తహతహలాడుతోంది. అందుకు గాను సరళమైన సుంకాలతో తమకు అనుమతి ఇవ్వాలని కొన్ని దశాబ్దాలుగా అమెరికా మన దేశంపై ఒత్తిడి చేస్తోంది. మన ప్రభుత్వం తలొగ్గితే దేశీయ చిన్న, సన్నకారు రైతులు, పాడి రైతుల జీవితాలపై తీవ్ర దుష్ప్రభావం పడుతుంది. భారత్ ను ఆర్థికంగా దెబ్బతీయడానికి అమెరికా 50 శాతం సుంకాలు విధించడంతో జౌళి వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, వజ్రాలు, స్వర్ణాభరణాలు, పాదరక్షలు, సుగంధ ద్రవ్యాలు, రబ్బర్, రొయ్యలు, చేపలు, ఇతర మత్స్య సంపదతో సహా వీటన్నిటి ఉత్పత్తిలో భాగస్వాములైన కొన్ని లక్షల మందిపై తీవ్ర ప్రభావం పడుతుంది. ట్రంప్ సుంకాల దెబ్బకు పెద్ద ఎత్తున ఎగుమతులు ఆగిపోతున్నాయి. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా అభివృద్ధి చేస్తానని, తయారీ రంగంలో దేశాన్ని మేటిగా నిలుపుతానని, అన్నింటా అమెరికాయే ఫస్ట్ అని నినదిస్తూ, శ్వేతజాతి దురహంకారాన్ని రెచ్చగొట్టి రెండో దఫా అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ పెట్రేగిపోతున్నాడు. భారత్ పైనే గాక బ్రెజిల్, అర్జెంటీనా, మెక్సికో, కెనడా తదితర దేశాలపై భారీ సుంకాలు విధించి అమెరికా మళ్లీ సామ్రాజ్యవాద పెత్తనాన్ని, ప్రాబల్యాన్ని పెంచుకోవడానికి చేస్తున్న యత్నాలు అంతర్జాతీయ వ్యవస్థలను అతలాకుతలం చేస్తున్నాయి. అమెరికాలో విడుదలయ్యే మన సినిమాలపైన 100 శాతం, ఫార్మాకు సంబంధించి బ్రాండెడ్ ఔషధాలపై 100 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే మన దేశం ఎక్కువగా జనరిక్ మందులను ఎగుమతి చేస్తుండటం వల్ల ప్రస్తుతానికి పెద్ద ప్రమాదం తప్పింది. అలాగే మన కలపపై 10 శాతం, ఫర్నిచర్ పై 25 శాతం సుంకాలు మోపుతామని చెప్పారు. అమెరికా జారీ చేసే హెచ్1బి వీసాలపై ట్రంప్ ఎన్నో ఆంక్షలు విధించారు. అన్ని రంగాల సంస్థలు కృత్రిమ మేధ (ఏ.ఐ) సాంకేతికతను వినియోగించడంపైన దృష్టి సారించాయి. ఐ.టి రంగ నిపుణులకు ఇది పెద్ద పిడుగు లాంటి వార్త. హెచ్ 1బి వీసాల సహాయంతో అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా వంటి పలు ఐ.టి కంపెనీలు ఉద్యోగ నియామకాలు చేస్తాయి. సుమారు 70 శాతం మంది భారతీయులే ఉంటారు. ఇప్పుడు కొత్త దరఖాస్తుదారులు లక్ష డాలర్ల రుసుం చెల్లించాల్సి ఉంటుంది. గత సంవత్సర కాలంలో హెచ్ 1బి వీసాల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం గమనార్హం. ట్రంప్ నిలకడలేని నిర్ణయాల వల్ల అనేకమంది యువత భవిష్యత్ అగమ్యగోచరంగా వుంది. హెచ్-1 బీ వీసా దరఖాస్తుల ఫీజు పెంపుదలకు వ్యతిరేకంగా పలు సంస్థలు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు అమెరికాలోని న్యాయస్థానంలో ఇటీవల దావా దాఖలు చేయడం జరిగింది.

ఏ దేశంతోనైనా వాణిజ్యపరమైన సంబంధాలు, ఒప్పందాలు పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికగానే జరగాలి. ట్రంప్ నిర్ణయాలు అమెరికాకు నష్టం కలిగిస్తాయని ఆయుధ తదితర పరిశ్రమ వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయటంతో పెంటగన్ సూచనపై కంపెనీలు తమకు అవసరమైన నిపుణులను




ఉద్యోగాలలోకి తీసుకోవచ్చునని మినహాయింపు ఇవ్వడం కొంత మేరకు ఊరట కలిగించేదే. భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఖరారయితే, అది ఎంత వరకూ మన దేశ ప్రయోజనాలను కాపాడేలా ఉంటుందో చూడాలి. స్వతంత్రమైన విదేశాంగ, వాణిజ్య విధానాలను భారత్ గతంలో అనుసరించేది. కానీ గత పన్నెండు సంవత్సరాలుగా మన ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశీ విధానాల్లో వచ్చిన పెను మార్పులు మన స్వతంత్రతను దెబ్బతీస్తున్నాయి.

ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో మన ప్రభుత్వ ఆలోచనలు, ఇప్పుడు అనుసరిస్తున్న విధానాలు వెంటనే మారకపోతే దేశానికి తీవ్ర నష్టం జరుగుతుందని గ్రహించాలి. ట్రంప్ సుంకాల వల్ల మన జిడిపి వృద్ధిరేటు తగ్గిపోయే పరిస్థితి ఉంటుందని ఆర్థిక వేత్తలు విశ్లేషిస్తున్నారు. అందువల్ల మన ఎగుమతులను ప్రోత్సహించేందుకు గట్టి చర్యలు తీసుకోవాలి. దిగుమతులపై నియంత్రణలు అవసరం. స్థానికంగా మన తయారీ రంగాన్ని అభివృద్ధి చేయాలి. పలు రాయితీలను కల్పించాలి. కోట్లాది మంది చేసే విలువైన శ్రమను గౌరవించి వారి శ్రమకు తగ్గ ఫలితం దక్కేలా చూడాలి. ఉపాధి అవకాశాలను పెద్ద ఎత్తున పెంచాలి. ముఖ్యంగా ప్రజల కొనుగోలుశక్తిని పెంచే చర్యలు తీసుకోవాలి. 2017 నుండి అమలుచేయబడుతున్న జి.ఎస్.టి వల్ల ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడింది. ప్రజల ఆదాయాలను ఇంతకాలం కొల్లగొట్టారు. ప్రజల నుండి వ్యక్తమైన తీవ్ర వ్యతిరేకత, గృహ వినియోగం దిగజారడం వల్ల ప్రభుత్వం దిగివచ్చి జి.ఎస్.టి శ్లాబుల్లో కొన్ని మార్పులు చేసింది. మన వ్యవసాయం, పాడి పరిశ్రమలను కాపాడి, స్థిరమైన ఆదాయాలు వారికి దక్కేలా చట్టాలు చేయాలి. వివిధ రంగాల్లో ప్రభుత్వ వ్యయం పెరగాలి. ఇటువంటి నిర్దిష్ట చర్యలను చేపట్టడం ద్వారా మన దేశ ఆర్థిక వ్యవస్థను, ప్రజల ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించుకోగలం. స్వదేశీ, స్వదేశీ అంటూ కేవలం నినాదాలు చేయడం కాకుండా అందుకు సంబంధించిన ఆచరణాత్మక విధానాలను రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేయాలి.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి**

**మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# టాటా ప్రీమా ఇ.55ఎస్ ఎలక్ట్రిక్ ట్రక్కులు ప్రారంభం



టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ తన ఆధునికమైన శూన్య ఉద్గార (జీరో ఎమిషన్) ట్రక్ మోడల్ ప్రీమా ఇ.55ఎస్ ను ఎంవీరో వీల్స్ మొబిలిటీ సంస్థకు అందించింది. మొదటి విడత ట్రక్కులను రాజస్థాన్‌లోని చిత్తోర్గఢ్‌లో అప్పగించారు. ఈ ట్రక్కులు ఖనిజాలు, ధాతువుల రవాణా కోసం వినియోగించబడతాయి. పర్యావరణ హితమైన లాజిస్టిక్స్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎంవీరో సంస్థ ఈ వాహనాలను తమ బృందంలో చేర్చింది.

ప్రీమా ఇ.55ఎస్ ఆధునిక విద్యుత్ శక్తితో నడిచే ట్రక్, దీన్ని ప్రత్యేకంగా టాటా మోటార్స్ అభివృద్ధి చేసింది. దీని ఒకే ఒక్క ఛార్జ్‌తో 350 కిలోమీటర్ల దూరం ప్రయాణించగల సామర్థ్యం ఉంది.

3-స్పీడ్ ఆటో షిఫ్ట్ ట్రాన్స్‌మిషన్, రెజెనరేటివ్ బ్రేకింగ్, డ్యూయల్ గన్ ఫాస్ట్ ఛార్జింగ్ వంటి ఆధునిక సాంకేతికతలు ఇందులో ఉన్నాయి. డ్రైవర్ భద్రత కోసం లేన్ డిపార్చర్ వార్నింగ్, టైర్ ప్రెజర్ మానిటరింగ్, క్రూయిజ్ కంట్రోల్, డ్రైవర్ మానిటరింగ్ వంటి ఫీచర్లు అందించబడ్డాయి.

ఈ వాహనాలతో, ఎంవీరో వీల్స్ మొబిలిటీ తమ ఆపరేషన్లను డికార్బనైజ్ చేయడమే కాకుండా, తమ ఖాతాదారుల నెట్ జీరో లక్ష్యాలను చేరుకునేందుకు సహాయపడుతోంది.

టాటా మోటార్స్ తమ పర్యావరణ హిత టెక్నాలజీ పరిష్కారాల ద్వారా దేశంలోని ఫ్రెయిట్ రంగాన్ని గ్రీన్ మార్గంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. వినియోగదారులకు మెరుగైన అనుభవం అందించాలనే దృక్పథంతో టాటా కంపెనీ పని చేస్తోంది.

టాటా మోటార్స్ ఎలక్ట్రిక్, సిఎన్‌జి, ఎల్ఎన్‌జి, హైడ్రోజన్ వంటి ప్రత్యామ్నాయ ఇంధన వాహనాల అభివృద్ధిలో ముందంజలో ఉంది.

వారి సంపూర్ణ సేవ 2.0 మోడల్ ద్వారా వాహన నిర్వహణ సేవలు, అత్యంత విశాలమైన 3200కి పైగా సర్వీస్ కేంద్రాలతో 24/7 సపోర్ట్ కూడా అందిస్తోంది. త్వరలో కంపెనీ పేరు టాటా మోటార్స్ లిమిటెడ్గా మారబోతోంది మరియు భారత స్టాక్ మార్కెట్లలో షేర్లు లిస్ట్ అవుతాయి.

## గడ్చిరోలిలో ట్రాక్టర్ నైపుణ్య కేంద్రం ప్రారంభం



గడ్చిరోలి లో మహీంద్రా ట్రాక్టర్స్ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కేంద్రం ప్రభుత్వ ఐటీఐ, వ్యాసంగ విద్యా శాఖ, మహారాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంఘంతో కలిసి ఏర్పాటు చేయబడింది. గ్రామీణ యువతకు ట్రాక్టర్ మరియు వ్యవసాయ యంత్రాలపై ఆధునిక శిక్షణ, చేతి అనుభవం కల్పించడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంచడమే లక్ష్యం. శిక్షణ అనంతరం ఉద్యోగావకాశాలు, తయారీ కర్మాగారాలు, డీలర్‌షిప్‌లు వంటి విభాగాలలో లభించనున్నాయి. ఇది గ్రామీణ అభివృద్ధికి, నైపుణ్యాల పెంపుదలకు దోహదం చేయనుంది.

## సౌరశక్తి విస్తరణకు అంతర్జాతీయ మైత్రి సమ్మేళనం



భారతదేశంలో అక్టోబర్ 27-30 తేదీలలో నిర్వహించబడే అంతర్జాతీయ సౌరశక్తి సంఘం (ఐఎస్ఎ) యమోజన సమావేశం, సౌరశక్తి విస్తరణలో గ్లోబల్ సౌత్ దేశాల మధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. భారతదేశం తన సుదీర్ఘ నూతన మరియు పునరుత్పాదక విద్యుత్ లక్ష్యాలను ముందుగానే చేరుకుని, 125 గిగావాట్ల సౌరశక్తి సామర్థ్యంతో ప్రపంచంలో మూడవ స్థానం పొందింది. ఈ సమావేశంలో ఆఫ్రికా, చిన్న ద్వీప దేశాలు, ఆహ్వానిత ప్రాంతాల ప్రత్యేక సహకార కార్యక్రమాలు, గ్రీన్ హైడ్రోజన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతలపై చర్చలు జరగనున్నాయి. ఐఎస్ఎ గ్లోబల్ సామర్థ్య కేంద్రం, డిజిటలైజేషన్, ప్రాదేశిక సంభంధాలు, మరియు సాంకేతిక విధానాలపై దృష్టి పెట్టి, సౌరశక్తిని మరింత సమగ్ర, సురక్షిత, ప్రజలకి చేరువయ్యేలా చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

## కార్తిక్ లైవ్: 11 నగరాల్లో సింగర్-కంపోజర్ కాన్సర్ట్




ప్రసిద్ధ గాయకుడు మరియు సాహిత్య రచయిత కార్తిక్ దక్షిణ భారతదేశంలో 11 నగరాల్లో 'కార్తిక్ లైవ్' టూర్ ప్రారంభిస్తున్నారు. ఈ టూర్‌లో తిరుపతి, వరంగల్, విజయవాడ, బెంగళూరు, చెన్నై వంటి ప్రముఖ నగరాలు ఉంటాయి. ఆయన 8,000 కి పైగా పాటలతో పలు భారతీయ భాషల్లో సంగీతాన్ని అందించిన కర్తిక్, తన హిట్ సాంగ్స్‌తో అభిమానులను మంత్రముగ్ధుల చేస్తారు. ఈ లైవ్ ప్రదర్శనలు ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా నిర్వహించబడతాయి మరియు టికెట్లను బుక్‌మైషో ద్వారా కొనుగోలు చేయవచ్చు. సంగీత ప్రియులకు మరచిపోలేని అనుభవాన్ని ఇస్తున్న ఈ టూర్, అభిమానులకు వారి ప్రాంతాల్లోనే కార్తిక్ గాత్రాన్ని సన్నిహితంగా ఆస్వాదించే అవకాశాన్ని కల్పిస్తోంది.

## ఆంధ్రప్రదేశ్‌లో అమేజాన్ ఫెస్టివల్: శక్తివంతమైన డిమాండ్

ఆంధ్రప్రదేశ్‌లో అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025 విజయవంతంగా ముగియ-ుబోతుంది, ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్టణం వంటి నగరాల్లో వినియోగదారుల నుంచి భారీ డిమాండ్ ఉంది. కిచెన్ ఉపకరణాలు 150% పెరిగి, ప్రీమియం టీవీలు 70% వృద్ధి, ప్రెషియస్ జ్యువెలరీ డిమాండ్ 2 రెట్లు పెరిగింది. ఫ్యాషన్, బ్యూటీ, హోమ్ అప్‌గ్రేడ్స్, పోషకాహార వస్తువుల కొనుగోళ్లు భారీగా పెరిగాయి. అమేజాన్ పే, యుపిఐ, క్రెడిట్ కార్డులపై ప్రత్యేక డిస్కౌంట్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. స్థానిక చిన్న, మధ్య తరహా వ్యాపారాలు కూడా ఈ పండుగ షాపింగ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిపించాయి, ఇది ఆన్‌లైన్ మార్కెట్లో స్థానికాభివృద్ధి, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తున్నది.

### క్రితి సానన్‌తో క్యాంపస్ షూస్ 'యూ గో, గర్ల్!' శక్తివంతమైన సందేశం




క్యాంపస్ యాక్టీవ్వేర్ తన 'యూ గో, గర్ల్!' ప్రచార రెండో విడతను నేషనల్ అవార్డు విజేత క్రితి సానన్‌తో ప్రారంభించింది. ఈ ప్రచారం మహిళలు తమపై తగిలే సమాజపు ముద్రలను త్రోసికొట్టుతూ, తాము ఎన్నుకున్న మార్గంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడాన్ని ప్రేరేపిస్తోంది. ప్రచార చిత్రంలో క్రితి ు "టూ అంబిషస్", "డ్రామా క్వీన్" వంటి లేబుళ్లను తుడిచిపెడుతూ ు తనదైన ధైర్యంతో అడుగులు వేస్తూ కనిపిస్తుంది. చివర్లో ఆమె ఉత్సాహంగా "చాలా బాగున్నాయి ఈ షూస్" అంటూ చెప్పడం ద్వారా స్వతంత్ర భావనను వ్యక్తపరుస్తుంది. వ్యక్తిత్వాన్ని, స్వేచ్ఛను, మానసిక ధైర్యాన్ని ప్రధానంగా చూపించిన ఈ ప్రచారం టీవీ, డిజిటల్, ప్రింట్, బాహ్య ప్రకటనల వేదికలపై విస్తృతంగా ప్రజలకు చేరనుంది.

### ఫ్యాబిండియా స్వర్ణిమ్ 2025: దీపావళి శైలికి సంప్రదాయానికి మేళవింపు



ఈ దీపావళికి, ఫ్యాబిండియా తన "స్వర్ణిమ్ 2025" కలెక్షన్‌తో శుభాకాంక్షల వెలుగును, సంప్రదాయ శైలిని కొత్తగా సంబరించేందుకు సిద్ధమైంది. గాఢమైన ఊదా, నీలం షేడ్లతో రూపొందించిన ఈ కలెక్షన్ భారతీయ చేతివృత్తి కౌశల్యాన్ని ఆధునిక డిజైన్‌తో సమన్వయం చేస్తుంది. ఈ ప్రత్యేకంగా రూపొందించిన కలెక్షన్‌లో మహిళల కోసం పట్టుచీరలు, అద్దకాలు, పురుషుల కోసం ఆధునిక కట్లలో కుర్తాలు, జాకెట్లు, పిల్లల కోసం స్కర్ట్ సెట్లు, ధోతి-కుర్తా లాంటి అందమైన దుస్తులు లభించనున్నాయి. శ్రద్ధతో తయారైన పాదరక్షలు, బ్యాగులు, ఆభరణాలు కూడా ఈ ఉత్సవపు రూపాన్ని పూర్తి చేస్తాయి. ఫ్యాబహోమ్ శ్రేణిలో భాగంగా దీపాలు, మెరిసే దిండు కవర్లు, కంచు తాళాలు లాంటి హోమ్ డెకర్ ఉత్పత్తులు మీ ఇంటికి దీపావళి వెలుగు నింపుతాయి. ఫ్యాబిండియా స్టోర్లు లేదా వారి వెబ్‌సైట్ ద్వారా ఈ కలెక్షన్‌ను కొనుగోలు చేయొచ్చు. ఈ దీపావళి, మీ జీవితానికి సంప్రదాయంతో కలిసిన శైలిని జోడించండి!

## జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 గ్రాండ్ వేడుక




హైదరాబాద్‌లో జీ తెలుగు ఛానల్ రెండు దశాబ్దాల విజయ ప్రయాణాన్ని పురస్కరించుకొని లిలిజీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025లిలిను అత్యంత ఘనంగా నిర్వహించబోతుంది. ఈ వేడుకలు అక్టోబర్ 10న సాయంత్రం 5 గంటలకు రెడ్ కార్పెట్ పార్ట్-1తో ప్రారంభమై, అక్టోబర్ 11న అదే సమయానికి అవార్డ్స్ పార్ట్-1తో కొనసాగుతాయి. "వసుధైవ కుటుంబం" అనే థీమ్‌తో జరుగుతున్న ఈ వేడుకలో ప్రముఖుల సందడి, వినోదాత్మక ప్రదర్శనలు, భావోద్వేగ ఘట్టాలు, పాత జ్ఞాపకాలతో కూడిన ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి. ప్రదీప్ మాచిరాజు, శ్రీముఖి లు ఈ వేడుకకు యజమాన్య నిర్వహణ చేస్తుండగా, నటుడు శ్రీకాంత్ తన జీవిత భాగస్వామి ఊహతో కలిసి ప్రత్యేక కార్యక్రమంలో కనిపించనున్నారు. అలీ%-%ఇంద్రజలు కలిసి తమ పాత హిట్ పాటను ప్రదర్శిస్తూ ఈ వేడుకకు ముగింపు ఇస్తారు. ఇది కేవలం అవార్డుల వేడుక మాత్రమే కాకుండా, జీ తెలుగు ప్రేక్షకులతో ఉన్న కుటుంబ బంధాన్ని ప్రతిబింబించే ఒక ఉత్సవం. ఈ వేడుకల్లో నటుడు శ్రీకాంత్ కళ్ళకు గంతలు కట్టుకుని తన నిజ జీవిత భార్య ఊహాతో సహా తోటి హీరోయిన్ల మధ్య తన సౌందర్య లహరి కోసం వెతుకుతున్నాడు. ఆకర్షణకు తోడుగా, నటీమణులు ఈ జంటకు వివాహ బహుమతులు అందజేస్తారు, ఆ తర్వాత శ్రీకాంత్ 90ల నాటి ప్రఖ్యాత హీరోయిన్లు లయ, లైలా, ఇంద్రజ, రాశి మరియు ఇతరులతో కలిసి చేసిన ఉల్లాసమైన నృత్యం జరుగుతుంది. ఆ రాత్రి అలీ మరియు ఇంద్రజ ప్రత్యేక ప్రదర్శనతో ముగుస్తుంది, వారు తమ ఎవర్‌గ్రీన్ హిట్ "నీ జీన్సు పంతు చూసి బుల్లెమ్మో"ను పునఃసృష్టిస్తారు, నోస్టాల్జియాను వినోదంతో మిళితం చేస్తారు.

## లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు..

### సెన్సెక్స్ 320 పాయింట్లు నిఫ్టీ 106 పాయింట్ల లాభం-రూపాయి విలువ విలువ డాలర్‌తో పోలిస్తే 88.80



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. లోహ రంగంలో క్షీణత నమోదవగా.. ఆటో, కన్జూమర్ డ్యూరబుల్స్, పీఎస్‌యూ బ్యాంకులు, రియాల్టీ, ఫార్మా రంగాల్లో వృద్ధి కనిపించింది. సెన్సెక్స్ 320 పాయింట్లకు పైగా పెరగ్గా.. నిఫ్టీ 106 పాయింట్ల మేర వృద్ధి నమోదు చేసింది. ఉదయం 82,075.45 (క్రితం ముగింపు 82,172.10) వద్ద ప్రారంభమైన సూచీ ఒక దశలో 82,072.93 కనిష్ఠానికి పడిపోయింది.

ఆ తర్వాత ఇంట్రాడేలో 328.72 పాయింట్లు పెరిగి 82,500.82 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 106.60 పాయింట్లు పెరిగి 25,288.40కి చేరింది. రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 88.80 వద్ద ఉంది. నిఫ్టీ సూచీలో సిప్లా, ఎస్‌బీఐ, మారుతీ సుజుకీ, డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్, అదానీ పోర్ట్స్ షేర్లు లాభాలు నమోదు చేశాయి. టాటా స్టీల్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, టెక్ మహీంద్రా, జేఎస్‌డబ్ల్యూ షేర్లు నష్టాల్లో ముగిశాయి.

## కియా ఇండియా కారెన్స్ క్లావిస్ కొత్త ట్రిమ్ 6-సీటర్ వెరియంట్లతో విస్తరణ



కియా ఇండియా తన పాప్యులర్ కారెన్స్ క్లావిస్ ఎంపివి లైనప్ ను విస్తరించి, కొత్త హెచ్‌టిఎక్స్(ఓ) ఫీచర్-రిచ్ ట్రిమ్ మరియు 6-సీటర్ వెరియంట్లను ప్రవేశపెట్టింది. హెచ్‌టిఎక్స్(ఓ) ట్రిమ్ లో బోస్ ప్రీమియం సౌండ్ సిస్టమ్, డ్రైవ్ మోడ్ సెలెక్ట్, స్మార్ట్ కీ రిమోట్ ఇంజిన్ స్టార్ట్, ఎలక్ట్రిక్ పార్కింగ్ బ్రేక్ వంటి ఆధునిక ఫీచర్లు ఉంటాయి. 6-సీటర్ వెరియంట్లు హెచ్‌టికెం (జి 1.5 టి 7 డిసిటి %ఔ% డి 1.5 6 ఎటి), హెచ్‌టికెం(ఓ) (జి 1.5 టి 7 డిసిటి) మరియు హెచ్‌టిఎక్స్(ఓ) ట్రిమ్‌లలో అందుబాటులో ఉన్నాయి. కారెన్స్ క్లావిస్‌లో లెవెల్ 2 అడాస్, ఆరు ఎయిర్‌బ్యాగ్స్, హిల్-స్టార్ట్ అసిస్ట్, కియా కనెక్ట్ వంటి సేఫ్టీ, సౌకర్యాల సమాహారం ఉంది. ఈ విస్తరణతో కియా వినియోగదారులకు మరింత ఎంపికలు, ఆధునిక సాంకేతికతతో నిండి, సౌకర్యవంతమైన, కుటుంబానుకూల వాహనం అందజేయడం లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త ట్రిమ్ 13 అక్టోబర్ 2025 నుండి భారత్‌లో కియా షోరూంలలో లభ్యం కానుంది.

## రోల్స్ రాయిస్ భారతీయ నావికాశక్తి కోసం ఆధునిక పవర్ పరిజ్ఞానం ప్రదర్శన



యునైటెడ్ కింగ్‌డమ్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్ (సి.ఎస్.జి.) భారతదేశం సందర్శన సందర్భంగా, రోల్స్-రోయ్స్ తమ ఆధునిక సముద్రపరిస్థితి శక్తి మరియు ప్రొపల్షన్ సాంకేతికతను ప్రదర్శించింది. హెచ్ఎంఎస్ ప్రిన్స్ ఆఫ్ వేల్స్ దండం రోల్స్-రోయ్స్ ఎంటి30 గ్యాస్ టర్బైన్ ఆధారంగా పనిచేస్తుంది, ఇది సమకాలీన నావిక శక్తి వ్యవస్థలకు మాదిరిగానే నిలిచింది. ఈ గ్యాస్ టర్బైన్లు 36 మెగావాట్ల శక్తిని ఉత్పత్తి చేసి, నాలుగు డీజిల్ జనరేటర్లతో కలిసి 109 మెగావాట్ల శక్తిని అందిస్తాయి, ఇది ఒక చిన్న పట్టణానికి సరిపడుతుంది. ఈ సాంకేతికత వల్ల నావిక యాన్వయనంలో వేటకట్టుగా, విశ్వసనీయతతో కూడిన పరిష్కారాలు వచ్చాయి. రోల్స్-రోయ్స్ భారతీయ నావికాశక్తి ఆధునీకరణకు తమ అనుభవం, నైపుణ్యంతో మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. భారతదేశంలో వారి 90 సంవత్సరాల వారసత్వం, స్థానిక భాగస్వామ్యాలు, ప్రతిభావంతులైన ఇంజినీర్ల బలమైన జట్టు, డిజిటల్ పరిష్కారాలు మరియు సేవా సామర్థ్యాలతో మిశ్రమంగా కొనసాగుతోంది. రోల్స్-రోయ్స్ ఎంటి30 వంటి ఆధునిక సాంకేతికతతో భారత నావిక దళానికి మరింత శక్తివంతమైన, మన్నికైన మరియు భవిష్యత్తుకు తగిన నావిక సామర్థ్యాలు అందించగలుగుతుందని వారు తెలిపాయి. ఇంకా, హైబ్రిడ్-ఎలక్ట్రిక్ సిస్టమ్స్ పై వారి నైపుణ్యం ద్వారా భారతదేశ తొలి ఎలక్ట్రిక్ యుద్ధ నౌక రూపకల్పనలో కూడా సహకారం అందించే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం భారత నౌకాదళం ఆధునీకరణ దిశగా కీలకమ్కెన అడుగుగా నిలుస్తుందని భావిస్తున్నారు.

## ఇండెల్ మనీ సిక్యూర్డ్ ఎన్‌సీడీలు ఆహ్వానం

ఇండెల్ మనీ లిమిటెడ్ ఆరు సార్లు సెక్యూర్డ్, రిడీమ్ అయ్యే ఎన్‌సీడీలను విడుదల చేయనుంది. ఈ ఎన్‌సీడీలు 1,000 రూపాయల ఫేస్ వాల్యూతో ఉంటాయి మరియు అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 28 వరకు జారీ అవుతాయి.

మొత్తం 150 కోట్ల రూపాయల బేస్‌ఇష్యూతో పాటు 150 కోట్ల రూపాయల అధికబిఅభ్యర్థనను తీసుకునే అవకాశం ఉంది, మొత్తం 300 కోట్ల రూపాయల వరకు రిక్రూట్ చేయవచ్చు. ఎన్‌సీడీలు 366 రోజుల నుండి 72 నెలల వరకు వ్యవధి కలిగి ఉంటాయి మరియు అత్యధిక వార్షిక వడ్డీ 12.25%. ఈ నిధులు ప్రధానంగా లోనుదారులకు అప్పుగా ఇవ్వడానికి మరియు అప్పుల చెల్లింపులకు ఉపయోగించబడతాయి. ఇండెల్ మనీ దేశంలోని 366 శాఖల ద్వారా గ్రామీణ, అర్ధ నగర ప్రాంతాల్లో ఆర్థిక సేవల విస్తరణలో ముందడుగు వేస్తుంది.

## ధూమపానం పంటలకే సమాన నిబంధనలు కోరుతున్న రైతులు




దేశవ్యాప్తంగా అనియంత్రితంగా సాగవుతున్న నాన్-ఎఫ్‌సీవీ తంబాకూ వలన రైతులు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారు. విదేశీ సంస్థలు తప్పుడు గ్లోబల్ డిమాండ్ చూపించి అధిక ధరలు వాగ్దానం చేసి రైతులను పెంపకం వైపు మళ్ళించాయి. అయితే తర్వాత వారే మార్కెట్ నుంచి తప్పుకొనడం వల్ల 2025లో రైతులకు సుమారు ₹500 కోట్లు నష్టం జరిగింది. ఈ పరిస్థితుల్లో అన్ని రకాల తంబాకూ పంటలకూ ఒకే విధమైన నియంత్రణ అవసరమని ఢిల్లీలో జరిగిన "అఖిల భారత తంబాకూ రైతు నాయకుల సలహా సమావేశం"లో రైతులు, శాస్త్రవేత్తలు, మరియు అధికారులు అభిప్రాయపడ్డారు. తంబాకూ బోర్డు ఛైర్మన్ యశ్వంత్ కుమార్ నాన్-ఎఫ్‌సీవీ నియంత్రణపై పైలట్ ప్రణాళికను ప్రకటించారు. రైతులు సబ్సిడీలకన్నా స్థిరమైన ధరలు, ప్రణాళికాబద్ధమైన ఉత్పత్తి, పారదర్శక మార్కెట్‌ను కోరుతున్నారు.

ఈ సెమినార్‌లో, పొగాకు బోర్డు ఛైర్మన్ శ్రీ సిహెచ్. యశ్వంత్ కుమార్, నాన్-ఎఫ్‌సివి రెగ్యులేషన్ కోసం ఒక పైలట్ ప్రణాళికను ప్రకటించారు మరియు చట్టపరమైన మరియు సంస్థాగత చట్రం కింద నాన్-ఎఫ్‌సివి పొగాకులను నియంత్రించే యంత్రాంగం కోసం ఒక విధాన రోడ్‌మ్యాప్‌ను ప్రతిపాదించారు. శ్రీ కుమార్ మాట్లాడుతూ, "మా ఎఫ్‌సివి వేలం నమూనా పారదర్శకతలో ప్రపంచ ప్రమాణం. న్యాయమైన ధరలు, ప్రణాళికాబద్ధమైన ఉత్పత్తి మరియు రైతు గౌరవాన్ని నిర్ధారించే నాన్-ఎఫ్‌సివి రెగ్యులేషన్ నమూనాను రూపొందించాల్సిన సమయం ఆసన్నమైంది. దేశంలో ఇటీవల హెచ్‌డిబిఆర్‌జి, రుస్టికా మరియు లాల్ చోపాడియా నాన్-ఎఫ్‌సివి పొగాకు రకాలను అధిక ఉత్పత్తి చేయడం వల్ల 2025లో రైతు సమాజానికి దాదాపు రూ.500 కోట్ల నష్టం వాటిల్లిందని హైలైట్ చేయాలి. సరఫరా మరియు డిమాండ్‌ను పర్యవేక్షించే యంత్రాంగం అటువంటి అధిక ఉత్పత్తి మరియు సంబంధిత నష్టాలను నివారించడానికి సహాయపడి ఉండేది."

## హెడీఎఫ్సీ బ్యాంక్ 'మై బిజినెస్ క్యూఆర్' ఆవిష్కరణ



హెడీఎఫ్సీ బ్యాంక్ 'మై బిజినెస్ క్యూఆర్' ఆవిష్కరణ

హెడీఎఫ్సీ బ్యాంక్, గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో "మై బిజినెస్ క్యూఆర్" పేరుతో దేశంలోనే మొదటి డిజిటల్ స్టోర్‌ఫ్రంట్ క్యూఆర్ ను విడుదల చేసింది. వ్యాపారిపై భాగస్వామ్యంతో రూపొందించిన ఈ సదుపాయం, చిన్న వ్యాపారాలకు డిజిటల్ గుర్తింపు కల్పిస్తూ, చాట్ మరియు క్యూఆర్ పేమెంట్లను కలిపిన వినూత్నమైన ఆన్‌లైన్ వాణిజ్య అనుభవాన్ని అందిస్తుంది. వ్యాపారులు తమ ఉత్పత్తులు, సేవల కోసం డిజిటల్ ప్రొఫైల్ సృష్టించుకొని, కస్టమర్లకు సురక్షితమైన రీతిలో ఆర్డర్ చేయగలిగే విధంగా ఇది పనిచేస్తుంది. గూగుల్ వంటి సెర్చ్ ఇంజన్లలో కనిపించేలా ఇది రూపొందించబడింది. పెద్దగా పెట్టుబడి లేకుండానే డిజిటల్ మార్కెట్లో స్థానాన్ని సంపాదించుకునే అవకాశాన్ని చిన్న వ్యాపారులకు అందించడమే దీని లక్ష్యం. ఈ కార్యక్రమంలో బ్యాంక్ యొక్క తదుపరి స్థాయి యుపిఐ మరియు డిజిటల్ రూపీ ఆధారిత చెల్లింపు పరిష్కారాలను కూడా పరిచయం చేశారు.

## లింక్డ్ఇన్ 'ఓపెన్ టు వర్క్'కు కొత్త ఫీచర్లు



ప్రొఫెషనల్స్‌కు ఇకపై లింక్డ్ఇన్ 'ఓపెన్ టు వర్క్' ఫీచర్‌లో తమ నోటీస్ పీరియడ్ మరియు ఆశించిన వార్షిక జీతం వివరాలు జోడించే సౌకర్యం అందుబాటులో ఉంది. ఇది నియామకదారులకు అభ్యర్థుల అందుబాటుపై స్పష్టతను కల్పించి, అనవసరమైన చర్చలను నివారించేందుకు దోహదపడుతుంది. ఈ సమాచారం పబ్లిక్ కాదు, కేవలం రిక్రూటర్లకే కనిపిస్తుంది. లింక్డ్ఇన్ ఇండియా ప్రతినిధి రుచి ఆనంద్ చెప్పినట్లు, ప్రొఫైల్‌లో సరైన సంకేతాలు ు లేత ఎరుపు, పసుపు, ఆకుపచ్చ ు ఇచ్చినంత మాత్రానే అవకాశాల బాటలో నడక మొదలవుతుంది. సరైన నైపుణ్యాలు, జాబ్ రోల్ స్పష్టత, ప్రొఫైల్ అప్‌డేట్ వంటి అంశాలు రిక్రూటర్ల దృష్టిని ఆకర్షించడంలో కీలకం. కొత్త ఫీచర్లతో అభ్యర్థుల ప్రొఫైల్స్ మరింత విశ్వసనీయంగా మారుతాయని లింక్డ్ఇన్ చెబుతోంది.

## హ్యుందాయ్ 'ఆల్వేస్ అరౌండ్' క్యాంపెయిన్ ప్రారంభం



హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన కస్టమర్ల కోసం ఫెస్టివల్ సీజన్‌లో 'హ్యుందాయ్ ఆల్వేస్ అరౌండ్' అనే ప్రత్యేక ప్రచారాన్ని అక్టోబర్ 12, 2025 (ఆదివారం) న చేపట్టనుంది. ఇది దేశవ్యాప్తంగా ప్రధాన ప్రాంతాలు మరియు హౌసింగ్ సొసైటీల్లో ఏర్పాటు చేయబడుతుంది. ఈ ప్రచారంలో పాత కస్టమర్లకు ఉచిత వాహన తనిఖీ, డిస్కౌంట్లు, మరియు సేవలపై ప్రత్యేక ఆఫర్లు లభిస్తాయి.

కొత్త కస్టమర్లు టెస్ట్ డ్రైవ్‌లు చేయగలరు మరియు హ్యుందాయ్ కార్లను ఒకేచోట అనుభవించవచ్చు. స్క్రాచ్ కార్డులు ద్వారా ₹10,000 విలువైన యాక్సెసరీస్ గెలిచే అవకాశం, ఉచిత కార్ వాష్, 50% వీల్ బ్యాలెన్సింగ్ డిస్కౌంట్ వంటి ఆఫర్లు ఉన్నాయి. ఉత్కృష్టమైన సేవలు, అమ్మకాలతో పాటు ప్రీ-ఒన్డ్ కార్ల విభాగంలో కూడా హ్యుందాయ్ వినియోగదారులకు మెరుగైన అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

## దీపావళికి ఫ్రెడరిక్ కాన్స్టంట్ ప్రత్యేక గిఫ్ట్ వాచ్‌లు



ఈ దీపావళి సందర్భంగా, స్విస్ విలాస వాచ్ బ్రాండ్ ఫ్రెడరిక్ కాన్స్టంట్ పురుషులు మరియు మహిళల కోసం రెండు క్లాసిక్ టైమ్ పీసులను ప్రవేశపెట్టింది ు ఆమెకు హైలైఫ్ లేడీస్ క్వార్ట్జ్, ఆయనకు క్లాసిక్స్ ప్రీమియర్‌లిలి. ఆధునిక స్టైల్‌కి అనుగుణంగా హైలైఫ్ లేడీస్ క్వార్ట్జ్ మోడల్స్ గంటలు, నిమిషాలు, సెకన్లు మరియు డేట్‌ను చూపిస్తాయి. వీటిలో 5 సంవత్సరాల బ్యాటరీ లైఫ్ ఉండగా, మార్పు చేయగల రబ్బర్ స్ట్రాప్ కూడా అందించబడుతుంది. క్లాసిక్స్ ప్రీమియర్ వాచ్ 38.5 మిమీ కేసుతో, క్లాసిక్ డయల్ డిజైన్ మరియు 68 గంటల పవర్ రిజర్వ్‌తో అద్భుతమైన టైంకీపింగ్‌ను అందిస్తుంది. దీపావళి పునఃప్రారంభాన్ని, ప్రేమను, కలిసిన జీవన ప్రయాణాన్ని ప్రతిబింబించే ఈ వాచ్‌లు ఒకటికి ఒకటి ఇచ్చుకునే శాశ్వతమైన బహుమతులుగా నిలుస్తాయి. ఈ పండుగ సమయంలో, ఒక వాచ్ మాత్రమే కాదు – జీవిత గాథగా మిగిలిపోయే ఒక జ్ఞాపకాన్ని బహుమతిగా ఇవ్వండి.

## టర్కిష్ ఎయిర్‌లైన్స్, ఎయిర్ అల్జీరియా భాగస్వామ్య విస్తరణకు ఒప్పందం



టర్కిష్ ఎయిర్‌లైన్స్ మరియు ఎయిర్ అల్జీరియా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, కోడ్‌షేర్ ఒప్పందాన్ని విస్తృతంగా పునఃసమీక్షించేందుకు ఇద్దరు సంస్థల సీఈఓలు అల్జియర్స్‌లో గుర్తింపు పత్రం పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో ప్రయాణికులకు మెరుగైన కనెక్టివిటీతో పాటు కార్గో సేవలు, ఎయిర్‌క్రాఫ్ట్ లీజింగ్, క్యాటరింగ్, లౌంజ్ యాక్సెస్, గ్రౌండ్ హ్యాండ్లింగ్, నిర్వహణ, శిక్షణా కార్యక్రమాలు, పర్యావరణ-సంబంధిత ప్రాజెక్టులపై రెండు సంస్థలు కలసి పనిచేయనున్నాయి. ఈ భాగస్వామ్యం తుర్కీ-అల్జీరియా దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక పరస్పర సంబంధాలను బలోపేతం చేస్తుంది.

## ఎస్‌బీఐ కార్డ్ పండుగ ఆఫర్ 2025: ఆనందాలకు ఊహించని ప్రోత్సాహం

ఎస్‌బీఐ కార్డ్ తన కొత్త 'ఖుషియాన్ అన్లిమిటెడ్' ప్రచారంతో పండుగ సీజన్ 2025లో దేశవ్యాప్తంగా వినియోగదారులకు ఆకట్టుకునే ఆఫర్లను ప్రవేశపెట్టింది. 2900కిపైగా నగరాల్లో 1250కిపైగా మర్చంట్-ఫండెడ్ డీల్స్, క్యాష్‌బ్యాక్, తక్షణ డిస్కౌంట్లు లభించనున్నాయి. కస్టమర్లు కన్స్యూమర్ డ్యూరబుల్స్, మొబైల్‌లు, ల్యాప్‌టాప్‌లు, ఆభరణాలు, దుస్తులు, ఈ-కామర్స్, కిరాణా వంటివాటిపై గరిష్ఠంగా 27.5% తక్షణ డిస్కౌంట్ పొందవచ్చు. ముఖ్య బ్రాండ్లు అయిన సామ్‌సంగ్, ఎల్‌జీ, సోనీ, ఒప్పో, వివో, హెచ్‌పీ, విప్రో, ఐఎఫ్‌బి, వుడ్‌పీకర్ తదితర కంపెనీలపైఈఎంఐ ఆఫర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. ఆమోజాన్, రిలయన్స్, మాక్స్ ఫ్యాషన్, రేమండ్, మాంటే కార్లో వంటి భాగస్వామ్య బ్రాండ్లతో పలు ఆకర్షణీయమైన ఆఫర్లు ఉండనున్నాయి. వినియోగదారుల ఖర్చును మరింత ప్రయోజనదాయకంగా మార్చేలా, సౌలభ్యం, ఆదాయం మరియు విలువను పెంచేలా ఈ ఆఫర్లు రూపొందించబడ్డాయి.

## హైదరాబాద్‌లో వాక్‌థాన్‌తో ప్రపంచ దృష్టి దినోత్సవం సందడి




ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకుని "లవ్ యువర్ ఐస్" థీమ్‌తో మ్యాక్సివిజన్ ఐ హాస్పిటల్ హైదరాబాద్‌లో వాక్‌థాన్ నిర్వహించింది. కాకతీయ హై స్కూల్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో 100కిపైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, కంటి పరీక్షల అవసరాన్ని తెలియజేస్తూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక సూచనలు చేయబడ్డాయి ు 40 ఏళ్లు పైబడినవారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి, 50-75 సంవత్సరాల వయసు వారు ఆరునెలలలో రెండుసార్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి, పిల్లలు ప్రతి ఏడాది ఒకసారి పరీక్ష చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రజల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచే దిశగా కీలకంగా నిలిచింది.

## ఇండుసిండ్ బ్యాంక్ కీలక లీడర్ నియామకాలు ప్రకటించింది

ఇండుసిండ్ బ్యాంక్ తన లీడర్‌షిప్ బృందాన్ని బలపరిచేందుకు ముఖ్యమైన నియామకాలు చేసింది. వీరిలో విరాల్ దామానియా (సీఫీఓ), ఆనంద్ వర్ధన్ (జనరల్ కౌన్సిల్), ప్రగతి గోంధలేకర్ (ఇన్‌టర్నల్ ఆడిట్ హెడ్), పంకజ్ శర్మ (బిజినెస్ ట్రాన్స్‌ఫర్మేషన్ హెడ్), మరియు శేరన్ మెహ్రా (సీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్) ముఖ్య సభ్యులు. ఈ నాయకులు బ్యాంక్ వ్యాపార వృద్ధి, డిజిటల్ మార్పు, నియంత్రణ, మార్కెటింగ్ వంటి విభాగాల్లో బలమైన అనుభవాన్ని తెచ్చిపెడతారు. ఈ నియామకాలు బ్యాంక్‌ను భవిష్యత్‌కు సిద్ధం చేసి, వినియోగదారులకు మెరుగైన సేవలను అందించేందుకు దోహదపడతాయి.

## జూబ్లీహిల్స్‌లో ధన్‌తేరాస్ కలెక్షన్స్ వేడకలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి :తెలంగాణలో మంచి రోజులు రావడంతో హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ధన్‌తేరాస్ కలెక్షన్స్ కు తెర లేచింది. వేగా జువెలర్స్, జూబ్లీ హిల్స్ ఇందుకు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాన్ని ఆవిష్కరణ చేసిన వారిలో డా. సి.హెచ్. ప్రీతి రెడ్డి, ప్రతిభ కుందా (ఛైర్‌పర్సన్ ఫిక్కీ ఎఫ్ఎల్ఓ నటీమణులు తేజస్వి మదివాడ, మాల్వి మల్హోత్రా ప్రాంతికా దాస్ ఉన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వేగా ప్రత్యేక ధన్తేరస్ లో వివిధ కొనుగోళ్లపై మేకింగ్ చార్జీలు వేస్టేజ్ చార్జీలు లేకుండా ఉచిత బంగారు నాణెం, అలాగే పోల్‌కీ ఆభరణాలను కూడా అందజేస్తోంది. విశ్వాసం విలాసం కలిసిన ఈ ప్రదర్శన ను హైదరాబాదులోని వేగా జువెలర్స్ఆ హ్వానిస్తోంది. అలాగే దక్షిణ భారతదేశంలోని తొలి లగ్జరీ జ్యువెలరీ మ్యూజియం కలెక్షన్ ఒక అద్భుతమైన ఇన్‌స్టోర్ ఎగ్జిబిషన్ కానుందని, ఈ అక్టోబర్ 10 నుండి 18 వరకు అందుబాటులో ఉంటుందని ఈ ప్రత్యేక ప్రదర్శనలో చూపిస్తూ పోల్‌కీ, డైమండ్, గోల్డ్ మాస్టర్‌పీసెస్ కలెక్షన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని వేగా జ్యువెలర్స్‌లో దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి లగ్జరీ జ్యువెలరీ మ్యూజియం కలెక్షన్- గ్రాండ్ ఇన్-స్టోర్ ఎగ్జిబిషన్-ధంతేరాస్ స్పెషల్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం చేసినట్లు వేగా జ్యువెలర్స్ నుండి కళ్యాణ్ తెలిపారు.

## ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్ ప్రారంభం



కర్నూలు:- స్టార్ యూనియన్ డాయి ఇచీ లైఫ్ ఇన్సూరెన్స్ (ఎస్‌యూడీ లైఫ్) సంస్థ, "ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్" అనే కొత్త ఫండ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ఎస్‌యూడీ లైఫ్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ ప్రాశాంత్ శర్మ మాట్లాడుతూ ఈ ఫండ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ను అనుసరిస్తుందని, ఇది భారతదేశంలోని స్థిరమైన, మార్కెట్‌ను మించిన పనితీరు చూపే కంపెనీలను గుర్తించడానికి రూపొందించిన స్మార్ట్ బీటా బెంచ్‌మార్క్ గా నిలుస్తుందని చెప్పారు. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) అక్టోబర్ 6, 2025 నుండి అక్టోబర్ 24, 2025 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ఇండెక్స్‌లో భారతదేశంలోని అతి పెద్ద, అత్యంత లిక్విడ్ కంపెనీలలోంచి ఎంపికైన టాప్ 50 స్టాక్స్ ఉంటాయని, ఇవి తమ ఆల్ఫా స్కోర్ ఆధారంగా ఎంపిక అవుతాయన్నారు. అంటే మార్కెట్ రిస్క్‌ను సర్దుబాటు చేసిన తర్వాత కూడా మార్కెట్‌ను మించే రాబడులు అందించే సామర్థ్యాన్ని సూచిస్తుందని, ప్రతి స్టాక్ యొక్క ఇండెక్స్ వెయిటేజ్ దాని ఆల్ఫా స్కోర్ ప్రకారం నిర్ణయించబడుతుందన్నారు. "ఈ ఫండ్ ద్వారా ఇన్వెస్టర్లకు ఈక్విటీల్లో మరింత ఆలోచనాత్మక పెట్టుబడి అవకాశాన్ని అందిస్తున్నాం అన్నారు. మార్కెట్ పరిమాణాన్ని మాత్రమే కాకుండా, నిరంతరంగా మెరుగైన రాబడులు ఇచ్చిన కంపెనీల పనితీరుపై దృష్టి సారించడం దీని లక్ష్యం అని చెప్పారు. పద్ధతిగా పెట్టుబడి పెట్టడం, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం ఇదే ఈ ఫండ్ సూత్రం అని, యూఎల్ఐపీ ఛార్జీలపై సున్నా శాతం జీఎస్టీ మినహాయింపు కారణంగా, పాలసీదారులు ఇప్పుడు మరింత సామర్థ్యంతోపాటు ఎక్కువ లాభ అవకాశాలను పొందగలరన్నారు" ఇండెక్స్ ప్రతి త్రైమాసికం రీబ్యాలెన్స్ అవుతుంది, మార్కెట్ పరిణామాలకు తక్షణ స్పందన ఇవ్వగలదిగా ఉంటుందన్నారు. ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్ రంగాల పరిమితులు లేని వ్యూహంతో, స్థిరమైన ఆల్ఫా సాధన మరియు సమతుల్య రిస్క్ రిటర్న్ సంతులనం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మిడ్‌క్యాప్ ధోరణి మరియు హై ఆల్ఫా స్టాక్స్ పై దృష్టితో ఉన్న ఈ ఫండ్, భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే పాలసీదారులకు అనువైనది అని చెప్పారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా నాలుగు ప్రధాన కొత్త సేవలు ప్రారంభం



బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిటల్ సాంకేతికతలో ముందంజకు నాలుగు ప్రధాన సేవలను ప్రవేశపెట్టింది. మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్లలో మోసం నివారణకు ప్రూఫ్-ఆఫ్-కాన్సెప్ట్ పరిష్కారం, ఎన్‌పిసిఐ బయోమెట్రిక్ ఆధారిత చిన్న విలువల యుపిఐ లావాదేవీలు, రుపే తో కలిసి ఇద్దరు ప్రీమియం క్రెడిట్ కార్డులు – అధిక విలువా ఖాతాదారులకు 'సెలెస్టియా' మరియు మహిళలకు ప్రత్యేక 'లక్ష్మీ' కార్డ్. అలాగే, 'డిజిటల్ నారీ' కార్యక్రమంలో పేనేర్బై తో భాగస్వామ్యం చేయడం ద్వారా ఆర్థిక సమానత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తోంది. ఈ ప్రయోగాలు, ఫిన్‌షీల్డ్ హ్యాకథాన్ విజేతల ప్రతిపాదనలు తదితరవారిని ప్రదర్శిస్తూ, భవిష్యత్ ఆర్థిక సాంకేతికతలో యువ ప్రతిభను ప్రోత్సహిస్తున్నాయి.

## పేటీఎం ప్రవేశపెట్టిన భారత్ తొలి ఏఐ సౌండ్బాక్స్




పేటీఎంభారతదేశంలో చిన్న, మధ్యతరహా వ్యాపారాల కోసం దేశీయంగా రూపొందించిన తొలి ఏఐ సౌండ్బాక్స్ ను విడుదల చేసింది. ఈ సౌండ్బాక్స్ కేవలం పేమెంట్ అలర్ట్ పరికరం కాకుండా, 11 స్థానిక భాషల్లో సహాయంగా, వ్యాపారానికి సంబంధించిన సమగ్ర సమాచారం, ఆర్థిక తెలివితేటలను ఏఐ ద్వారా అందిస్తుంది. ఇది 4జీ, వైఫై ద్వారా పని చేస్తూ, డైనమిక్ క్యూఆర్, ట్యాప్, కార్డ్ ఇన్సర్ట్ పేమెంట్లకు మద్దతుగా, వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తుంది. అండ్రాయిడ్ ఆధారిత ఈ పరికరం డ్యువల్ డిస్ప్లేతో వస్తుంది, వ్యాపారులు మాట్లాడి వ్యాపార విశ్లేషణలు పొందవచ్చు. పేటీఎం సంస్థ వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ ప్రకారం, ఈ పరికరం దేశంలోని చిన్న వ్యాపారాలకు ఏఐ శక్తిని అందించి, వారి పనితీరు పెంపొందించేందుకు కీలకంగా మారనుంది. ఏఐ ఆధారిత సాంకేతికతతో, పేటీఎం భారతదేశంలో వ్యాపారాల కోసం నూతన మార్గాలను సృష్టిస్తోంది. పేటీఎం భారతదేశంలోని వ్యాపారాల కోసం తెలివైన పరికరాల కొత్త యుగాన్ని పరిచయం చేస్తుంది, ఇది పొరుగు దుకాణాలు, కేఫ్‌లు మరియు రిటైల్ చైన్‌లలోని దేశంలోని విభిన్న వ్యాపారి సమాజాన్ని శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.


"ఒక రాజు ఎప్పుడూ విజయం సాధించాలనే ఉద్దేశంతో ఉండాలి, లేకపోతే అతని పొరుగువారు అతనిపై ఆయుధాలు ధరించరు."
అక్బర్


"ధర్మమే నన్ను చక్రవర్తిగా చేసినది, నా పాలన దయ, నీతి మీద ఆధారపడి ఉంటుంది."-
అశోక చక్రవర్తి


"గౌరవం కోసమే జీవితం - ఓటమి గౌరవంగా ఉంటే, అది విజయం కంటే గొప్పది."
-గణపతి దేవుడు






# బిహార్ రాజకీయాల్లో 'లాలూ' చెరగని ముద్ర

- కుమారుడు తేజస్వీని సీఎం చేసేందుకు వ్యూహాలు
- 3దశాబ్దాల పాటు బిహార్ రాజకీయాలను శాసించిన ఆర్జేడీ అధినేత

న్యూఢిల్లీ : 'బిహార్ అంటే లాలూ, లాలూ అంటే బిహార్' అనే విధంగా మూడు దశాబ్దాలు అక్కడి రాజకీయాలను శాసించారు ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్. ముస్లిం-యాదవ్ ఓటు బ్యాంకుతో బిహార్ రాజకీయాలను ఒంటిచేతితో నడిపారు. అందుకు మందిర్, మండల్ అంశాలు ఆయనకు ఎంతోగానో ఉపయోగపడ్డాయి. ప్రస్తుతం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, వెనకసీట్లో కూర్చొని తన కుమారుడు, రాజకీయ వారసుడు తేజస్వీయాదవ్ను ముందుకు నడుపుతున్నారు. ముస్లిం-యాదవ్ ఫార్ములాతో ఆర్జేడీకి పూర్వవైభవం తేవటంసహా తన కుమారుడు, రాజకీయ వారసుడు తేజస్వీ యాదవ్ను సీఎం పీఠంపై కూర్చోబెట్టేందుకు తనదైన శైలిలో వ్యూహాలు రచిస్తున్నారు. 1990లో మందిర్, మండల్ అంశాలు దేశ రాజకీయాలను పూర్తిగా మార్చేశాయి. వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించాలన్న మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని అప్పటి ప్రధాని వీపీ సింగ్ నిర్ణయించగా, బీజేపీ సీనియర్ నేత లాల్కృష్ణ అద్వాణీ అలియాస్ ఎల్కే అద్వాణీ అయోధ్యలో రామమందిరం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఒకరు రాజకీయాల్లో బీసీ కార్డును కీలకాంశంగా మార్చగా, మరొకరు ఇద్దరు ఎంపీలు ఉన్న బీజేపీని ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయపార్టీగా అవతరించేందుకు కారణమయ్యారు. అయితే ఆ 2 అంశాలను తనకు అనుకూలంగా మార్చుకున్న లాలూ, 3 దశాబ్దాలపాటు బిహార్ ఎన్నికల్లో వరుస విజయాలు నమోదు చేశారు. 1989 లోక్సభ ఎన్నికల్లో రాజీవ్గాంధీ సారథ్యంలోని కాంగ్రెస్ మెజార్టీ సాధనలో విఫలమైంది. బోఫోర్స్ కుంభకోణం తర్వాత కాంగ్రెస్కు రాజీనామా చేసిన వీపీ సింగ్ జనతాదళ్ పార్టీని ఏర్పాటు చేశారు. బీజేపీ మద్దతుతో కేంద్రంలో వీపీ సింగ్ సారథ్యంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పాటైంది. 1990 ఆగస్టులో వీపీ సింగ్ సర్కార్ బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న మండల్ కమిషన్ సిఫార్సును అమలుచేయాలని నిర్ణయించింది. దీంతో దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎంతో మంది యువకులు ఆత్మాహుతికి పాల్పడ్డారు. ఆ రెండు అంశాలు లాలూకు జాక్పాట్గా మారాయి. రిజర్వేషన్ల అంశం అగ్రవర్ణాల వారిని బీసీ వ్యతిరేకులు అనే ముద్రపడేలా చేసింది. అప్పుడు బిహార్ సీఎంగా ఉన్న లాలూ కుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వ్యక్తిగా తనను తాను మలుచుకున్నారు.

**అద్వాణీని అరెస్ట్ చేసిన బిహార్ పోలీసులు**

బిహార్ రాజకీయాలను మండల్ అంశం పూర్తిగా మార్చేసింది. ఆ తర్వాత దశాబ్దకాలం కుల రాజకీయాలు బిహార్లో ఇతర ఎన్నికల అంశాన్ని అధిగమించాయి. మందిర్ ప్రభావంతో లాలూ బలపడ్డారు. అద్వాణీ రథయాత్ర కేంద్రంలో అధికారంలో ఉన్న వీపీ సింగ్ ప్రభుత్వానికి సవాల్ మారింది. 1989లోక్సభ ఎన్నికల్లో 85 స్థానాలు గెలుపొందిన బీజేపీ, వీపీ సింగ్ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. కేంద్ర సర్కార్ మనుగడ బీజేపీ మద్దతుపై ఆధారపడి ఉండటంతో ప్రధాని వీపీ సింగ్ అద్వాణీ రథయాత్రను ఆపలేకపోయారు. కానీ రథయాత్రను అడ్డుకోవాలని అప్పుడు బిహార్ సీఎంగా ఉన్న జనతాదళ్కు చెందిన లాలూను ఆయన కోరారు. 1990 అక్టోబర్ 23న సమస్తీపుర్లో అద్వాణీని బిహార్ పోలీసులు అరెస్ట్ చేశారు. అదేరోజు పట్నాలోని గాంధీ మైదాన్లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో లాలూ ప్రసంగించారు. బిహార్ మతపరమైన హింసకు చోటులేదన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని లాలూ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

**ముస్లిం-యాదవ్ ఫార్ములా లాలూకు పాశుపతాస్త్రం** : దీంతో రాత్రికిరాత్రే లాలూ జాతీయ రాజకీయాల్లో కేంద్రబిందువుగా మారారు. చాలా రాష్ట్రాలు రథయాత్రను ఆపేందుకు వెనకడుగు వేయగా లాలూ మాత్రం రెండో ఆలోచన చేయకుండా అద్వాణీని అరెస్ట్ చేశారు. తద్వారా ఆయన ముస్లింల దృష్టిని ఆకర్షించారు. మైనార్టీల రక్షకునిగా మారారు. అప్పటి నుంచే ముస్లిం-యాదవ్ ఫార్ములా లాలూకు పాశుపతాస్త్రంగా మారింది. 1991లో జరిగిన లోక్సభ ఎన్నికల్లో ముస్లిం-యాదవ్ ఫార్ములాకు అగ్నిపరీక్ష ఎదురైంది. ఆ ఎన్నికల్లో ఆ ఫార్ములా సూపర్ డూపర్ హిట్టయింది. లాలూ సారథ్యంలోని జనతాదళ్ బిహార్లో 40లోక్సభ స్థానాలకు 32 సీట్లు కైవసం చేసుకుంది. అన్నిచోట్ల జనతాదళ్ ఓటమిపాలుకాగా బిహార్లో మాత్రం తిరుగులేని మెజార్టీ సాధించింది. ఆ సమయంలో వెనుకబడిన, అత్యంత వెనుకబడినవర్గాలు బిహార్ జనాభాలో 52 శాతం మైనార్టీలు 12శాతంగా ఉన్నారు. కాంగ్రెస్కు దశాబ్దాలపాటు అగ్రవర్ణాలు, ముస్లింలు, హరిజనులు, అత్యంత వెనుకబడినవర్గాల ఓటు బ్యాంక్ ఉండేది. మందిర్-మండల్ అంశాలతో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. లాలూ బిహార్ బీసీలు, ముస్లింలకు పెద్దదిక్కుగా మారారు.

**లాలూ వైపు మళ్లిన బిహార్లో ముస్లింలు** : అయోధ్యలో శిలాన్యాస్కు రాజీవ్గాంధీ ప్రభుత్వం అనుమతి ఇవ్వటంతో దేశంలోని ముస్లింలంతా అసంతృప్తి చెందారు. దీంతో వారంతా కాంగ్రెస్కు వ్యతిరేకంగా మారారు. బిహార్లో ముస్లింలు లాలూ వైపు మళ్లారు. 1995లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ సారథ్యంలోని జనతాదళ్ 167 స్థానాలతో జయకేతనం ఎగురవేసింది. ఈసారి కూడా ముస్లిం-యాదవ్ ఫార్ములా లాలూకు కలిసివచ్చింది. అప్పటి నుంచి కాంగ్రెస్ ముస్లిం ఓటుబ్యాంకు కోసం అష్టకష్టాలు పడుతోంది. జనతాదళ్ నుంచి బయటికి వచ్చి ఆర్జేడీని ఏర్పాటు చేసుకున్న లాలూకు అప్పటి నుంచి బిహార్ ముస్లింలు వెన్నుదన్నుగా నిలిచారు.

**లాలూకు సవాల్గా ఏఐఎంఐఎం**

2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆర్జేడీ అతిపెద్దగా అవతరించింది. కాంగ్రెస్ పార్టీ పేలవ ప్రదర్శన కారణంగా మహాగట్బంధన్ అధికారం కోల్పోయింది. అయితే సీమాంచల్లో అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం 5 సీట్లు గెలుపొందింది. తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు ఆర్ జెడిలో చేరిపోయారు. లాలూకు దశాబ్దాలుగా ఉన్న ఓటు బ్యాంకుకు అసదుద్దీన్ సవాల్ విసిరారు. అందుకే ప్రతిపక్ష కూటమిలో ఒవైసీ చేరేందుకు ప్రయత్నిస్తున్నా ఆర్జేడీ అంగీకరించకపోవటానికి ఈ ఫలితాలే కారణమని తెలుస్తోంది. ప్రస్తుతం బిహార్ రాజకీయాల్లో చాలామార్పులు వచ్చాయి. ఈబిసి ఓట్లను ఎన్డీయే గణనీయంగా సంపాదించుకుంది. కానీ ముస్లిం-యాదవ్ ఫార్ములా ఇప్పటికీ ఆర్ జెడికి ఓటుబ్యాంకుగానే ఉంది. ఈసారి ఆ ఫార్ములా ఎంత మేరకు కలిసి వస్తుందో చూడాలి.

# శబరిమలలో బంగారం అవకతవకలు

- క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని పోలీసులకు ఆదేశం
- 6 వారాల్లో సిట్ నివేదిక సమర్పించాలని ఆదేశాలు

శబరిమల : శబరిమల దేవస్థానంలో బంగారం అవకతవకల వ్యవహారంలో క్రిమినల్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయాలని కేరళ హైకోర్టు పోలీసులను ఆదేశించింది. జస్టిస్ వి.రాజా విజయరాఘవన్, జస్టిస్ కేవీ జయకుమార్తో కూడిన ధర్మాసనం సిట్ దర్యాప్తు ఆధారంగా తాజా ఉత్తర్వులు జారీ చేసింది. దేవస్థానం సైడ్ ఫ్రేములకు సంబంధించిన బంగారం లెక్కల్లో అవకతవకలు జరిగినట్లు పేర్కొంది. విజిలెన్స్ నివేదికలో కూడా ఈ విషయం వెల్లడైనట్లు కేరళ హైకోర్టు తెలిపింది. బంగారం సైడ్ ఫ్రేముల వ్యవహారంతోపాటు దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అన్ని అంశాలపై విచారణ జరపాలని సిట్ను ఆదేశించింది. విజిలెన్స్ నివేదికను ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు ముందు ఉంచాలని సూచించింది. 6 వారాల్లో నివేదికను సీల్డ్ కవర్లో పెట్టి తమకు సమర్పించాలని సిట్ను ఆదేశించిన కేరళ హైకోర్టు, రెండు వారాలకొకసారి దర్యాప్తు పురోగతిని తెలియజేయాలని సూచించింది. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఆ వివరాలు ప్రజలకు గానీ మీడియాకు గానీ వెల్లడించకూడదని ధర్మాసనం ఆదేశించింది.

**మీడియాతో మాట్లాడకూడదు!**

శబరిమల బంగారం ఉవకతవకలపై ఉన్ని కృష్ణన్ పొట్టి మీడియాతో మాట్లాడకూడదని కేరళ హైకోర్టు స్పష్టం చేసింది. అంతేకాదు ఈ కేసులో రాష్ట్ర పోలీస్ చీఫ్ను కూడా హైకోర్టు పార్టీగా చేర్చింది. ఈ కేసు విషయంగా స్వాధీనం చేసుకున్న పత్రాలు అన్నింటినీ రాజిస్ట్రార్ వద్ద భద్రంగా ఉంచాలని ఆదేశించింది. అలాగే 2019లో ఉన్నికృష్ణన్ పొట్టికి బంగారు పూత పూసిన బంగారు పలకలను అందించిన ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు చర్యలు చాలా ప్రశ్నార్థకంగా ఉన్నాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. మరోవైపు ఈ అంశంపై కేరళలో రాజకీయ దుమారం రేపుతోంది. దేవస్వం మంత్రి వి.ఎన్.వాసవన్, దేవస్వం మాజీ మంత్రి కడకంపల్లి సురేంద్రన్ ఇద్దరూ తమ పదవులకు రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనితో ప్రభుత్వం శబరిమల బంగారం అవకతవకలపై దర్యాప్తు చేస్తామని, దోషులను చట్టం ముందు నిలబెడతామని చెబుతోంది. తగ్గిన బంగారాన్ని వెనక్కు తీసుకువస్తామని, దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెబుతోంది.

**బంగారం ఎందుకు తగ్గింది?**

శబరిమల గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలకు బంగారు తాపడాలు ఉన్నాయి. వాటిని మరమ్మతుల కోసం 2019లో తొలగించారు. ఆ సమయంలో విగ్రహాలు 42.8 కిలోలు ఉండగా, బంగారం తాపడం తర్వాత బరువు 38.28 కిలోలకు తగ్గింది. దీనితో శబరిమల స్పెషల్ కమిషనర్కు సమాచారం ఇవ్వకుండానే, ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు తాపడాలను తొలగించడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన కేరళ హైకోర్టు విగ్రహాల బరువు 4.524 కేజీలు తగ్గడాన్ని తీవ్రంగా పరిగణించింది. విగ్రహాలను తిరిగి అమర్చినప్పుడు ఎందుకు బరువును సరిచూడలేదని ప్రశ్నించింది. అందుకు కారణం బంగారు పూత



తగ్గడమేనని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఇందులో అనేక లోపాలు కనిపిస్తున్నాయని బరువు ఎందుకు తగ్గిందో తేల్చేందుకు విజిలెన్స్ కమిటీ దర్యాప్తునకు ఆదేశిస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. ఆ తరువాత కేరళ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివాదాన్ని పరిశీలించడానికి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దర్యాప్తు నివేదికను ఒక నెలలోపు సమర్పించాలని, దానిని బహిర్గతం చేయకూడదని నొక్కి చెప్పింది. ఐదుగురు సభ్యులతో కూడిన ఈ సిట్కు ఏడీజీపీ హెచ్ వెంకటేశ్ నేతృత్వం వహించారు. స్వర్ణతాపడంపై ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు విజిలెన్స్ టీమ్ జరిపిన ప్రాథమిక విచారణ నివేదికను పరిశీలించిన అంతరం కేరళ హైకోర్టు కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనన భారత శిక్షాస్మృతి (ఐపీసీ) ప్రకారం తీవ్రమైన నేరంగా పరిగణిస్తామని పేర్కొంది.

# మరియా కోరీనాకు నోబెల్ శాంతి బహుమతి

## ట్రంప్ ప్రయత్నాలకు గండీ



వాషింగ్టన్ : ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి మరియా కొరీనా మచాడోను వరించింది. ఈ విషయాన్ని నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. వెనెజువెలాకు చెందిన మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకు గానూ ఈ పురస్కారం లభించింది. అయితే, ఈ అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా.. అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మచాడోకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో మచాడో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో జీవించాల్సి వచ్చిందని పేర్కొంది. ఆమె వెనెజువెలా పార్లమెంట్ సభ్యురాలిగా, దేశ విపక్ష నేతగా పనిచేశారు. వెనెజువెలా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె.. శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యం కోసం కృషిచేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని నోబెల్ కమిటీ వెల్లడించింది. నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి 105 సార్లు ప్రకటించారు. ఇందులో 111 మంది వ్యక్తులు, 31 సంస్థలు ఇప్పటివరకు ఈ పురస్కారాన్ని అందుకున్నాయి. ఈ అవార్డు అందుకున్న అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్కు చెందిన హక్కుల కార్యకర్త మలాలా యూసఫ్జాయ్ నిలువగా.. జోసెఫ్ రాట్బ్లాట్ 86 ఏళ్ల వయసులో దీనిని అందుకున్నారు.

# దీపావళికి బాణసంచా నిషేధం

న్యూఢిల్లీః శీతాకాలం ప్రారంభంలో ఢిల్లీ-ఎన్ ఇఆర్ పరిధిలో వాయు కాలుష్యం ఏటా తీవ్రంగా ఉంటోంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు బాణసంచా విక్రయాలను నిషేధిస్తూ తీర్పు వెలువరించింది. దీంతో పలు రాష్ట్రాలు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. దీపావళి పండుగ ను పర్యావరణహితమైన బాణసంచాతో జరుపుకునేందుకు పర్మిషన్ ఇవ్వాలని కోరాయి. దీపావళి నాడు రాత్రి 8 నుంచి 10 గంటల వరకు తమకు అనుమతి ఇవ్వాలని ఎన్ సిఆర్ రాష్ట్రాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. కొన్ని షరతుల ప్రకారం రాష్ట్రాల్లో బాణసంచా కాల్చుకునేందుకు పర్మిషన్ ఇవ్వొచ్చని తెలిపారు. జాతీయ పర్యావరణ ఇంజినీరింగ్ పరిశోధన సంస్థ ఆమోదించిన పర్యావరణహిత బాణసంచాను మాత్రమే తయారు చేసి, విక్రయించేలా సూచించాలని కోరారు. అత్యధికంగా పేలుడు వచ్చే బాణసంచా తయారు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఢిల్లీ సర్కార్ చర్యలు తీసుకుంటాయని పేర్కొన్నారు. అలాగే వ్యాపారులు పర్మిషన్ పొందిన టపాసులను మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫ్లిప్కార్ట్, అమెజాన్ వంటి ఇకామర్స్ వెబ్సైట్లు సైతం ఆన్లైన్లో టపాసాలు విక్రయించొద్దని సూచనలు చేశారు. అయితే పండుగ రోజున బాణసంచాను పూర్తిగా నిషేధించే ఆచరణ సాధ్యం .





# జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై సుప్రీంకోర్టు విచారణ

- రాష్ట్ర హోదా పునరుద్ధరించాలంటూ దాఖలైన పిటిషన్లు
- నాలుగు వారాల్లోగా స్పందన తెలపాలని కేంద్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశం

న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలంటూ దాఖలైన పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందన తెలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ల ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. జమ్మూకశ్మీర్కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని కేంద్రం ఇచ్చిన హామీని త్వరగా అమలు చేయాలని విద్యావేత్త జహూర్ అహ్మద్ భట్, సామాజిక, రాజకీయ కార్యకర్త అహ్మద్ మాలిక్ పిటిషన్లు దాఖలు చేశారు. ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ 2023 డిసెంబర్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సందర్భంగా చేసిన హామీని పిటిషనర్ల తరఫు న్యాయవాది ప్రస్తావించారు. ఈ క్రమంలోనే పిటిషన్ల దాఖలుపై కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందించారు. ప్రస్తుతం రాష్ట్ర హోదా పునరుద్ధరణకు సంబంధించి సంప్రదింపులు జరుగుతున్నాయని కోర్టుకు చెప్పారు. జమ్మూకశ్మీర్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించామని, అక్కడ ప్రభుత్వం మనుగడలో ఉందని తెలిపారు. గత ఆరేళ్లుగా జమ్మూకశ్మీర్లో అభివృద్ధి జరిగిందని చెప్పారు. ఇది చాలా ప్రత్యేకమైన సమస్య అని, ఇందుకోసం అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొంత మంది వ్యక్తులు కేంద్రానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని సొలిసిటర్ జనరల్ ఆరోపించారు. ఆర్టికల్ 370 రద్దు 2019 ఆగస్టు 5న జమ్మూకశ్మీర్కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసింది కేంద్ర ప్రభుత్వం. ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జమ్మూకశ్మీర్కు చెందిన పలు పార్టీలు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం 2023 డిసెంబర్ 11న ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమే అని తీర్పునిచ్చింది. ఆర్టికల్ 370 తాత్కాలిక ఏర్పాటు మాత్రమే గానీ శాశ్వతం కాదని, జమ్మూకశ్మీర్ భారత్లో అంతర్భాగమేనని స్పష్టం చేసింది. అయితే, సెప్టెంబర్ 2024 నాటికి కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని, దీంతో పాటు రాష్ట్ర హోదాను త్వరగా పునరుద్ధరించాలని ఆదేశించింది. కాగా, ఇటీవలె కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్కు రాష్ట్ర హోదా కల్పించాలని కోరుతూ ఆందోళనలు చేపట్టారు. లేహ్ ఏపెక్స్ బాడీ (ఎల్ఏబీ) యువ విభాగానికి చెందిన 15 మంది యువత సెప్టెంబర్ 10 నుంచి 35 రోజుల నిరహార దీక్షకు దిగారు. అయితే, వారిలో ఇద్దరి పరిస్థితి క్షీణించడంతో ఆస్పత్రికి తరలించారు. దీంతో ఎల్ఏబీ యువజన విభాగం బుధవారం బంద్, నిరసనకు పిలుపునిచ్చింది. వందలాది యువత వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రత్యేక హోదా కోసం డిమాండ్ మరోవైపు జమ్మూకశ్మీర్లో గతేడాది జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన జమ్మూకశ్మీర్కు తొలి సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసం ఆయన డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి జమ్మూకశ్మీర్కు రాష్ట్ర హోదా కల్పించాలని పలుమార్లు విజ్ఞప్తి చేశారు. కచ్చితమైన గడువు నిర్దేశించకపోయినప్పటికీ రాష్ట్రహోదా పునరుద్ధరణకు ప్రధాని అమిత్ షా పలుమార్లు హామీ ఇచ్చారు.

# భారత్ అమ్ముల పొదిలోకి మరో అడ్వాన్స్డ్ ఆయుధం

- భారత్-యూకే మధ్య రక్షణ రంగంలో పరస్పర సహకారం
- తేలికపాటి,బహుళ ప్రయోజనకర మిసైల్ సిస్టమ్ 'మార్టెట్'
- భారత సైన్యానికి సరఫరా చేసేందుకు యూకే అంగీకారం

న్యూఢిల్లీః భారత్ అమ్ములపొదిలోకి మరో అడ్వాన్స్ ఆయుధం రానుంది. భారత్-యూకే మధ్య రక్షణ రంగంలో పరస్పర సహకారంలో భాగంగా కీలక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం.. యూకే తేలికపాటి, బహుళ ప్రయోజనకర మిసైల్ సిస్టమ్ అయిన 'మార్టెట్'లను భారత సైన్యానికి సరఫరా చేసేందుకు అంగీకరించింది. దీనివల్ల భారత రక్షణ సామర్థ్యం మరింత బలోపేతం కానున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మార్టెట్ క్షిపణుల ప్రత్యేకత ఐర్లాండ్లోని బెల్ఫాస్ట్కు చెందిన థేల్స్ ఎయిర్ డిఫెన్స్ అనే రక్షణరంగ కంపెనీ.. ఈ మార్టెట్ మిసైల్స్ను అభివృద్ధి చేస్తోంది. ఇతిహాసాలు, పురాణాల్లో ఉండే మార్టెట్ అనే పక్షి ఉంటుంది. ఇది ఎప్పుడూ కూడా విశ్రాంతి తీసుకోకుండా, అలుపెరగకుండా ఉండే పక్షి. అందుకే ఆ క్షిపణులకు ఆ పక్షి పేరు పెట్టారు. ఈ క్షిపణులు అనేవి తేలికపాటి, బహుళ ప్రయోజనకర ఎయిర్ టు ఎయిర్, సర్ఫేస్ టు సర్ఫేస్, ఎయిర్ టు సర్ఫేస్, సర్ఫేస్ టు ఎయిర్ వ్యవస్థలుగా పనిచేస్తాయి. మార్టెట్ క్షిపణులను డ్రోన్లు, సాయుధ వాహనాలను కూడా ఛేదించేలా తయారుచేశారు. దీన్ని లేజర్ బీమ్ గైడెన్స్ ఆధారంగా రూపొందించారు. ఈ మిసైల్స్ను సైనికులు తమ భుజంపై ఉంచి ప్రయోగించే అవకాశం కూడా ఉంటుంది. అంతేకాదు వీటిని సాయుధ వాహనాలకు లింక్ చేయొచ్చు. హెలికాప్టర్లు, నౌకల నుంచి ప్రయోగించవచ్చు. 6 కిలోమీటర్ల పరిధిలో శత్రువుల నుంచి వచ్చే భూ, గగనతల ముప్పును ఈ మిసైల్స్ ఛేదించగలవు. ఈ క్షిపణి 13 కిలోల బరువు ఉంటుంది. ధ్వని వేగం కన్నా ఒకటిన్నర రేట్లు స్పీడ్గా దూసుకెళ్లగలదు. 2019 నుంచి దీన్ని బ్రిటన్ మిలటరీలో వినియోగిస్తున్నారు. ఈ మిసైల్స్ను ఉక్రెయిన్ ప్రస్తుతం రష్యాపై వాడుతోంది. ఇదిలాఉండగా బ్రిటన్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ రోల్స్ రాయిస్ భారత నౌకదళంతో కలిసి పనిచేయడం కోసం ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నౌకాదళం అభివృద్ధి చేస్తున్న దేశీయ మొదటి ఎలక్ట్రిక్ యుద్ధ నౌక డిజైనింగ్తో పనిచేసేందుకు రోల్స్ రాయిస్ భాగస్వామ్యం కానున్నట్లు సమాచారం. పురాణాల్లో ఉండే మార్టెట్ అనే పక్షి ఉంటుంది. ఇది ఎప్పుడూ కూడా విశ్రాంతి తీసుకోకుండా, అలుపెరగకుండా ఉండే పక్షి. అందుకే ఆ క్షిపణులకు ఆ పక్షి పేరు పెట్టారు. ఈ క్షిపణులు అనేవి తేలికపాటి, బహుళ ప్రయోజనకర ఎయిర్ టు ఎయిర్, సర్ఫేస్ టు సర్ఫేస్,





ఎయిర్ టు సర్ఫేస్, సర్ఫేస్ టు ఎయిర్ వ్యవస్థలుగా పనిచేస్తాయి. మార్టెట్ క్షిపణులను డ్రోన్లు, సాయుధ వాహనాలను కూడా ఛేదించేలా తయారుచేశారు. దీన్ని లేజర్ బీమ్ గైడెన్స్ ఆధారంగా రూపొందించారు. ఈ మిసైల్స్ను సైనికులు తమ భుజంపై ఉంచి ప్రయోగించే అవకాశం కూడా ఉంటుంది. అంతేకాదు వీటిని సాయుధ వాహనాలకు లింక్ చేయొచ్చు. హెలికాప్టర్లు, నౌకల నుంచి ప్రయోగించవచ్చు. 6 కిలోమీటర్ల పరిధిలో శత్రువుల నుంచి వచ్చే భూ, గగనతల ముప్పును ఈ మిసైల్స్ ఛేదించగలవు. ఈ క్షిపణి 13 కిలోల బరువు ఉంటుంది. ధ్వని వేగం కన్నా ఒకటిన్నర రేట్లు స్పీడ్గా దూసుకెళ్లగలదు. 2019 నుంచి దీన్ని బ్రిటన్ మిలటరీలో వినియోగిస్తున్నారు. తయారీ సంస్థ రోల్స్ రాయిస్ భారత నౌకదళంతో కలిసి పనిచేయడం కోసం ఆసక్తి చూపించినట్లు ఈ ఎలక్ట్రిక్ యుద్ధ నౌకలో హైబ్రీడ్ ఎలక్ట్రిక్తో పాటు పూర్తిస్థాయి ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ సిస్టమ్లను అందించనున్నట్లు తెలుస్తోంది.

# నవంబర్ 25నాటికి పూర్తిస్థాయిలో అయోధ్య రామ మందిరం

## జెండాను ఎగురవేయనున్న ప్రధాని నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ : అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం నవంబర్ 25తో ముగియనుంది. ఈ సందర్భంగా అయోధ్య ప్రధాన ఆలయంపై జెండాను ఎగురవేయడానికి శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాని నరేంద్రమోడీని అధికారికంగా ఆహ్వానించింది. ఈ వేడుకలు రామాలయం నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు చెబుతాయి. ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా మాట్లాడుతూ, ప్రధానమంత్రి "సూత్రప్రాయంగా తేదీని అంగీకరించారు" అని, ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొనడానికి ఇప్పటికే సన్నాహాలు జరుగుతున్నాయని అన్నారు. భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు, రామ భక్తుల కోసం ఈ ఆలయం పూర్తి స్థాయిలో సంసిద్ధతతో ఉందనే విషయాన్ని సూచించడానికి, హిందూ సంప్రదాయంలో పవిత్ర చిహ్నమైన ఆలయ జెండాను ప్రధాని మోడీ ఎగురవేయనున్నారు. 2022లో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం పూర్తికావడంతో ప్రారంభమైన దశల వారీ నిర్మాణ పనులకు ఈ వేడుకలు ముగింపుగా నిలుస్తాయి. పెద్ద కాంప్లెక్స్ లోపల 14 చిన్న దేవాలయాలు ఉన్నాయని, అవన్నీ పూర్తయ్యాయని, త్వరలో ప్రజలకు తెరవబడతాయని మిశ్రా ధృవీకరించారు. పార్కోటా (బయటి సరిహద్దు), పరిక్రమ సముదాయం కూడా పూర్తయ్యాయని ఆయన చెప్పారు. ఆలయం పూజల కోసం తెరిచినప్పటి నుంచి ఏడు కోట్ల మంది భక్తులు శ్రీరాముల వారిని దర్శించుకున్నట్లు వెల్లడించారు. నవంబర్ 25న జరిగే వేడుక జాతీయ ఐక్యత, భక్తి విశ్వాసాలకు, భారతదేశ చరిత్రలో చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఓ అధ్యాయానికి ముగింపు పలకనుంది.

# అమెరికా ఎంబసీ ముట్టడికి యత్నం

## ఇస్లామాబాద్‌లో ఇద్దరి మృతి



ఇస్లామాబాద్ : పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో చోటుచేసుకున్న ఆందోళనల్లో ఇద్దరు నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ తెహ్రీక్-ఇ-లబ్బైక్ పాకిస్థాన్ కార్యకర్తలు గురువారం నుంచి ఇస్లామాబాద్లో ఆందోళనలు చేపట్టారు. శుక్రవారం నిరసనకారులు ఇస్లామాబాద్లోని అమెరికా ఎంబసీ ముట్టడి కి యత్నించడంతో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులను కట్టడి చేసేందుకు భద్రతా దళాలు ప్రయత్నిస్తున్న క్రమంలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ఇద్దరు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఆందోళనకారులు పలు వాహనాలు, దుకాణాలను ధ్వంసం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. పరిస్థితులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉండడంతో ఇస్లామాబాద్, రావల్పిండి ప్రాంతాల్లో ఇంటర్నెట్ను తాత్కాలికంగా నిలిపివేశారు. లాహోర్లోనూ నిరసనలు చేపట్టడంతో భారీగా భద్రతా బలగాలను మోహరించారు.

# భారత సైన్యానికి 'విద్యుత్ రక్షక్'పై పేటెంట్



న్యూఢిల్లీ : ఇండియన్ ఆర్మీకి చెందిన సమీకృత జనరేటింగ్ మానిటరింగ్, ప్రొటెక్షన్ అండ్ కంట్రోల్ సిస్టమ్ 'విద్యుత్ రక్షక్' కు పేటెంట్ హక్కు కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇటీవల దీనిని మేజర్ రాజ్ప్రసాద్ ఆర్ఎస్ అభివృద్ధి చేశారు. సంక్లిష్ట పరిస్థితుల్లో విద్యుత్తు వ్యవస్థలను కాపాడటంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. బహుళ జనరేటర్లు, పవర్ సిస్టమ్ల సమగ్ర పర్యవేక్షణ, రక్షణ, నియంత్రణలకు ఇది ఉపయోగపడుతుంది. భారత సైన్యానికి 'విద్యుత్ రక్షక్'పై 2023 నుంచి 20 ఏళ్లపాటు ఈ పేటెంట్ హక్కును కల్పించారు. దీనికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ.. భారత సైన్యం సోషల్ మీడియాలో ఓ వీడియోను షేర్ చేసింది. ఆత్మనిర్భర్ భారత్ వైపు దేశం అడుగులు వేస్తున్న సమయంలో మేజర్ రాజ్ప్రసాద్ రూపొందించిన 'విద్యుత్ రక్షక్' తో భారత సైన్యం మరో ముందడుగు వేసిందని ఏడీజీపీఐ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. తక్కువ బరువుతో ఉండే ఈ యంత్రం ఎత్తైన, మారుమూల ప్రాంతాల్లో యాంత్రిక లోపాల పర్యవేక్షణ, నివారణ వంటి వాటి విషయంలో సైన్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

# మా పార్లమెంట్‌కు వచ్చి ప్రసంగించండి

## ట్రంప్ కు ఇజ్రాయెల్ ఆహ్వానం

గాజా: గాజాలో రెండేళ్లుగా సాగుతున్న యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఇజ్రాయెల్, హమాస్ తొలి దశ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ చరిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయవంతం కావడానికి కృషి చేసినందుకు గాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పై ఇజ్రాయెల్ ప్రశంసలు కురిపించింది. తమ పార్లమెంట్ కు వచ్చి ప్రసంగించాల్సిందిగా ఇజ్రాయెల్ పార్లమెంట్ స్పీకర్ అమిర్ ఒహన అమెరికా అధ్యక్షుడిని ఆహ్వానిస్తూ లేఖ రాశారు. అందులో ట్రంప్ను యూదులకు గొప్ప మిత్రుడిగా అభివర్ణించారు. ట్రంప్ను ఆహ్వానిస్తూ.. వైట్హౌస్కు రాసిన లేఖను అమిర్ ఒహన సోషల్ మీడియాలో పంచుకున్నారు. హమాస్ చెరలో బందీలుగా ఉన్న తమ పౌరులు విడుదలయ్యే విషయంలో ట్రంప్ చూపిన చొరవను అమిర్ ఒహన ప్రశంసించారు. తమ సైనికుల త్యాగం, ప్రధాని నెతన్యాహు సంకల్పం, ఆయనకు ట్రంప్ ఇచ్చిన మనోధైర్యం వల్లే ఈ విజయం సాధించామన్నారు. ట్రంప్ నాయకత్వంలో అమెరికా మిలిటరీ నైతిక విలువల్లోనూ సూపర్ పవర్గా నిలిచిందని కొనియాడారు. బలంతో శాంతిని సాధించొచ్చని అమెరికా అధ్యక్షుడు నిరూపించారన్నారు. 2008లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఇజ్రాయెల్లో పర్యటించిన అనంతరం.. అమెరికా అధ్యక్షుడి స్థానంలో ఉన్నవారు తమ దేశానికి వచ్చి, ప్రసంగించడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న బలమైన బంధాలకు ఈ ఆహ్వానం నిదర్శనమన్నారు. ఎట్టకేలకు శాంతివీచిక ఇజ్రాయెల్-హమాస్ మధ్య సుదీర్ఘ యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఇజ్రాయెల్-హమాస్ తాజాగా అంగీకరించాయి. బందీలు, ఖైదీల విడుదలకు సమ్మతించాయి. ఇజ్రాయెల్, హమాస్ ఒప్పందంపై తొలుత ట్రంప్ ప్రకటన చేశారు. అంగీకరించాయని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.



"ఒకరోజు సింహంగా జీవించడం, వందేళ్లు పాముగా జీవించడానికంటే మేలు."
-రాజు విక్రమాదిత్యుడు



"రాజు ధర్మాన్ని పాటించకపోతే, ప్రజలు దుర్మార్గులవుతారు."
-కృష్ణదేవరాయలు



"యుద్ధం గెలవడం కాదు, శాంతిని నిలుపుకోవడం నిజమైన విజయం."
-సముద్రగుప్తుడు



# మానసిక ఆరోగ్యమే జీవితానికి ఆనందం

● లయన్ డా. హిప్నో పద్మా కమలాకర్
● మెంటల్ హెల్త్ అవేర్నెస్ కోఆర్డినేటర్, లయన్స్ క్లబ్ జిల్లా 320ఎ

మానసిక ఆరోగ్యమే జీవితాన్ని ఆనందంగా ఉండేలా చేస్తుందని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ డైరెక్టర్ లయన్ డా. హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. మానసిక ఆరోగ్యం పై అవగాహన నవోత్సవాలను చేయమని ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఏ.పీ. సింగ్ ఇచ్చిన పిలుపు మేరకు లయన్స్ 320ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా మహేంద్ర కుమార్ రెడ్డి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. 4 నుంచి 12వ తేదీ వరకు ఒక గెస్ట్ ఫ్యాకల్టీ తో జూం మీటింగ్ సాయంత్రం 7గంటల నుంచి 8.30 వరకూ, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, ఆడవారు, మగవారు, విద్యార్థుల రిలేషన్‌షిప్స్, సెల్ఫ్ లవ్, ఇంటి పని ఆఫీస్ పని బ్యాలెన్స్ వంటి అంశాలపై స్కూల్స్ , కాలేజీ, హోమ్స్ లలో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈరోజు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా,నవ, వనితా భారత్ లయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో రామకృష్ణ మఠంలో ఉదయం, బోలక్ పూర్ ఎస్సీ బాలికల వసతి గృహం లో సాయంత్రం మానసిక ఆరోగ్యం పై అవగాహన, వ్యాస రచన పోటీలో గెలిచిన వారికి బహుమతులు, బ్యాగ్ లు, పెన్ను లు, పుస్తకాలను యోగా గురు సరోజని రామారావు, జి.లక్ష్మి, జయశ్రీ , జి.కృష్ణవేణి, సాగర్ల రఘు, పూర్ణ , వేంకటేశ్వర రావు వసతి గృహం హెడ్ సుకన్య ప్రదానం చేశారు. శరీరానికి ఆరోగ్యం ఎంత ముఖ్యమో, మానసిక ఆరోగ్యం అంతకన్నా అవసరమన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో మానసిక ఆరోగ్యమే ఎక్కువ అవసరమని తెలిపారు . మానసిక విశ్రాంతి విలాసం కాదు, అవసరమన్నారు. ప్రతీ వ్యక్తి ప్రతి రోజూ కొద్దిసేపు తమ మనసుని అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని చెప్పారు. ఒత్తిడి , టెన్షన్, ఆందోళనలను అర్థం చేసుకోవాలన్నారు. నిరంతర ఒత్తిడి వల్ల గుండె జబ్బులు, రక్తపోటు వంటి దీర్ఘకాలిక



శారీరక రుగ్మతలకు దారితీస్తుందని తెలిపారు. అందుకే మనసు ప్రశాంతంగా ఉంటేనే శరీరం ఆరోగ్యంగా ఉంటుందనేది శాస్త్రీయ సత్యమన్నారు.విశ్రాంతి లేకపోతే, చిన్న విషయాలకే సహనం కోల్పోతామన్నారు. ప్రతిరోజు 10 నిమిషాలు ధ్యానం, నిద్ర, సామాజిక సంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులకు చిన్న కథలు, సరదా యాక్టివిటీస్, సులభమైన ప్రాక్టికల్ టిప్స్ తెలియజేశారు. మానసిక ఆరోగ్యాన్ని అందరికీ చేరవేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు."హెల్దీ మైండ్ ఉంటేనే హ్యాపీ లైఫ్, మనసు ప్రశాంతంగా ఉంటే జీవితమే పండుగ" అని ఆమె పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై నేడు అఖిలపక్ష పార్టీలు, బీసీ సంఘాల సంయుక్త సమావేశం

● బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈనెల 13న జాతీయ రహదారుల దిగ్బంధం ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ద్వారా పెంచిన బీసీ రిజర్వేషన్ల పై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈనెల 13న జాతీయ రహదారులను దిగ్బంధం చేయాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. శుక్రవారం హైదరాబాదులోని సచివాలయం ముందు ఉన్న మీడియా పాయింట్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బీసీ రిజర్వేషన్ రక్షించుకోవడానికి బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలనే ప్రధాన డిమాండ్ తో తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే రేపు 11వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కళింగ భవన్ లో అఖిలపక్ష పార్టీలు, బీసీ సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, సామాజిక తత్వవేత్తలతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ లను రక్షించుకోవడానికి, తదుపరి బీసీ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేయడానికి రేపు జరిగే అఖిలపక్ష పార్టీలు మరియు బీసీ సంఘాల సమావేశంలో విస్తృతంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రేపు ప్రకటిస్తామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ వ్యతిరేకుల వైఖరిని ఎండగడుతూ, అలాగే హైకోర్టు స్టేను నిరసిస్తూ నేడు తెలంగాణలోని అన్ని జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మల దహనాలాంటి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని హైదరాబాదులోని బషీర్‌బాగ్‌లో ఉన్న బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద, ఉస్మానియా యూనివర్సిటీలో సైతం పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించామని, ఈరోజు జరిగిన ఆందోళనలు ప్రారంభం మాత్రమేనని, రేపటినుండి బీసీ ఉద్యమాన్ని ఉద్యం తో బీసీల తడఖా చూపిస్తామని శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. ఈ మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు, బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బర్ల మని మంజరి సాగర్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్,గూడూరు భాస్కర్ మేరు, నరసింహ, తారకేశ్వరి, సమత యాదవ్,, సంధ్యారాణి,గౌతమి, శారద, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో.. బీజేపీ అభ్యర్థి బీఆర్ఎస్సే

● తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ● తన ఎక్స్ ఖాతా వేదికగా సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్ మహానగరంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఎన్నికల నగారా మోగింది. దీంతో అభ్యర్థుల ఎంపికపై రాజకీయ పార్టీలు తీవ్ర కసరత్తు చేస్తున్నాయి. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ఆ పార్టీ అధిష్టానం ఇప్పటికే ఖరారు చేసింది. ఇక బీఆర్ఎస్ పార్టీ మాత్రం దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతను బరిలో నిలిపింది. అలాగే బీజేపీ సైతం అభ్యర్థిని ప్రకటించేందుకు సిద్ధమవుతుంది. అలాంటి వేళ.. బీజేపీలో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో.. బీజేపీ అభ్యర్థి బీఆర్ఎస్సే అంటూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. కారు గుర్తుకు ఓటు కమల పార్టీ బలిపీఠానికే అంటూ ఆయన హింట్ సైతం ఇచ్చారు. దిక్కుతోచని స్థితిలో బీజేపీ కార్యకర్తలు, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు అంటూ ఆయన ఎద్దేవా చేశారు. చివరగా బీజేపీ ఈక్వల్ టూ బీఆర్ఎస్ అంటూ ఇంగ్లీష్ అక్షరాలతో రాసుకొచ్చారు. చివరగా జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ అంటూ ట్యాగ్ చేశారు. కారు, కమలం గుర్తులు ఉన్న ఫోటోలను ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. 2023 ఏడాది చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఓటరు పట్టం కట్టినా.. హైదరాబాద్ మహానగరంలోని ప్రజలు మాత్రం బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ జంట నగరాల్లో తన ప్రభావాన్ని నిలుపుకోంది. ఆ క్రమంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ వరుసగా మరోసారి గెలిచారు. అయితే ఆయన తీవ్ర అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించారు. దీంతో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఇటీవల ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పేరును ఆ పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం గత ఎన్నికల్లో బరిలో నిలిచి ఓడిన నవీన్ యాదవ్‌కు అవకాశం ఇచ్చింది. అదికూడ గతంలో ఇదే అసెంబ్లీ నియోజకవర్గంలోని ఒక డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా గెలిచి పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. అయితే బీజేపీ మాత్రం అభ్యర్థిని రంగంలోకి దింపేందుకు పలువురి పేర్లను పరిశీలిస్తుంది. అయితే హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేరును నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తాజాగా తెరపైకి తీసుకు వచ్చారు. ఆయనకు గతంలో ఏబీవీపీతో అనుబంధం ఉందంటూ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీనిపై వెంటనే బొంతు రామ్మోహన్ స్పందించారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నాని.. బీజేపీ నుంచి ఎవరు బరిలో దిగే ప్రసక్తే లేదంటూ కుండ బద్దలు కొట్టారు. దీంతో బీజేపీ నుంచి ఎవరు బరిలో దిగనున్నారనే అంశంపై ప్రస్తుత సందిగ్ధత నెలకొంది. అయితే బీఆర్ఎస్‌తో గతంలో అనుబంధం కొనసాగించిన వారే.. బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగనున్నారనే ఒక ప్రచారం అయితే స్థానికంగా సాగుతుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారని సమాచారం. మరోవైపు 2023 ఎన్నికల ఫలితాల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. దీంతో ఆయన చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా పలువురు బీఆర్ఎస్ నేతలు.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ జాబితాలో బొంతు రామ్మోహన్‌తోపాటు ఆయన భార్య సైతం ఉన్నారు. అంతముందు వరకు వీరు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగిన విషయం విదితమే..

# సమ్మర్ డిమాండ్‌కు విద్యుత్ సంస్థల కసరత్తు షురూ...

● ట్రాన్స్ కో , ఎస్‌పీడీసీఎల్ అధికారులతో సమీక్షా సమావేశం ● రాష్ట్రంలో తొలి సారిగా పెద్ద కెపాసిటీ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు.
● అధిక లోడ్ గ్రోత్ ఉన్న సబ్ స్టేషన్లలో 16 ఎంవీఏ కెపాసిటీ పీటీఆర్‌ల ఏర్పాటు ● డిసెంబర్ చివరి నాటికి సమ్మర్ యాక్షన్ పనులు పూర్తి చేయాలి ● సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఆదేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యుత్ డిమాండ్ ఏ ఏడాదికి ఆ ఏడాది పెరుగుతున్నదని, దానికి తగ్గట్టు ట్రాన్స్ కో %ం% డిస్కం అధికారులు సమన్వయము చేసుకుంటూ అదనపు చర్యలు చేపట్టాలని, రానున్న ఎండా కాలంలో డిమాండ్ ఏ స్థాయిలో పెరిగినా విద్యుత్ సరఫరా లో సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని అక్టోబర్ చివరి నాటికి సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనులు ప్రారంభించాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఐఏఎస్ ఆదేశించారు. శుక్రవారం మింట్ కాంపౌండ్ లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో ట్రాన్స్ కో, దక్షిణ పంపిణీ సంస్థ డైరెక్టర్లు, చీఫ్ ఇంజినీర్ల మరియు సూపరింటెండింగ్ ఇంజినీర్లతో సీఎండీ సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే ఏడాది లో గరిష్ట డిమాండ్ 19500 మెగావాట్ల నుండి 20000 మెగావాట్లకు, గ్రేటర్ హైదరాబాద్ లో సైతం డిమాండ్ 5000 మెగా వాట్లకు చేరే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ డిమాండ్ ను తట్టుకోవడానికి గాను, దక్షిణ డిస్కం పరిధిలో 3866 అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లు, 431 పవర్ ట్రాన్స్ ఫార్మర్ల స్థాయి పెంచడం, అదనంగా ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలిపారు. పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని ట్రాన్స్ కో కు సంబంధించిన జూబ్లీ హిల్స్, మాదాపూర్, మణి కొండ, గచ్చి బౌలి, మేడ్చల్, శివారం పల్లి, పటాన్ చేరు, ఆరోగ్య పురం, బొల్లారం, ఎంపీపల్లి, బోరపట్ల, సర్వాపూర్, పలువురు సబ్ స్టేషన్ల లో గల పవర్ ట్రాన్స్ ఫార్మర్ కెపాసిటీ పెంచాలని నిర్ణయించినట్టు తెలిపారు. సీఎండీ ముషారఫ్ ఫరూఖీ మాట్లాడుతూ, స్థలాల కొరతను అధిగమించడం కోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్థలాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సాంకేతికంగా చర్యలు తీసుకున్నామన్నారు. దానిలో భాగంగా సంస్థ పరిధిలో మొట్టమొదటి సారిగా 1000 కేవీఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరం లో 70 శాతానికి మించి లోడ్ ఎదుర్కొనే 500 కెవీఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ ల స్థానంలో 1000 కెవీఏ కెపాసిటీ గల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే విధంగా 33/ 11 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలో ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో గల సబ్ స్టేషన్లలో గరిష్ట కెపాసిటీ కలిగిన 16 ఎంవీఏ , పీటీఆర్ (పవర్ ట్రాన్స్ ఫార్మర్) లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పెద్ద కెపాసిటీ కలిగిన ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు వలన స్థలాల కొరత చాలా వరకు తగ్గిందని సీఎండీ అన్నారు. డిమాండ్ పెరగనున్న ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్ర స్థాయి అధికారులతో సమావేశమై, క్షుణ్ణంగా పరిశీలించి ఒక వారం రోజుల్లో ప్రణాళికలు రూపొందించాలని, దానికి తగ్గట్టు ఈ నెల చివరి వరకు రిపేర్ %ం% మెయింటెనెన్స్ పనులకు సంబంధించిన పనులు మొదలు పెట్టాలని సీఎండీ సూచించారు. ఈ పనులన్ని డిసెంబర్ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రాన్స్ కో డైరెక్టర్ లు సంపత్ కుమార్, లతా వినోద్, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్లు డా. నరసింహులు, శివాజీ, ట్రాన్స్ కో చీఫ్ ఇంజినీర్లు చిరంజీవి, వాసుదేవ రావు, డిస్కం చీఫ్ ఇంజినీర్లు పాండ్య, నరసింహ స్వామి, బాల స్వామి, ఆనంద్, కామేష్, ప్రభాకర్ ఇతర సూపరింటెండింగ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పండుగ చేసుకుంటోంది

● కేంద్రం బీసీలను తొక్కిపెడుతుంటే వారికి సంతోషమా?
● బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ ● పరిగిలో బీసీ సంఘాల ధర్నా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీజేపీ పార్టీ అధికారంలో ఉండి తెలంగాణలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించకుండా బీసీలకు అన్యాయం చేయడాన్ని నిరసిస్తూ , అలాగే బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వము ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు జరిగాయి. ఈ మేరకు శుక్రవారం పరిగి అమరవీరుల చౌరస్తా (కొడంగల్ చౌరస్తా) నుండి బస్టాండ్ వరకు ర్యాలీ చేసి బస్టాండ్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల నాయకులతో బహుజనులతో విద్యార్థిని విద్యార్థులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ జాతీయ కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీలు ఎంత ఉంటే అంత రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి అది నెరవేర్చే భాగంలో తెలంగాణ కాంగ్రెస్ అధినేత రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించుటకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి షెడ్యూల్లో చేర్చాలని రాష్ట్రపతికి పంపించినప్పటికీ రాష్ట్రపతి ఆమోదం చేయకపోవడంతో మళ్లీ ఆర్డినెన్స్ ద్వారా గవర్నర్ కు పంపినప్పటికీ గవర్నర్ మళ్లీ కేంద్రానికి పంపి ఆమోదం చేయకుండా బీసీలకు అన్యాయం జరిగేలా చేస్తున్నారని ఆరోపించారు. ఎలాగైనా బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలో రిజర్వేషన్ కల్పించాలని ఒక ప్రత్యేక డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఒక ప్రత్యేక చట్టం ద్వారా మళ్లీ షెడ్యూల్ విడుదల చేసి నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వద్ద ఈ సమస్య పెండింగ్ ఉండటంతో కోర్టు స్టే విధించడంతో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో పండుగ చేసుకోవడం చూస్తుంటే బీసీలను ఎలాగైనా పైకి రానీయకుండా అణగ తొక్కుతున్నవారి సంతోషం తెలియజేయడం ఎంతవరకు సమంజసం ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయుటకు టీఆర్ఎస్ బీజేపీ మిగతా పార్టీలు ఏకగ్రీవ ఆమోదం తెలియజేసి కోర్టులో ఇంప్లీడ్ కాకుండా బీసీలకు అన్యాయం చేశారన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ బీసీల రిజర్వేషన్ కై పోరాటం చేయాలన్నారు. బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ లాల్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ వచ్చేవరకు ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని బీజేపీ బీఆర్ఎస్ కుట్రను తిప్పి కొట్టి మనం రిజర్వేషన్ సాధించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ , ఘనమని శ్రీనివాస్, బట్టల నర్సింలు,వెంకటేశ్వర స్వామి స్వామి దేవాయం బోర్డు మెంబర్ గోపాల్, డా. నరేందర్, మైపాల్, బాలు, రామన్న మాదిగ, గని బాయ్, బహుజనులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాందేవ్ హాస్పిటల్‌లో మహిళలకు ఉచిత వైద్య శిబిరం

● నేషనల్ బెనిఫిట్స్ అవకాశం ● హాస్పిటల్ నేషనల్ బెనిఫిట్స్‌తో కలిసి (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ● రాందేవ్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉచిత రజోనివృత్తి ఆరోగ్య శిబిరం తేదీ: 11 అక్టోబర్ 2025, శనివారం స్థలం: 4వ అంతస్తు సమయం: ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రపంచ రజోని వృత్తి దినోత్సవ సందర్భంగా (జీవనశైలి వైద్యం) వృత్తి నిర్వహించబడును రాందేవ్ మెమోరియల్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ జోబు, ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమందరం ఆరోగ్యకరమైన జీవనశైలిని ఆచరించుకుందాం సాత్వికాహారం, నియమిత వ్యాయామం, తగిన నిద్ర, మానసిక ప్రశాంతతతో స్త్రీలు ఆత్మవిశ్వాసం, శక్తి, సౌందర్యంతో వయస్సును సులభంగా ఎదుర్కోవాలని సూచించారు. ముందస్తు నమోదు తప్పనిసరిగా వివరాల కోసం సెల్ నెంబర్ 7207687070 కు సంప్రదించాలని కోరారు. ఉచిత నిపుణుల సలహాలు జీవనశైలి కన్సల్టేషన్లు: (ప్రసూతి అండ్ స్త్రీరోగ నిపుణులు జనరల్ ఫిజీషియన్ ఆర్థోపెడిక్ నిపుణులు, కార్డియాలజిస్ట్ థెరపిస్ట్, యోగా థెరపిస్ట్, ఫిజియోథెరపిస్ట్, డైటీషియన్, ఉచిత రక్త, రేడియాలజీ అండ్ ఇతర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సి బి పి, సి యు ఈ, ఆర్ బి ఎస్, విటమిన్ డి, విటమిన్ బి, సీరం కాల్షియం, ఛాతీ ఎక్స్‌రే, మామోగ్రఫీ, పైల్వో స్కాన్, న ఈసీజీ / టు డి ఈ సి హెచ్ ఓ, అల్ట్రాసౌండ్, హెచ్ పి వి కో-టెస్ట్ (బోన్ మినరల్ డెన్సిటీ) ఆంకాలజీ న్యూరో ఆసెస్‌మెంట్, స్త్రీల ఆరోగ్యానికి అంకితమైన ఒక సువర్ణావకాశం అని తెలిపారు. రామ్‌దేవరావు హాస్పిటల్, కూకట్‌పల్లి. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఛాయాదేవి (హెచ్ ఓ డి ఓ బి జి) రిటైర్డ్ ప్రొఫెసర్ గాంధీ మెడికల్ కాలేజ్, డాక్టర్ ప్రమోదిని, డాక్టర్ మంజుల, డాక్టర్ సుప్రియ, డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ రాజేష్, డాక్టర్ లక్ష్మీ కమలాకర్ కమలాకర్ పాల్గొంటారని తెలిపారు.

## రూ.750 కోట్ల భూమిని ఆక్రమించి బౌన్సర్లు, వేట కుక్కలతో కాపలా..

# కబ్జా నుంచి కాపాడిన హైడ్రా

హైదరాబాద్: బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.750 కోట్ల విలువైన భూమిని అధికారులు కాపాడారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకుని అందులో షెడ్లు నిర్మించాడు. ప్రభుత్వ భూమిని అడ్డగా చేసుకుని భూభ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.

ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జలమండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో



షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది.


**తెలంగాణ ప్రభుత్వము**
రెవెన్యూ విభాగము
ఫారం - 6
**ప్రాథమిక నోటిఫికేషన్**

(భూసేకరణ, పునరావాస, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు "హేతు బద్ధమైన పరిహారపు పొందే హక్కు చట్టం 2013 కేంద్ర చట్టం - 30/2013) యొక్క సెక్షన్ 11 (1) మరియు రాష్ట్ర రూల్ 19(1) అనుసరించి

ఆర్.ఓ.సి. ఫైల్ నెం. ఎ/7036/2016 తేది: 11-09-2025
కలెక్టరు ఫైల్ నెం. సి/20220/5/2025 తేది: 17-09-2025

తెలంగాణ ప్రభుత్వం మంచిర్యాల జిల్లా కలెక్టరు గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరచిన మంచిర్యాల్ జిల్లా, జైపూర్ మండలము బేతుపల్లి గ్రామములోని విస్తీర్ణము ఎ. (2.10) గుంటల భూమి ప్రజా ప్రయోజన నిమిత్తము అనగా IK-1 & IK-1A ఇంక్లైన్ మైన్స్ ను ఇందారం ఓపెన్ కాస్ట్ "ఫేస్-I (Indaram Khani Opencast Phase-I) లో విలీనం చేసినందున దిగువ చూపిన భూమి అవసరమై యున్నదని భావించినందున భూసేకరణ, పునరావాస, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11 (1) అనుసరించి భూసేకరణ నిమిత్తం ప్రకటన జారీచేయడమైనది.

భూసేకరణ పునరావాస, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు "హేతు బద్ధమైన పరిహారపు పొందే హక్కు, చట్టం 2013 సవరణ కొరకు ఉద్దేశించి జారీ చేసిన ఆర్డినెన్స్ నెం. 4/2015, తేది 03-04-2015 సెక్షన్ 10-ఏ (1) (ఇ) ప్రకారంగా మినహాయించిన సెక్షన్ 3 (ఇ) ఆఫ్ ఎల్.ఎ.ఆర్.ఆర్. యాక్ట్ 2013 రెడ్ విత్ రూల్ 2 (1) (ఓ) ఆఫ్ టి. ఎస్. ఆర్. ఎఫ్. సి. టి. ఎల్. ఎ. ఆర్. ఆర్. రూల్స్ 2014 ద్వారా సంక్ర మించిన అధికారములతో చాప్టర్ 2 లోని సామాజిక ప్రభావము అధ్యయనం నిర్ధిక మరియు చాప్టర్ 3 ప్రకారము ఆహార భద్రతా పరిరక్షణ మినహాయింపు (G.O.Ms.No. 04, Energy (Budget/A1) Department తేది: 11-06-2020) ఇవ్వ బడుటవలన పేర్కొనిన భూములకు భూసేకరణ ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూల్
(గ్రామము: బేతుపల్లి మండలం: జైపూర్ జిల్లా: మంచిర్యాల)

| క్ర. సం | SDR | సర్వే నెం. | విస్తీర్ణం | భూమి రకం | పట్టాదారు పేరు/తండ్రి/భర్త పేరు | అనుభవదారు /తండ్రి/భర్త | పెట్టు/కట్టడాలు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 580 /13 | 580 | 1.0500 | పట్టా | గొరిపెల్లి రవీరాజు భర్త రాజయ్య | గొరిపెల్లి రవీరాజు భర్త రాజయ్య | లేవు |
| 2 | 580 /14 | 580 | 1.0500 | పట్టా | గొరిపెల్లి లక్ష్మి భర్త శంకరయ్య | గొరిపెల్లి లక్ష్మి భర్త శంకరయ్య | లేవు |
| మొత్తం విస్తీర్ణం | | | 2.1000 | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరావాస, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు "హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) అనుసరించి సంబంధిత వ్యక్తులందరికి తెలియజేయు నిమిత్తం ఇవ్వడమైనది. ఇట్టి భూసేకరణ వలన ఎలాంటి కుటుంబాలు నిర్వాసితులు కావడం లేదు కావున పునరావాస, పునరావాస కల్పించడం అవసరం లేదు. భూమి యొక్క స్కెచ్ మరియు వివరములు పనివేళల్లో మంచిర్యాల జిల్లా కలెక్టర్, మంచిర్యాల వారి కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును. తదుపరి తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, మంచిర్యాల మరియు భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి గారు ఎంత భూమిని స్వాధీనం చేసుకోవాలో నిర్ణయించుటకు సెక్షన్ 12 ప్రకారం అధికారులు, ఉద్యోగులు వారి వద్ద పని చేసే కార్మికులను సైతం సెక్షన్ ప్రకారం ... భూమిలో ప్రవేశించుటకు అధికారం కలిగి ఉంటారు.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణ కు ప్రకటించిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, మంచిర్యాల్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఆ నోటిఫికేషన్ లో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు అనగా అమ్మకాలు, కొనుగోలు / తాకట్టు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపించిన భూముల భూసేకరణ విషయంలో భూ యజమానులకు ఏదైనా అభ్యంతరములున్నచో అట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలోపు జిల్లా కలెక్టర్, మంచిర్యాల మరియు భూసేకరణ అధికారి/ రెవెన్యూ డివిజనల్ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/ భూసేకరణ అధికారి, మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, మంచిర్యాల — సం/ అదనపు కలెక్టర్, మంచిర్యాల — సం/ జిల్లా కలెక్టర్, మంచిర్యాల
DIPR.Ro.No.688/LA-PP/ADVT/PUB/2025-26



# దక్షిణాదిలో సీఎంగా చంద్రబాబు

# అరుదైన రికార్డు!



**దక్షిణాదిలో 15 ఏళ్ల ప్రస్థానం.. ఘనత సాధించిన మూడో రాజకీయ నేతగా గుర్తింపు**

**ఉమ్మడి ఏపీ, నవ్యాంధ్ర సీఎంగా సుదీర్ఘకాలం పనిచేసిన రికార్డు**

**సంక్షోభాలను ఎదుర్కొని, సంస్కరణలతో పాలన సాగించిన నేత**

**హైదరాబాద్ ఐటీ అభివృద్ధి, విద్యుత్ సంస్కరణల్లో కీలక పాత్ర**

**సాధారణ కుటుంబం నుంచి వచ్చి అరుదైన రాజకీయ మైలురాయి**

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా జీవితంలో మరో అసాధారణ మైలురాయిని చేరుకున్నారు. రాజకీయ కుటుంబ నేపథ్యం, బలమైన పునాది లేకుండా తిరుపతికి సమీపంలోని ఒక చిన్న గ్రామం నుంచి ప్రస్థానం మొదలుపెట్టిన ఆయన, ముఖ్యమంత్రి హోదాలో ఏకంగా 15 సంవత్సరాల అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఇది నాలుగోసారి. 1995, సెప్టెంబర్ 1న ఆయన సీఎంగా పగ్గాలు చేపట్టారు. ఆనాటి నుంచి నేటి వరకు ఆయన పదవీకాలాన్ని లెక్కిస్తే .. ముఖ్యమంత్రిగా ఆయన 15 ఏళ్లు పూర్తి చేసుకున్న అసాధారణ నేతగా నిలిచారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

'నారా చంద్రబాబు నాయుడు' అనే ఆయన ఒకప్పుడు సామాన్యుడు! కానీ... ఆయనది అసామాన్య ప్రస్థానం! 'ఒక్క చాన్స్' అని ప్రజలను వేడుకుని గద్దెనెక్కుతున్న రోజుల్లో... ఆయన 'వన్స్మోర్' అంటూ మళ్లీమళ్లీ సీఎం అయ్యారు. ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాల మార్కు దాటిన అసాధారణ నేతగా సరికొత్త రికార్డు సృష్టించారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టడం ఇది నాలుగోసారి! ఎన్టీఆర్తో విభేదించి 1995 సెప్టెంబరు 1న చంద్రబాబు తొలిసారి సీఎం అయ్యారు. ఇప్పటిదాకా ఆయన పదవీకాలాన్ని లెక్కిస్తే.. నేటితో సీఎంగా ఆయన 15 సంవత్సరాలు పూర్తి చేసుకుంటారు.

**దక్షిణాదిలో కొందరికే ఈ ఘనత: :**

దేశంలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రులుగా పనిచేసిన నేతలు చాలా మంది ఉన్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాల్లో ఈ ఘనత సాధించిన నాయకులు అతి కొద్ది మంది మాత్రమే. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి (దాదాపు 19 ఏళ్లు), పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి (16 ఏళ్లకు పైగా) తర్వాత, దక్షిణ భారతదేశంలో 15 ఏళ్ల రికార్డును అధిగమించిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడే కావడం విశేషం. ఎంజీ రామచంద్రన్, జయలలిత, రామకృష్ణ హెగ్డే వంటి ప్రముఖులు కూడా తమ రాజకీయ జీవితంలో ఈ మార్కును చేరుకోలేకపోయారు.

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రికార్డు: :**

ఇక తెలుగు నేలపై ముఖ్యమంత్రులు అయిన వారిలో అత్యధికాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు రికార్డు ఇప్పట్లో ఎవరూ చేరుకునే పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన రికార్డు కూడా చంద్రబాబు నాయుడు ఖాతాలోనే ఉంది. ఆయన ఉమ్మడి ఏపీకి 8 ఏళ్ల 255 రోజులు సీఎంగా సేవలందించారు. ప్రస్తుతం నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా ఆయన పదవీకాలం ఆరేళ్లా 110 రోజులు పూర్తి చేసుకుంది. మొత్తంగా ఈ రెండు కాలాలను కలిపితే 15 ఏళ్ల మార్కును దాటారు. . ఈ రోజుతో 15 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న చంద్రబాబు తర్వాత ఎక్కువ కాలం పనిచేసిన తెలుగు వారిలో కాసు బ్రహ్మానందరెడ్డి రెండోస్థానంలో ఉన్నారు. ఆయన ఏడేళ్ల 21 రోజులు సీఎంగా పనిచేశారు.





మూడో స్థానంలో ఎన్టీఆర్ నిలిచారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడుగా పార్టీ పెట్టిన 9 నెలల్లోనే చారిత్రక విజయాన్నిఅందుకున్న ఎన్టీఆర్ మూడు విడతల్లో కలిపి 7 ఏళ్ల 194 రోజులు సీఎంగా ఉన్నారు. నాలుగో స్థానంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 5 ఏళ్ల 111 రోజులు, ఐదో స్థానంలో నీలం సంజీవరెడ్డి 5 ఏళ్ల 51 రోజులు సీఎంగా కొనసాగారు.

**విజన్తో కూడిన సంస్కరణలు: :**

చంద్రబాబు నాయుడు పాలనా విధానం ఎప్పుడూ దూరదృష్టితో కూడిన సంస్కరణల చుట్టూ తిరుగుతుంది. సింగపూర్ వ్యవస్థాపక ప్రధాని లీ క్వాన్ యూ పాలన స్ఫూర్తితోనే ఆయన విజన్-2020, విజన్-2047 వంటి లక్ష్యాలను రూపొందించారు. ఆయన తీసుకునే నిర్ణయాలు మొదట్లో వ్యతిరేకతను ఎదుర్కొన్నా, వాటి ఫలితాలు భవిష్యత్తు తరాలకు మేలు చేస్తాయని పదేపదే నిరూపితమైంది. హైదరాబాద్ ఐటీ రంగానికి ఊపిరి పోసిన హైటెక్ సిటీ నిర్మాణం, లక్షల మందికి ఉపాధి కల్పించడం ఇందులో ప్రధానం.ఎక్కువ ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతి ఇవ్వడం ద్వారా నేడు తెలుగు రాష్ట్రాల్లో ఇంటికో ఇంజనీరు ఉండే పరిస్థితికి పునాది వేశారు. 1999లో చేపట్టిన విద్యుత్తు సంస్కరణలు అప్పట్లో రాజకీయంగా పార్టీకి నష్టం కలిగించినా, నేడు కోతలు లేని విద్యుత్ సరఫరాకు దారి తీశాయి. నదుల అనుసంధానం చేపట్టి, గోదావరి నీటిని కృష్ణా జలాలతో కలిపారు. అమరావతి రూపంలో ఒక బృహత్తర నగరాన్ని నిర్మించాలనే గొప్ప కల ఆయన విజన్కు నిదర్శనం.

**సంస్కరణలకు ఆద్యుడు.. :**

'ప్రజలకు సుపరిపాలన అందించడం అంటే జనాకర్షక పథకాలు అందించినంత తేలిక కాదు. అది అత్యంత క్లిష్టమైన కర్తవ్యం' అన్న సింగపూర్ వ్యవస్థాపక ప్రధాని లీక్వాన్యూ మాటలంటే చంద్రబాబుకు అత్యంత ఇష్టం. లీక్వాన్ యూ సింగపూర్ ప్రధాని అయ్యే నాటికి అది ఓ సంక్షుభిత దేశంగా ఉంది. దేశాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో ప్రజల ముందు ఆయన ఓ విజన్ ఉంచారు. దాన్ని తు.చ. తప్పకుండా అమలు చేశారు. దాని ఫలితమే నేటి సింగపూర్. లీక్వాన్ యూలోని ఈ విజనే చంద్రబాబును ఆకర్షించింది. విజన్-2020.. విజన్ -2047 అలా రూపుదిద్దుకున్నవే. చంద్రబాబు సీఎంగా తీసుకునే నిర్ణయాలకు తొలుత తీవ్ర వ్యతిరేకత వస్తుంది. వాటి ఫలాలు మాత్రం భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని మళ్లీమళ్లీ రుజువవుతోంది. ఎదురైన రాజకీయ సంక్షోభాలను తట్టుకుని నిలబడటం, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సంస్కరణలు చేపట్టడం చంద్రబాబు రాజకీయ ప్రస్థానంలో కీలక ఘట్టాలు. 1995 సెప్టెంబరు 1న పార్టీలో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల్లో తొలిసారి ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన పాలనలో చేపట్టిన అనేక సంస్కరణలు తొలుత విమర్శలకు దారితీసినా, భవిష్యత్తులో అద్భుత ఫలితాలనిచ్చాయి. హైదరాబాద్ను ఐటీ హబ్గా మార్చడంలో భాగంగా హైటెక్ సిటీకి పునాది వేయడం, విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన మార్పులు, ఇంజనీరింగ్ విద్యను ప్రోత్సహించడం వంటి నిర్ణయాలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి.

**ఇబ్బడి ముబ్బడిగా ఇంజనీరింగ్ కాలేజీలు :**

ఇబ్బడి ముబ్బడిగా ఇంజనీరింగ్ కాలేజీలు మంజూరు చేస్తున్నారని నాడు గగ్గోలు పెట్టారు. నేడు తెలుగునాట ఇంటికో ఇంజనీరు ఉన్నాడంటే అది బాబు చలువే అంటారు. హైదరాబాద్ నేడు ఐటీ హబ్గా లక్షల మందికి ఉపాధి చూపుతోందంటే... మాదాపూర్ కొండల్లో హైటెక్ సిటీకి చంద్రబాబు వేసిన పునాదే కారణం. 1999లో విద్యుత్తు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. దీనిపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత వచ్చింది. దీనివల్ల రాజకీయంగా టీడీపీ నష్టపోయింది. కానీ... నాటి విద్యుత్తు సంస్కరణల ఫలితంగా కోతలు, ఓల్టేజీ సమస్యలు తెలియని రోజులు వచ్చాయి. నదుల అనుసంధానాన్ని చేపట్టి... గోదావరి నీటిని కృష్ణా జలాలతో కలిపారు. 'అమరావతి' పేరుతో ఒక బృహత్ నగరాన్నే నిర్మిస్తున్నారు. ఇలాంటి పెద్ద కలలు కనడం... వాటిని సాకారం చేసేందుకు నిరంతరం కృషి చేయడం... సంపద సృష్టించడం... సంక్షేమం అమలు చేయడం! సీఎంగా చంద్రబాబు అనుసరిస్తున్న మార్గమిదే!

ఓ కుగ్రామం నుంచి మొదలైన ఆయన ప్రయాణం, 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా సాగడం ఆయన రాజకీయ దార్శనికతకు నిదర్శనమని విశ్లేషకులు భావిస్తున్నారు.

**- బి.వి.రమణ, 9440740015**

## ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేదు!

తిరుపతికి కాస్తంత దూరంలో సరైన రోడ్డు కూడా లేని ఓ కుగ్రామంలో నడక మొదలు పెట్టారు. విద్యార్థి నేతగా ప్రస్థానం ప్రారంభించారు. ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనే... చంద్రబాబు నాయుడు! తన ప్రజా రాజకీయ జీవితంలో ఆయన మరో మైలురాయి దాటనున్నారు. శుక్రవారంతో (అక్టోబరు 10) ముఖ్యమంత్రి పదవిలో ఆయన 15 ఏళ్ల కాలాన్ని పూర్తి చేసుకోనున్నారు. దేశంలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రులుగా చేసిన వారి జాబితా పెద్దదే ఉంటుంది. కానీ, దక్షిణ భారతంలో అలాంటి ఘనత కొందరికే దక్కింది. కరుణానిధి 18 ఏళ్ల 362 రోజులపాటు సీఎంగా పదవిలో ఉన్నారు. పుదుచ్చేరి సీఎంగా ఎన్.రంగస్వామి 16 ఏళ్లకుపైగా ఆ పదవిలో ఉన్నారు. వారిద్దరి తర్వాత ఇప్పుడు దక్షిణాదిలో చంద్రబాబు మాత్రమే '15 ఏళ్ల రికార్డు'ను అధిగమించారు. ఎంజీ రామచంద్రన్, ఈకే నయనార్, జయలలిత, రామకృష్ణ హెగ్డే వంటి నాయకులు కూడా తమ జీవిత కాలంలో 15 ఏళ్లపాటు సీఎంగా కొనసాగలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు అత్యధిక కాలం సీఎంగా పని చేసిన రికార్డు కూడా చంద్రబాబు ఖాతాలోనే ఉంది. ఆయన ఉమ్మడి ఏపీకి 8 ఏళ్ల 255 రోజులు సీఎంగా చేశారు. నవ్యాంధ్ర సీఎంగా ఆయన పదవీకాలం నేటికి ఆరేళ్లా 110 రోజులు! వెరసి... 15 ఏళ్లపాటు సీఎంగా ఉన్న అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు.



## సంక్షోభాలే సోపానాలు..



సంక్షోభాలను ఎదుర్కోవడం... సంస్కరణలతో ముందుకు సాగడం! సీఎంగా చంద్రబాబు పంథా ఇదే చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితం సంక్షోభాలు, సంస్కరణల పంథాలో సాగింది ! టీడీపీలో నెలకొన్న సంక్షోభాన్ని నిలువరించి పార్టీని.. పార్టీ క్యాడర్ను నిలబెట్టుకునేందుకు అనివార్య పరిస్థితుల్లో ఎన్టీఆర్తో విభేదించి 1995 సెప్టెంబరు1న చంద్రబాబు తొలిసారి సీఎంగా పదవీబాధ్యతలు చేపట్టారు. పెనుసంక్షోభం నుంచి పార్టీని నిలబెట్టారు. ఆ తర్వాత 2004 ఎన్నికల్లో ఓటమి తర్వాత సుదీర్ఘకాలం అధికారానికి టీడీపీ దూరంగా ఉండిపోయింది. పదేళ్లపాటు అధికారానికి దూరంగా ఉన్నా, ... పార్టీని పదిలంగా కాపాడుకుంటూ వచ్చారు. 2014లో విభజిత నవ్యాంధ్రలో గెలిచి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక. గతంలో ఎన్నడూ చూడని నిర్బంధాన్ని టీడీపీ నాయకత్వం చూసింది. , కనీవినీ ఎరుగని నిర్బంధాన్ని, అరెస్టును సైతం ఎదుర్కొన్నా రు. అయినప్పటికీ, ఆ సంక్షోభాన్ని అధిగమించి, 2024లో భారీ మెజార్టీతో కూటమితో కలిసి తిరిగి అధికారంలోకి రావడం ఆయన అసామాన్య పోరాట పటిమకు నిదర్శనం. ప్రజలకు సంపద సృష్టించడం, సంక్షేమం అమలు చేయడమే లక్ష్యంగా ఆయన పాలన కొనసాగుతోంది. ఏకంగా చంద్రబాబును అరెస్టు చేసి జైలుకు పంపారు. అలాంటి సంక్షోభాన్ని సైతం అధిగమించి 2024లో భారీ మెజార్టీతో కూటమితో కలిసి టీడీపీ తిరిగి అధికారంలోకి వచ్చింది.

# యోగ్‌రాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు



టీమిండియా దిగ్గజ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తండ్రి యోగ్రాజ్ సింగ్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎప్పుడూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే యోగ్రాజ్.. తాజాగా మరోసారి తన 'బోల్డ్ కామెంట్స్'తో తెరమీదకు వచ్చాడు. ఈసారి యువీ కెరీర్ గురించి కాకుండా.. తమ వ్యక్తిగత జీవితాల గురించి యోగ్రాజ్ మాట్లాడటం విశేషం. యువీకి కోచ్గా వ్యవహరించిన యోగ్రాజ్ చిన్ననాటి నుంచే అతడికి చుక్కలు చూపించేవాడట. క్రికెటర్గా తాను అనుకున్న శిఖరాలకు చేరుకోలేకపోయానన్న కసిని కుమారుడి మీద తీర్చుకున్నట్టు గతంలో పలు సందర్భాల్లో చెప్పిన యోగ్రాజ్.. మరోసారి ఈ విషయం గురించి మాట్లాడాడు.

**ఏదో ఒకరోజు యువీ చచ్చిపోతాడని..**

లక్ష్యం దిశగా నడిపించేందుకు ఒక రకంగా యువీని హింసించానన్న యోగ్రాజ్.. తన తల్లి మరణశయ్యపై ఉన్నపుడు మనుమడి గురించి బెంగపడిందని తెలిపాడు. ఒకవేళ ఇలాగే ప్రవర్తిస్తే ఏదో ఒకరోజు యువీ చచ్చిపోతాడని బాధ పడిందని.. అయినా తన మనసు మాత్రం కరుగలేదన్నాడు. యువీని ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకడిగా తీర్చిదిద్దడం కోసమే అలా చేశానని పేర్కొన్నాడు.వాడు నన్ను బాపూ అని పిలిచాడు ఇక యువీ పిల్లల గురించి ప్రస్తావన రాగా.. "నా మనుమడు ఓరియోన్ పుట్టిన రెండేళ్ల తర్వాత వాడిని చూశాను. వాడికి ఒక్క ముక్క పంజాబీ కూడా మాట్లాడటం రాదని యువీ నాతో చెప్పాడు. అయితే, ఆ తర్వాత రెండు సెకన్లలోనూ వాడు నన్ను బాపూ అని పిలిచాడు.ఇప్పటికీ ఎప్పుడైనా ఫోన్లో మాట్లాడితే నన్ను బాపూ అనే అంటాడు. నిజానికి యువీ-హాజిల్ కీచ్లకు పిల్లలు పుట్టే అవకాశం లేదని డాక్టర్లు చెప్పారు. అయితే, వారికి ఓరియోన్తో పాటు కుమార్తె ఆరా కూడా జన్మించింది. కానీ వాళ్ల పిల్లల్ని నాతో ఎక్కువగా కలవనివ్వరు. యువీ గనుక తన పిల్లల్ని.. నాకు అప్పగిస్తే వారికీ అదే 'గతి' పట్టిస్తా ఏదేమైనా యువీ గనుక తన పిల్లల్ని నాకు ఒక్కసారి అప్పగిస్తే.. వారి తండ్రికి పట్టిన గతే వాళ్లకూ పడుతుంది. నిప్పులో కాలిస్తేనే కదా బంగారం మెరుపు బయటపడేది. కాబట్టి నేను యువీ మాదిరే అతడి పిల్లల విషయంలోనూ ఎలాంటి దయా, కరుణా చూపను.నా గురించి తెలుసు కాబట్టే నన్ను యువీ దూరం పెట్టాడు. పిల్లలతో కలవనివ్వడు. ఏదేమైనా ఓరియోన్ నా తండ్రి పునర్జన్మే అని నా కొడుకు- కోడలు చెప్పడం సంతోషాన్నిచ్చింది. నా చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాను" అని యోగ్రాజ్ ఎస్ఎమ్వీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకడు యువీ కాగా యువీ స్కేటర్ కావాలని అనుకుంటే.. అతడి తండ్రి యోగ్రాజ్ మాత్రం యువీని క్రికెటర్ చేయాలనే సంకల్పంతో ఉండేవాడు. అందుకు తగ్గట్టుగానే యువీని అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకడిగా తీర్చిదిద్దాడు. టీమిండియా 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే వరల్డ్కప్ గెలవడంలో బ్యాటింగ్ ఆల్‌రౌండర్ యువీది కీలక పాత్ర.ఎడమచేతి వాటం బ్యాటర్ అయిన యువీ తన అంతర్జాతీయ కెరీర్లో టీమిండియా తరపున 40 టెస్టుల్లో 1900, 304 వన్డేల్లో 8701, టీ20లలో 1177 పరుగులు సాధించాడు. ఇక లెఫ్టార్మ్ ఆర్థోడాక్స్ స్పిన్నర్ ఖాతాలో 9 టెస్టు, 111 వన్డే, 28 టీ20 వికెట్లు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. యువీ తల్లి షబ్నమ్ము విడాకులు ఇచ్చిన యోగ్రాజ్.. ఆ తర్వాత నీనా బుంధేల్ అనే నటిని పెళ్లి చేసుకున్నాడు. ఇక యువీ కెరీర్ పదే పదే ఆరోపిస్తూ ఉంటాడన్న సంగతి తెలిసిందే.

# సంజూని పక్కనపెట్టడంపై కైఫ్ అసంతృప్తి



ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీస్ కోసం భారత జట్టు ఎంపికపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వికెట్ కీపర్-బ్యాటర్ సంజూ శాంసన్ను పక్కనపెట్టి, యువ ఆటగాడు ధ్రువ్ జురెల్కు అవకాశం ఇవ్వడాన్ని ఆయన తప్పుబట్టాడు.ఇది సెలెక్టర్లు తీసుకున్న సరైన నిర్ణయం కాదని స్పష్టం చేశారు.ధ్రువ్ జురెల్ అద్భుతమైన ఆటగాడని, భారత క్రికెట్ భవిష్యత్తు అతడేనని కైఫ్ ప్రశంసించారు. వెస్టిండీస్తో జరిగిన టెస్టులో జురెల్ చేసిన సెంచరీ అతని ప్రతిభకు నిదర్శనమని అన్నారు. "జురెల్ చాలా చక్కగా ఆడాడు. అతను కచ్చితంగా భవిష్యత్ స్టార్. కానీ సంజూ శాంసన్ను పక్కనపెట్టడం మాత్రం తప్పుడు నిర్ణయం. ఎందుకంటే 5వ లేదా 6వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి జురెల్ కంటే శాంసన్ చాలా ఉత్తమమైన ఆటగాడు" అని కైఫ్ తన యూట్యూబ్ ఛానల్లో అభిప్రాయపడ్డారు.లోయర్ ఆర్డర్లో భారీ షాట్లు, ముఖ్యంగా సిక్సర్లు కొట్టగల ఆటగాడు అవసరమని, ఆ సామర్థ్యం శాంసన్కు పుష్కలంగా ఉందని కైఫ్ వివరించారు. "ఆ స్థానంలో స్పిన్నర్లపై సిక్సర్లు బాదగల ఆటగాడు కావాలి. ఆసియా కప్లో సంజూ సత్తా ఏంటో మనం చూశాం. అతడు ఆస్ట్రేలియాకు వెళ్లి ఉంటే, ఆడమ్ జంపాలాంటి స్పిన్నర్లను సులభంగా ఎదుర్కొని భారీ షాట్లు ఆడేవాడు. ఐపీఎల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన టాప్-10 ఆటగాళ్లలో సంజూ ఒకడు. ఆస్ట్రేలియా పరిస్థితులకు అతను సరిగ్గా సరిపోతాడు" అని పేర్కొన్నాడు. సెలెక్టర్లు కేవలం ఇటీవలి ఫామ్ను మాత్రమే పరిగణనలోకి తీసుకుని, ఎప్పటినుంచో నిలకడగా రాణిస్తున్న సంజూ లాంటి ఆటగాళ్లను విస్మరించడం సరికాదని కైఫ్ హితవు పలికాడు.కాగా, భారత జట్టులో కేఎల్ రాహుల్ ప్రధాన వికెట్ కీపర్గా కొనసాగుతున్నాడు. రిషబ్ పంత్ గాయం కారణంగా అందుబాటులో లేకపోవడంతో రెండో వికెట్ కీపర్ స్థానం కోసం పోటీ ఏర్పడింది. మిడిలార్డర్లో అవసరమైతే మెరుగ్గా ఆడగలడనే ఉద్దేశంతోనే సంజూ కంటే జురెల్కు ప్రాధాన్యం ఇచ్చినట్లు సెలెక్టర్ల చైర్మన్ అజిత్ అగార్కర్ చెప్పినట్లు తెలిసింది. ఆసియా కప్ టీ20 టోర్నీలో శాంసన్ 5వ స్థానంలో విఫలమయ్యాడని సెలెక్టర్లు భావించినట్లు సమాచారం.

# సింగపూర్‌తో డ్రాచేసిన భారత్



సింగపూర్: ఆసియా ఫుట్బాల్ సమాఖ్య (ఏఎఫ్సీ) ఆసియా కప్ క్వాలిఫయర్స్లో భారత ఫుట్బాల్ జట్టు ఆశలు సజీవంగా ఉంచుకుంది. మూడో రౌండ్లో భాగంగా గ్రూప్ 'సి'లో పటిష్ట సింగపూర్తో మ్యాచ్ను భారత్ 'డ్రా' చేసుకుంది. గురువారం సింగపూర్తో జరిగిన పోరును భారత్ 1-1 గోల్స్తో 'డ్రా'గా ముగించింది. భారత్ తరపున రహీమ్ అలీ (90వ నిమిషంలో) అద్భుత గోల్ సాధించగా... సింగపూర్ తరపున ఇఖ్సాన్ ఫండీ (45o1వ నిమిషంలో) ఓ గోల్ చేశాడు. కేవలం పది మంది ఆటగాళ్లతోనే ద్వితీయార్థం మొత్తం పోరాడిన భారత్... ప్రత్యర్థిని నిలువరించడం విశేషం. ఖాలిద్ జమీల్ శిక్షణలోని భారత జట్టు... గొప్ప పోరాట పటిమ కనబర్చింది. మ్యాచ్ ఆరంభం నుంచి సింగపూర్ జట్టు ఆధిపత్యం సాగింది. 60 శాతానికి పైగా బంతిని నియంత్రణలో పెట్టుకున్న ఆ జట్టు... పకడ్బందీ పాసింగ్తో భారత డిఫెన్స్ను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. సొంతగడ్డపై పూర్తి ఆత్మవిశ్వాసంతో ఆడిన సింగపూర్... చిన్నచిన్న పాస్లతో బంతిని ఏమారుస్తు మన డిఫెండర్లను బోల్తా కొట్టించింది. తొలి అర్ధభాగం ముగియడానికి క్షణాల ముందు ఇఖ్సాన్ ఫండీ భారత డిఫెన్స్ లోపాలను వాడుకుంటూ చక్కటి గోల్ చేయడంతో ఆతిథ్య జట్టు ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అప్పటికే భారత డిఫెండర్ సందేశ్ జింఘాన్కు రెఫరీ రెండుసార్లు యెల్లో కార్డు చూపడంతో... 47వ నిమిషంలో అతడు మైదానం వీడాల్సి వచ్చింది. అప్పటికే ప్రత్యర్థికి ఆధిక్యం అప్పగించుకున్న టీమిండియా... ఇక ఆ తర్వాత చివరి వరకు 10 మంది ప్లేయర్లతోనే ఆడింది. మ్యాచ్ మొత్తం 90 నిమిషాల్లో భారత జట్టుకు ఒక్కటంటే ఒక్క అవకాశం కూడా రాలేదు. ఇక సింగపూర్ విజయం ఖాయమైపోయిన దశలో సబ్స్టిట్యూట్గా బరిలోకి దిగిన రహీమ్ అలీ అద్భుతం చేశాడు. అఖర్లో అవకాశం దక్కించుకున్న రహీమ్ చక్కటి గోల్తో భారత జట్టును పోటీలోకి తెచ్చాడు. దీంతో స్కోరు 1%-%1తో సమం కాగా... ఆ తర్వాత మిగిలిన సమయంలో ఇరు జట్లు ఎంత ప్రయత్నించినా మరో గోల్ సాధించలేకపోవడంతో మ్యాచ్ 'డ్రా'గా ముగిసింది. గ్రూప్ 'సి'లో ఇప్పటి వరకు మూడు మ్యాచ్లాడిన భారత్... హాంకాంగ్ చేతిలో ఓడి... బంగ్లాదేశ్, సింగపూర్లతో మ్యాచ్లను 'డ్రా' చేసుకొంది. 2 పాయింట్లతో పట్టిక మూడో స్థానంలో ఉంది. సింగపూర్ 5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఒక్కో గ్రూప్లో టాప్లో నిలిచిన జట్టు మాత్రమే 2027 ఆసియాకప్నకు అర్హత సాధించనుంది. గ్రూప్ దశలో ఒక్కో జట్టు మిగిలిన మూడు జట్లతో ఇంటా బయట మ్యాచ్లు ఆడనుంది. ఇరు జట్ల మధ్య 14న గోవా వేదికగా రెండో మ్యాచ్ జరగనుంది.

# సాకా-రోజర్స్ గోల్స్‌తో ఇంగ్లాండ్ విజయాలు



బుకాయో సాకా అద్భుతమైన గోల్ మరియు మోర్గాన్ రోజర్స్ తరపున తొలి అంతర్జాతీయ గోల్ ఇంగ్లాండ్ జట్టుకు వేల్స్ పై 3-0 తేడాతో విజయం సాధించడంలో స్ఫూర్తినిచ్చింది, అయితే గురువారం జరిగిన స్నేహపూర్వక మ్యాచ్లో థామస్ టుచెల్ "నిశ్శబ్ద" అభిమానులను దెబ్బతీసింది. గత నెలలో జరిగిన ప్రపంచ కప్ క్వాలిఫైయర్లో సెర్బియాపై 5-0 తేడాతో ఓటమి పాలైన తర్వాత టుచెల్ జట్టు తమ ఫీల్గుడ్ ఫ్యాక్టర్ను కొనసాగించడానికి వరుసగా రెండవ ఆధిపత్య ప్రదర్శనను ఇచ్చింది. వెంబ్లీలో జరిగిన మొదటి అర్ధభాగం ప్రారంభంలో రోజర్స్ ఇంగ్లాండ్ను ఆధిక్యంలోకి నెట్టాడు మరియు మిడ్ఫీల్డర్ ఆస్టన్ విల్లా జట్టు సహచరుడు ఆలీ వాట్కిన్స్ ఆ తర్వాత వెంటనే తమ ఆధిక్యాన్ని పెంచుకున్నాడు. ఇంగ్లాండ్ తన ఇష్టానుసారంగా దురదృష్టకర వెల్ష్ డిఫెన్స్ను తెరవడంతో, ఆర్సెనల్ వింగర్ సాకా అద్భుతమైన లాంగ్-రేంజ్ రాకెట్తో రాత్రి గోల్ చేశాడు. మాజీ బేయర్న్ మ్యూనిచ్ మరియు చెల్సియా బాస్ టుచెల్ గారెత్ సౌత్గేట్ స్థానంలో ఉన్నప్పుడు వాగ్దానం చేసిన అద్భుతమైన ప్రదర్శన ఇది.జర్మన్ తన పాలనలో ఒక విచిత్రమైన ప్రారంభంలో ఇబ్బంది పడ్డాడు, కానీ ఇంగ్లాండ్ చివరకు వారి పురోగతిని ప్రారంభించింది.అయితే, ఇంగ్లాండ్ జట్టు ఆటతీరు అభిమానుల నుండి మరింత బిగ్గరగా స్పందన పొందాలని టుచెల్ భావించాడు, వెంబ్లీ ప్రేక్షకులను మందలించాడు."డెర్బీలో మేము 3-0తో ఉండటం కంటే ఎక్కువ చేయలేము. కష్టంగా మారే దశల్లో కొంచెం ఎక్కువ మద్దతు ఉంటే నేను కోరుకున్నాను" అని అతను చెప్పాడు."స్టేడియం నిశ్శబ్దంగా ఉంది. మాకు స్టాండ్ల నుండి ఎటువంటి శక్తి తిరిగి రాలేదు. గెలవడానికి మేము ప్రతిదీ చేసాము."మీరు అరగంట పాటు వేల్స్ అభిమానులను మాత్రమే వింటే, అది విచారకరం ఎందుకంటే జట్టు ఈ రోజు మరింత మద్దతుకు అర్హమైనది."రెండవ అర్ధభాగంలో అది మాకు శక్తిని తిరిగి పొందడానికి సహాయపడింది, కానీ అది అలాగే ఉంది."గ్రూప్ %ఖ%లో వరుసగా ఐదు విజయాల తర్వాత వచ్చే ఏడాది ప్రపంచ కప్లో ఇంగ్లాండ్ స్థానం ఇప్పటికే పూర్తిగా నిర్ధారించబడింది.రాబోయే కొన్ని రోజుల్లో ఇతర ఫలితాలను బట్టి మంగళవారం లాట్వియాలో విజయంతో వారు తమ స్థానాన్ని బుక్ చేసుకోవచ్చు.1966 తర్వాత తొలిసారిగా ఒక ప్రధాన ట్రోఫీని గెలుచుకోగలమనే నిజమైన నమ్మకంతో త్రీ లయన్స్ జట్టు అమెరికా, కెనడా మరియు మెక్సికోలలో జరిగే టోర్నమెంట్కు వెళ్లాలి.జూన్లో స్నేహపూర్వక మ్యాచ్లో సెనెగల్ చేతిలో నిరాశ చెందిన ఇంగ్లాండ్ను ఓడించినప్పుడు, అది సాధ్యమేనని కొందరు భావించేవారు.ప్రపంచ కప్లో కఠినమైన పరీక్షలు వేచి ఉన్నప్పటికీ, టుచెల్ నాయకత్వంలో ఏడు ఆటలలో ఆరో విజయం తర్వాత వారు సరైన దిశలో పయనిస్తున్నట్లు కనిపిస్తోంది.గాయపడిన కెప్టెన్ హ్యారీ కేన్ లేకుండా ఇంగ్లాండ్ వేల్స్ను చాలా సులభంగా ఓడించిందని అతను ప్రోత్సహించబడ్డాడు, జూడ్ బెల్లింగ్హామ్, ఫిల్ ఫోడెన్ మరియు జాక్ గ్రీలిష్ అందరూ జట్టులో లేరు."మేము చాలా అవకాశాలను సృష్టించాము. మేము హ్యారీని అన్ని సమయాలలో ఉపయోగించుకోవచ్చు, కానీ హ్యారీ మరియు జూడ్ లేకుండా ఆడాలి, అబ్బాయిలు గాయపడ్డారు. మేము అద్భుతమైన మొదటి అర్ధభాగంలో ఆడామని నేను భావిస్తున్నాను" అని టుచెల్ అన్నారు. ప్రబలమైన ఇంగ్లాండ్ సోమవారం బెల్జియంతో కీలకమైన క్వాలిఫైయర్ను ఎదుర్కొంటున్న .

# జైస్వాల్ సెంచరీతో భారత్ ఆధిపత్యం



వెస్టిండీస్తో జరుగుతున్న రెండో టెస్టులో భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ అద్భుతమైన సెంచరీతో కదం తొక్కాడు. అతనికి సాయి సుదర్శన్ అర్ధశతకంతో చక్కటి సహకారం అందించడంతో, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్లో తొలిరోజే టీమిండియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది.ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన భారత జట్టు కెప్టెన్ శుభ్మన్ గిల్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే, జట్టు స్కోరు 58 పరుగుల వద్ద ఓపెనర్ కేఎల్ రాహుల్ (38) స్పిన్నర్ జోమెల్ వారికన్ బౌలింగ్లో స్టంపౌట్గా వెనుదిరిగాడు. దీంతో భారత్ తొలి వికెట్ను కాస్త త్వరగానే కోల్పోయింది.ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన సాయి సుదర్శన్తో కలిసి యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్ను నిలబెట్టాడు. వీరిద్దరూ విండీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. ముఖ్యంగా జైస్వాల్ తనదైన శైలిలో దూకుడుగా ఆడుతూ 162 బంతుల్లో 111 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు. మరోవైపు సాయి సుదర్శన్ (71 నాటౌట్) కూడా నిలకడగా ఆడి అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు.తొలిరోజు రెండో సెషన్ ముగిసే సమయానికి భారత్ ఒక వికెట్ నష్టానికి 220 పరుగులు చేసి పటిష్ట స్థితిలో నిలిచింది. జైస్వాల్, సుదర్శన్ కలిసి రెండో వికెట్కు అజేయంగా 162 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. విండీస్ బౌలర్లు వికెట్లు తీసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఈ ప్రదర్శనతో తొలి ఇన్నింగ్స్లో భారత్ భారీ స్కోరు చేసేందుకు బలమైన పునాది వేసుకుంది.

# ఆసియాకప్ ట్రోఫీపై భారత్-ఏసీసీ వివాదం



ఆసియాకప్-2025 ట్రోఫీ వివాదానికి ఇప్పటిలో ఎండ్కార్డ్ పడేలా లేదు. ఈ మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్ జరిగి దాదాపు వారాలు అవుతున్నప్పటికి ట్రోఫీ ఇంకా టీమిండియా చేతికి రాలేదు. ఈ ట్రోఫీ విషయంలో ఏసీసీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ వెనక్కి తగ్గడం లేదు. ఇప్పటికే తన చేతుల మీదగానే ట్రోఫీ ప్రధానం చేయాలని మొండిపట్టుతో ఉన్నాడంట. కాగా ఆసియాకప్ ఫైనల్లో విజయం తర్వాత విన్నింగ్ ట్రోఫీని మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ అందుకోవడానికి భారత్ ఇష్టపడలేదు. ప్రోటోకాల్ ప్రకారం.. ఏసీసీ చైర్మెన్ ఎవరంటే వారే ట్రోఫీని విజేతకు అందించాలి.కానీ నఖ్వీ ఏసీసీ చీఫ్తో పాటు పీసీబీ చైర్మెన్, పాకిస్తాన్ మంత్రిగా ఉండడంతో ట్రోఫీని తీసుకోవడానికి టీమిండియా నిరాకరిచింది. అతడికి బదులుగా యూఏఈ, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చీఫ్ల చేతుల మీదగా ట్రోఫీని అందుకుంటామని భారత్ తెలియజేసింది. కానీ అందుకు నఖ్వీ ఒప్పుకోలేదు. తీసుకుంటే తన నుంచే తీసుకోవాలని పట్టుబట్టాడు. టీమిండియా ప్లేయర్లు కూడా వెనక్కి తగ్గకుండా గ్రౌండ్లోనే కూర్చోవడం పెద్ద హై డ్రామా క్రియేట్ చేసింది. దీంతో ఘోర అవమానంగా భావించిన నఖ్వీ.. స్టేడియం నుంచి ట్రోఫీతో పాటు విన్నర్స్ మెడల్స్ను తీసుకువెళ్లిపోయాడు. అతడి తీరుపై బీసీసీఐ సీరియస్ అయ్యింది. అయితే ట్రోఫీని యూఏఈ క్రికెట్ బోర్డుకు నఖ్వీ అందజేయనున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ ఆ వార్తలలో ఎటువంటి నిజం లేదు. ట్రోఫీ ఇంకా నఖ్వీ వద్దే ఉంది."ప్రస్తుతం ఆసియాకప్ ట్రోఫీ దుబాయ్లోని ఏసీసీ కార్యాలయంలో ఉంది. అక్కడి అధికారులకు మొహ్సిన్ నఖ్వీ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. తన అనుమతి లేకుండా ట్రోఫీని ఎవరికీ అప్పగించకూడదని అతడు సూచించాడు. ఎప్పుడైనా కానీ భారత జట్టుకు లేదా బీసీసీఐకి ట్రోఫీ తనే అందజేస్తానని ఏసీసీ అధికారులకు నఖ్వీ చెప్పినట్లు" పీసీబీ చీఫ్ సన్నిహితుడు ఒకరు పిటిఐకు తెలిపారు. ఈ ఏడాది నవంబర్లో జరగనున్న సమావేశాల్లో ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది.

# బెంగాల్ వారియర్స్‌పై ఢిల్లీ ఓటమి



చెన్నై: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్లో అప్రతిహత విజయాలతో దూసుకెళ్తున్న దబంగ్ ఢిల్లీకి రెండో పరాజయం ఎదురైంది. లీగ్లో భాగంగా గురువారం జరిగిన పోరులో దబంగ్ ఢిల్లీ 36-37 పాయింట్ల తేడాతో బెంగాల్ వారియర్స్ చేతిలో ఓడింది. దబంగ్ ఢిల్లీ తరఫున నీరజ్ నర్వాల్ 6, అజింక్యా పవార్ 5 పాయింట్లు సాధించారు. బెంగాల్ వారియర్స్ కెప్టెన్ దేవాంక్ దలాల్ 12 పాయింట్లతో విజృంభించాడు.ప్రత్యర్థితో సంబంధం లేకుండా దూసుకెళ్తున్న దబంగ్ ఢిల్లీ జోరుకు బెంగాల్ వారియర్స్ బ్రేక్ వేసింది. ఓవరాల్గా ఈ మ్యాచ్లో ఢిల్లీ 23 రెయిడ్ పాయింట్లు సాధించగా... బెంగాల్ వారియర్స్ 20 రెయిడ్ పాయింట్లు ఖాతాలో వేసుకుంది. ట్యాక్లింగ్లో మెరుగైన ప్రదర్శన చేసిన వారియర్స్ 13 పాయింట్లు సాధిస్తే... ఢిల్లీ 9 పాయింట్లకే పరిమితమైంది. తాజా సీజన్లో 13 మ్యాచ్లాడిన ఢిల్లీ 11 విజయాలు, 2 పరాజయాలతో 22 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక 'టాప్'లో కొనసాగుతోంది. బెంగాల్ వారియర్స్ 11 మ్యాచ్లో 4 విజయాలు, 7 పరాజయాలతో 8 పాయింట్లు సాధించి పదో స్థానంలో కొనసాగుతోంది. ఉత్కంఠభరితంగా సాగిన మరో మ్యాచ్లో గుజరాత్ జెయింట్స్ 41-39 పాయింట్ల తేడాతో యూపీ యోధాస్పై నెగ్గింది.

# ‘మిత్ర మండలి’ను చూసిన ప్రతీ ఒక్కరూ ఎంజాయ్ చేస్తారు

ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా విజయేందర్ దర్శకత్వంలో బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో సప్తాస్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంథిన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం ‘మిత్ర మండలి’. ఈ మూవీ అక్టోబర్ 16న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో నిర్మాతలు కళ్యాణ్ మంథిన, భాను ప్రతాప మీడియాతో ముచ్చటించారు. వారు చెప్పిన విషయాలు, విశేషాలు.



**‘మిత్ర మండలి’ కథ మీ వద్దకు ఎలా వచ్చింది? ఈ జర్నీ ఎలా ప్రారంభమైంది?**

బన్నీ వాస్ మాకు మంచి స్నేహితులు. గీతా ఆర్ట్స్‌లో మేం చాలా కాలం ఆయనతో పాటుగా పని చేశాం. ‘కోట బొమ్మాళీ పీఎస్’, ‘ఆయ్’, ‘తండేల్’, ‘సింగిల్’ ఇలా చాలా చిత్రాల్ని చేశాం. వాసు గారు ఈ కథతో చాలా ఏళ్లుగా ట్రావెల్ అవుతున్నారు. ఓ సారి మా ఇద్దరినీ ఈ కథ వినమని చెప్పారు. కళ్యాణ్ ఎక్కువగా వ్యాపారాల్లో బిజీగా ఉంటారు. మేం ఇద్దరం ప్రొడక్షన్ కంపెనీ స్టార్ట్ చేయాలని అనుకున్నాం. ఆ టైంలో ఈ కథను విన్నాం. ఈ మూవీతో పాటుగా మరో రెండు ప్రాజెక్టుల్ని కూడా స్టార్ట్ చేశాం. వాసు వల్లే ఈ కథ మాకు వచ్చింది. ఈ స్టోరీ నాకు చాలా నచ్చింది. ఆద్యంతం వినోదాన్ని అందిస్తూనే సెటైరికల్‌గా ఉంటుంది.

**దర్శకుడు విజయేందర్ గురించి చెప్పండి?**

విజయేందర్ మంచి దర్శకుడు. అనుదీప్, ‘మ్యాడ్’ కళ్యాణ్, ఆదిత్య హాసన్‌లతో విజయేందర్ పని చేశాడు. పూర్తి స్క్రిప్ట్‌తోనే మా వద్దకు వచ్చాడు.కథను ఎంత అద్భుతంగా రాసుకున్నాడో.. అంతే అద్భుతంగా తీశాడు. కొత్త దర్శకుడిలా, మొదటి సినిమాలా అనిపించలేదు.

**కథలో మీ పాత్ర ఎంత ఉంది?**

మేం రైటర్స్‌తో కలిసి రైటింగ్ రూంని ముందుగా ప్రారంభించాం. అక్కడ పుట్టిన కథలతోనే ‘ఆయ్’, ‘తండేల్’ బయటకు వచ్చాయి. అందుకే మేం ఆ చిత్రాలకు కో ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరించాం. స్క్రిప్ట్ ఓ లెవెల్ వచ్చే వరకు మేం అందులో ఇన్వాల్వ్ అవుతాం.

**‘మిత్ర మండలి’లోని క్యాస్టింగ్ గురించి చెప్పండి?**

డైరెక్టర్‌కి కథ రాసుకున్నప్పుడే క్యాస్టింగ్ మీద చాలా ప్లానింగ్ ఉంది. ఏ ఏ పాత్రకు ఎవరు కావాలని ముందు నుంచీ ఫిక్స్ అయి ఉన్నాడు. ప్రతీ పాత్రకు ఆయన తీసుకున్న ఆర్టిస్ట్‌లు పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యారు.

**నిర్మాతలుగా మొదటి ప్రాజెక్ట్ కదా.. ఈ ప్రయాణం ఎలా ఉంది?**

చిత్ర కథ, కథనాల గురించి మేం అంతా కలిసి మాట్లాడుకునే వాళ్లం. చర్చించుకునే వాళ్లం. సలహాలు, సూచనల్ని అందరం పంచుకునేవాళ్లం. చర్చల్లో అభిప్రాయ భేదాలు సహజం. కానీ వాటికన్నా సినిమా గొప్పది.

**బ్రహ్మానందం పాత్ర ఎలా ఉండబోతోంది?**

‘మిత్ర మండలి’లో బ్రహ్మానందం గారి పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ‘జంబర్ గింబర్ లాలా’ పాటను అనుకోకుండా చిత్రీకరించాం. ముందు అసలు ఆ పాటను అనుకోలేదు. కానీ మాకు సినిమా పూర్తయిన తరువాత ఏదో అసంతృప్తిగా అనిపించింది. దీంతో బ్రహ్మానందం గారితో అలా పాటను చిత్రీకరించాం. ఆయన కూడా ఆ పాటను, లిరిక్స్‌ను ఎంజాయ్ చేశారు.

**‘మిత్ర మండలి’ని ‘జాతి రత్నాలు’తో పోల్చుతున్నారు కదా?**

‘మిత్ర మండలి’ అనేది కూడా బడ్డీస్ కామెడీ. అందుకే అందరూ ‘జాతి రత్నాలు’ సినిమాతో పోల్చుతున్నారు. మా మూవీని చూసిన ప్రతీ ఒక్కరూ మాత్రం ఎంజాయ్ చేస్తారు. ‘జాతి రత్నాలు’ కథకు, మా సినిమా కథకు ఎలాంటి సంబంధం లేదు. ఆ మూవీని ఎంతలా ఎంజాయ్ చేశారో మా చిత్రాన్ని చూసి కూడా అంతే ఎంజాయ్ చేస్తారు.

# అక్టోబర్ 24 ఎ సర్టిఫికెట్ తో వస్తున్న ‘ఎర్రచీర’

బేబి డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్ – శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం “ఎర్రచీర”. ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటించింది. “ఎర్రచీర” మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. అయితే ఈ సినిమాలో హారర్ సన్నివేశాలు ఎక్కువ ఉన్న కారణంగా ఈ సినిమా చూసిన సెన్సార్ వారు A సర్టిఫికెట్ ఇచ్చారు. హార్ట్ పేషెంట్స్ ఈ సినిమానికి చూడటానికి వచ్చినప్పుడు మాత్రం తగు జాగ్రత్తలు తీసుకుని రావలసిందిగా చిత్ర దర్శకుడు సుమన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలో ఒకరైన ఎన్. వి. వి. సుబ్బారెడ్డి (సుభాష్) మాట్లాడుతూ..” సినిమా కంటెంట్ డివోషనల్ టచ్ ఉన్న కంటెంట్ కావడంతో ఈ సినిమాని కార్తీక మాసం సందర్భాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 24వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ హైలైట్ గా నిలుస్తాయి” అన్నారు.



# ‘ప్రేమంటే’ మెస్మరైజింగ్ రొమాంటిక్ మెలోడీ

స్ట్రాంగ్ కంటెంట్ బేస్డ్ సినిమా చేస్తున్న ప్రియదర్శి ప్రస్తుతం రానా దగ్గుబాటి సమర్పణలో పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వి నారంగ్ నిర్మాణంలో రిఫ్రెషింగ్ రొమాంటిక్ కామెడీ మూవీ ప్రేమంటేతో రాబోతున్నారు. ఆనంది హీరోయిన్‌గా నటిస్తోంది. సుమకనకాల ఒక ముఖ్యమైన పాత్ర చేస్తున్నారు. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నారు. “థ్రిల్–యు ప్రాప్తిరస్తు!” అనేది ట్యాగ్‌లైన్. దివంగత నారాయణ్ దాస్ నారంగ్ వారసత్వాన్ని కొనసాగిస్తూ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ప్రతిష్టాత్మక బ్యానర్ నిర్మిస్తోంది. స్పిరిట్ మీడియా సమర్పిస్తుంది. ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్ ‘దోచావే నన్నే’ను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాటను నేచురల్ స్టార్ నాని లాంచ్ చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ రొమాంటిక్ ట్రాక్ అదిరిపోయింది. సాఫ్ట్ మెలోడీకి స్టైలిష్ విజువల్స్‌ను మేళవించి ఈ సింగ్ ప్రేమలో ఉన్న ఎమోషన్ని అందంగా ప్రజెంట్ చేసింది. ఎలిగెంట్ డ్యాన్స్ సీక్వెన్స్‌లు ఆకట్టుకున్నాయి. అబ్బీ వి. వాయిస్ ఈ పాటకు ప్రాణం పోసింది. శ్రీమణి రాసిన సాహిత్యం హార్ట్ టచ్చింగ్ వుంది. ప్రియదర్శి, ఆనంది కెమిస్ట్రీ చాలా సహజంగా, హృదయానికి హత్తుకు నేలా ఉంది. ఈ చిత్రానికి సహ నిర్మాత ఆదిత్య మెరుగు. ‘గామీ’ సినిమాకు గద్దర్ అవార్డు అందుకున్న సినిమాటోగ్రాఫర్ విష్ణునాథ్ రెడ్డి తన విజువల్ మ్యాజిక్‌తో ఫ్రేమ్‌లను అద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నారు. రాఘవేంద్ర ఎడిటర్, ప్రొడక్షన్ డిజైన్ అరవింద్ ములే, డైలాగ్స్ కార్తిక్ తుపురాణి, రాజ్‌కుమార్ అందించారు. ‘ప్రేమంటే’ సినిమా మ్యూజిక్ డ్రివెన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోంది. ఇప్పటికే సారేగామ ఈ చిత్ర ఆడియో హక్కులను సొంతం చేసుకోవడం సంగీతంపై ఉన్న నమ్మకాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది.



# అప్పట్నుంచి అదే మాట

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. ఓ వైపు మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ ను పూర్తి చేస్తూనే మరోవైపు హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే సినిమాను చేస్తున్నారు ప్రభాస్. ఇవి రెండు కాకుండా మరికొన్ని ప్రాజెక్టులు కూడా ప్రభాస్ లైనప్ లో ఉండగా, వాటిలో అన్నింటికంటే ముందు రాజా సాబ్ రిలీజ్ కానుంది. షూటింగ్ లేటవడంతో రాజా సాబ్ ఆలస్యం హార్రర్ కామెడీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న రాజా సాబ్ సినిమా వాస్తవానికి ఎప్పుడో రిలీజవాల్సింది. కానీ మధ్యలో కొన్ని కారణాల వల్ల షూటింగ్ ఆలస్యం అవడంతో ఆ సినిమా వాయిదా పడుతూ వచ్చింది. డిసెంబర్ లో రిలీజ్ అన్నారు కానీ ఇప్పుడు అది జనవరికి షిఫ్ట్ అయింది. రాజా సాబ్ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న రిలీజ్ కానుందని మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. రాజా సాబ్ చేస్తూనే ఫౌజీ కూడా! ప్రస్తుతం రాజా సాబ్ లోని పెండింగ్ సాంగ్స్ షూట్ కోసం గ్రీస్ వెళ్లిన ప్రభాస్ ఆ షూటింగ్ పూర్తయ్యాక తిరిగి ఇండియా రానున్నారు. దీంతో రాజాసాబ్ షూటింగ్ దాదాపు పూర్తైపోతుంది. ఇక ఫౌజీ విషయానికొస్తే రాజా సాబ్ చేస్తూనే ప్రభాస్ ఈ సినిమాను కూడా చేసుకుంటూ వస్తున్నారు. అందులో భాగంగానే ఈ సినిమా షూటింగ్ ను వేగంగా పూర్తి చేస్తున్నారు హను. ఆగస్ట్ లో రానున్న ఫౌజీ ఇదిలా ఉంటే ఫౌజీ షూటింగ్ పై ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ లో 25 రోజుల టాకీ పార్ట్ మరియు ఫైట్ సీన్స్ మాత్రమే పెండింగ్ ఉన్నాయని, మిగిలినదంతా పూర్తైపోయిందని అంటున్నారు. అంతేకాదు ఫౌజీ సినిమాను వచ్చే ఏడాది ఆగస్ట్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు కూడా చేస్తున్నారట. 2026లో ప్రభాస్ నుంచి రెండు సినిమాలు బాహుబలి, సాహో సినిమాల కోసం ఎంతో సమయాన్ని వెచ్చించిన ప్రభాస్, మిగిలిన హీరోల్లాగా వేగంగా సినిమాలు చేయడం లేదని ఫ్యాన్స్ ఫీలవుతున్న విషయాన్ని గమనించి, ఇకపై సంవత్సరానికి కనీసం ఒకటి రెండు సినిమాలుండేలా చూసుకుంటానని మాటిచ్చిన విషయం తెలిసిందే. స్టార్ హీరోలందరూ రెండు మూడేళ్లకు ఓ సినిమా చేస్తున్న ఈ రోజుల్లో ప్రభాస్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాడా అని అందరూ అనుమానపడ్డారు. కానీ ప్రభాస్ మాటిచ్చినప్పటి నుంచి అదే మాటపై ఉండి వీలైనంత వేగంగా సినిమాలను పూర్తి చేస్తూ వస్తున్నారు. మామూలుగా అయితే ఈ ఇయర్ డార్లింగ్ నుంచి రాజా సాబ్ రావాల్సింది కానీ అది కొంచెం వాయిదా పడటంతో నెక్స్ట్ ఇయర్ జనవరికి షిఫ్ట్ అయింది. దీంతో ఈ ఇయర్ ప్రభాస్ నుంచి ఏ సినిమా రావడం లేదు.



# ‘డ్యూడ్’ యూత్‌తో పాటు ఫ్యామిలీస్ ఎంజాయ్ చేస్తారు – హీరో ప్రదీప్ రంగనాథన్

లవ్ టుడే, డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్‌తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. ‘ప్రేమలు’అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్



అయ్యాయి. ఈ రోజు మేకర్స్ సినిమా ట్రైలర్ లాంచ్ చేశారు. సాంప్రదాయ ప్రేమ కథలకంటే భిన్నంగా ‘డ్యూడ్’ కథ ఒక యువకుడి జీవితం, ప్రేమతో మొదలవుతుంది. తాను అన్నీ అర్థం చేసుకున్నానని అనుకునే ఒక పక్కా రొమాంటిక్. అతని ప్రేమ జీవితం పర్‌ఫెక్ట్‌గా సాగుతున్నట్టు అనిపిస్తుందంతే కానీ, ఒక్కసారిగా నిజ జీవితం తలకిందులు అవుతుంది. అతని లవ్ దూరమవడం అతని మనసులో భావోద్వేగ తుఫాను తెచ్చిపెడుతుంది. అదే సమయంలో మరో అమ్మాయి అతని జీవితంలోకి అడుగు పెట్టడం, తాళి అనే అంశానికి కొత్త మీమింగ్ జోడిస్తుంది.

‘డ్యూడ్’ బ్రేకప్ గురించీ, లేదా కామెడీ గురించీ కాదు, రెండింటి మధ్య ఉన్న ఆ గందరగోళమైన, అందమైన ఫీలింగ్ గురించీ. ట్రైలర్‌లో కామెడీ, ఎమోషన్స్, మోడరన్ యూత్ వైబ్స్ పర్ఫెక్ట్‌గా వున్నాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ.. సినిమా ప్రమోషన్స్ కి వస్తున్న రెస్పాన్స్ చాలా ఆనందంగా ఉంది. ఈవెంట్లకు వెళున్నప్పుడు ఆడియన్స్ ఇంత పెద్ద స్థాయిలో రావడం నాకు చాలా సర్ప్రైజింగ్ అనిపించింది. ఇంత ప్రేమని అందిస్తున్న ప్రేక్షకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. మైత్రి మూవీ మేకర్స్ నవీన్‌కి రవికి థాంక్యూ. మైత్రి మూవీ మేకర్స్ బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్ ఇన్ ఇండియా. వాళ్ళతో పని చేస్తున్నప్పుడు ఎందుకు ఇండియాలో నెంబర్ వన్ సంస్థగా ఉన్నారో అర్థమైంది. చాలా ప్యాషన్ తో పని చేస్తారు. సినిమా ట్రైలర్ కి తెలుగు తమిళ్లో అద్భుతమైన స్పందన వచ్చింది. తమిళ్ తో పాటు తెలుగులో కూడా ఈక్వల్‌గా వ్యూస్ రావడం నాకు చాలా సర్ప్రైజింగ్ అనిపించింది. ట్రైలర్లో మీరు చాలా ఎంటర్టైన్మెంట్ చూసారు. సినిమాల్లో చాలా డ్రామా ఎమోషన్ ఉంటుంది. మీరు ఊహించని ఎలిమెంట్స్ ఉం టాయి. సినిమాలో అద్భుతమైన క్యారెక్టర్ చేసిన శరత్ కుమార్‌కి థాంక్యూ ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్. యూత్ తో పాటు ఫ్యామిలీస్ సినిమాని ఇష్టపడతారు. దీపావళికి సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సినిమాతో పాటు రిలీజ్ అవుతున్న తెలుసు కదా, మిత్రమండలి, కే ర్యాంప్ సినిమాలు అద్భుతంగా ఆడాలని కోరుకుంటున్నాను. డ్యూడ్ సినిమా కచ్చితంగా తెలుగు ఆడియన్స్‌కి నచ్చుతుంది.

# అక్టోబర్ 17న స్ట్రీమింగ్‌కి రెడీ అయిన ‘కిష్కింధపురి’

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్, మకరంద్ దేశ్‌పాండే ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం ‘కిష్కింధపురి’. కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం ఈ హారర్–థ్రిల్లర్ థియేటర్లో సంచలన విజయాన్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. అందరికీ థియేటర్లో ఇది సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించింది. ఇక ఇప్పుడు ఈ మూవీ భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5లోకి రాబోతోంది. అక్టోబర్ 17న సాయంత్రం 6 గంటల నుండి ‘కిష్కింధపురి’ని స్ట్రీమింగ్‌కు కానుంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రంలో థియేటర్లలో బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుని ఇక ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫాంలోకి అడుగు పెడుతోంది. రేడియో స్టేషన్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం అందరికీ స్పైన్ చిల్లింగ్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇచ్చింది. వెన్నులో వణుకు పుట్టించే ఎన్నో థ్రిల్లింగ్ మూమెంట్స్‌తో వచ్చిన ఈ చిత్రం ఇక ఇప్పుడు ఓటీటీ ఆడియెన్స్‌ను అలరించేందుకు సిద్ద మైంది. ఈ సందర్భంగా... బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ... “నేను పోషించిన అత్యంత కఠినమైన పాత్ర లలో ఇది ఒకటి. ఇలాంటి పాత్రలు చేసేటప్పుడు సెట్‌లో మన ముందు ఎలాంటి భయానక పరిస్థితులు ఉండవు. కానీ మేం మాత్రం ఊహించుకుని అలా నటిం చాల్సి వస్తుంది. నటుడిగా, అది నన్ను నా కంఫర్ట్ జోన్ నుండి బయటకు తీసుకు వచ్చినట్టు అయింది. సెట్‌లో నేను నిరంతరం భయం, అనిశ్చితి వాతావరణంలో జీవించాల్సి వచ్చింది. రేడియో స్టేషన్ వింతైన వాతావరణం నాతో పాటు ఇంకా ఉంది. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఓటీటీలో కూడా ఆస్వాదిసా_రని నేను భావిస్తున్నాను’ అని అన్నారు. అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ ..“కిష్కింధపురి’లో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. లుక్స్ కూడా చాలా డిఫరెంట్‌గా ఉంటాయి. రకరకాల ఎమోషన్స్‌ను పోషించే అవకాశం నాకు ఈ చిత్రంతో దక్కింది. ఇందులో నా పాత్ర ‘హారర్ హీరోయిన్’ స్టీరియోటైప్ పాత్ర కాదు. కొన్ని సార్లు భయపడు తుంది, ఇంకొన్ని సార్లు కృంగిపోతుంది.. మరి కొన్ని సార్లు తనని తాను ప్రశ్నించుకుంటుంది.. మళ్లీ వెంటనే రెట్టింపు శక్తితో పైకి లేస్తుంది.. నా పాత్రకి ఆడియెన్స్ కనెక్ట్ అవుతారని నేను ఆశిస్తున్నాను. నాకు, ఆ వెంటాడే ప్రదేశాలలో షూటింగ్ అనేది ఒక వింతైన అనుభవం. మన చుట్టూ ఉండే వాతావరణం కూడా మనల్ని మన పాత్రల్లోకి లోతుగా నెట్టివేస్తున్నట్లు అనిపించింది’ అని అన్నారు.



# వినోదాల విందుకి హామీ ఇచ్చేలా ‘ఫంకీ’ టీజర్

వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో రూపొందుతోన్న చిత్రం ‘ఫంకీ’. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్ర టీజర్ తాజాగా విడుదలైంది. అనుదీప్ దర్శకత్వంలో వినోదం ఏ స్థాయిలో ఉంటుందో తెలిపేలా ‘ఫంకీ’ టీజర్ ఎంతో హాస్యభరితంగా, ఓ విందు భోజనంలా ఉంది.

ఈ చిత్రంలో విశ్వక్ సేన్ దర్శకుడి పాత్రను పోషిస్తుండటం విశేషం. ఇందులో విశ్వక్ సరికొత్తగా కనిపిస్తున్నారు. కథానాయిక కయాదు లోహర్ తన అందంతో కట్టిపడేశారు. వీరి జోడి కొత్తగా, ఉత్సాహంగా కనిపిస్తూ..




తెరకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. టీజర్‌లో భీమ్స్ సిసిరోలియో సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తనదైన నేపథ్య సంగీతంతో ప్రతి షాట్‌ను మరో స్థాయికి తీసుకెళ్ళారు. మొత్తానికి టీజర్ మళ్ళీ మళ్ళీ చూడాలి అనిపించేలా ఉండటమే కాకుండా, సినిమా పట్ల ప్రేక్షకుల ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. దర్శకుడు అనుదీప్ శైలి ప్రత్యేక వినోదం టీజర్ లో అడుగడుగునా కనిపించింది. ఈసారి ఆయన రెట్టింపు వినోదాన్ని అందించబోతున్నారని స్పష్టంగా తెలుస్తుంది. అనుదీప్ దర్శకత్వం వహించిన ‘జాతిరత్నాలు’ ఏ స్థాయిలో నవ్వులను పంచిందో తెలిసిందే. ఇప్పుడు అంతకుమించిన స్థాయిలో నవ్వులను పంచి, ప్రేక్షకులకు సరికొత్త వినోద విందుని అందించేలా దర్శకుడు అనుదీప్ ‘ఫంకీ’ చిత్రాన్ని మలుస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ కథనం యొక్క వేగాన్ని పదునుగా, ఆకర్షణీయంగా ఉంచుతుందని హామీ ఇస్తుంది. అలాగే రచయితలు అనుదీప్ కె.వి., మోహన్ సాటోల చమత్కారమైన రచన.. హాస్యం యొక్క మరొక పొరను జోడిస్తుంది. సురేష్ సారంగం కెమెరా పనితనం ‘ఫంకీ’ టీజర్ ని మరింత అందంగా మలిచింది. చిత్ర కథకి తగ్గట్టుగా ప్రతి ఫ్రేమ్ అందంగా కనిపిస్తూ, విజువల్ గా అద్భుతంగా ఉంది.

# ‘అమీర్ లోగ్’ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

యూత్ ఫుల్ కామెడీతో వచ్చే కంటెంట్‌కు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. యూత్‌ను ఆకట్టుకునే చిత్రాల్ని తెరకెక్కించడంలో మేకర్స్ ఎప్పుడూ ముందుంటారు. ఈ క్రమంలో అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్ నుంచి ప్రొడక్షన్ నంబర్ 1గా రానున్న చిత్రంలో ఎంసీ హరి, మనోజ్, శశిధర్ హీరోలుగా.. వేదశ్రీ, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయి యోగి కీలక పాత్రలు పోషిస్తున్నారు. రమణరెడ్డి సోమ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మాధవి రెడ్డి సోమ నిర్మాతగా, మనోహర్ రెడ్డి మంచురి




సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ఈ ప్రొడక్షన్ నెం.1 చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌ను మేకర్స్ అధికారికంగా ఆవిష్కరించారు. సక్సెస్ ఫుల్ హీరో శ్రీవిష్ణు చేతుల మీదుగా రిలీజ్ చేయించిన ‘అమీర్ లోగ్’ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంచ్ చేసిన అనంతరం నటుడు శ్రీ విష్ణు టీంకి ఆల్ ది బెస్ట్ తెలిపారు. ‘అమీర్ లోగ్’ పేరుతో ఉన్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ చూస్తుంటే.. ముగ్గురు స్నేహితుల చుట్టూ తిరిగే ఓ వినోదాత్మకమైన కథ అని తెలుస్తోంది. పోస్టర్‌లో ఛార్మినార్, ఇరానీ చాయ్ అని రాసి ఉన్న బోర్డుని చూస్తుంటే ఈ స్టోరీ అంతా కూడా హైదరాబాద్ నేపథ్యంలోనే సాగనున్నట్టుగా అనిపిస్తోంది. ఈ చిత్రానికి ఎస్‌వికె సినిమా టోగ్రఫీని అందిస్తుండగా.. స్మరన్ సాయి సంగీతం అందిస్తున్నారు. రోహిత్ పెనుమత్స ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ పాజిటివ్ ఇంప్రెషన్ ఇవ్వడంతో ‘అమీర్ లోగ్’ ప్రేక్షకులలో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసింది. ఈ మూవీకి సంబంధించిన ఇతర విషయాల్ని త్వరలోనే ప్రకటించనున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044